తెలుగు దినపత్రిక
epaper.ninadamnews.com
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, జులై 30, 2026 | సంపుటి - 22 | సంచిక 302 | వెల - 7 | పేజీలు - 12 - 8
Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




తెలంగాణ ప్రాజెక్టులకు

## భారీ ఊరట

- పర్యావరణ అనుమతులు చెల్లుబాటు
- సుప్రీంకోర్టులో ఉపశమనం

**న్యూఢిల్లీ,జూలై29(నినాదం):**

తెలంగాణలోని పాలమూరు`రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటు లోనే ఉంటాయని స్పష్టం చేసింది.

▸▸తరువాయి2లో..

**అంతర్మథనం**
వార్త వెనుక వాస్తవం... (కొనసాగింపు)



ఎడిటోరియల్‌లో పూర్తి కథనం.. 6

✍ బిజిగిరి శ్రీనివాస్
సంపాదకులు – నినాదం

## ఉద్యమాన్ని అణచివేయడమా.. యువత భవిష్యత్తును కాపాడడమా?

**పేపర్ లీక్‌లపై ప్రశ్నించిన విద్యార్థులే లక్ష్యమా?**

**కేసులు, దుష్ప్రచారం, వ్యక్తిత్వ హననం ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటికలే!**

దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన ఘటనగా నిలిచింది. ఒక పరీక్షలో జరిగిన అవకతవక కేవలం పరీక్షా నిర్వహణలో వైఫల్యం మాత్రమే కాదు; అది యువతలో ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే పరిణామం కూడా.

విద్యార్థులు, యువజన సంఘాలు, పౌర సమాజ సంస్థలు దేశవ్యాప్తంగా ఆందోళనలకు దిగాయి. వారి ప్రధాన డిమాండ్ ఒక్కటే – పారదర్శక దర్యాప్తు జరగాలి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థను బలోపేతం చేయాలి.

"విదేశీ నిధులు వచ్చాయి", "దేశ వ్యతిరేక శక్తులు వెనుక ఉన్నాయి", "కుట్ర జరుగుతోంది" వంటి తీవ్రమైన ఆరోపణలు కూడా సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. ఇలాంటి ఆరోపణలకు సంబంధించి సంబంధిత దర్యాప్తు సంస్థలు లేదా న్యాయస్థానాల ద్వారా నిర్ధారిత ఆధారాలు లేకపోతే వాటిని వాస్తవాలుగా ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమే.

కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు

## సిగ్గుచేటు



- వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం
- దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ
- ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు.

▸▸తరువాయి2లో..




# జైల్లో ఇన్నయ్య

## ప్రశ్నార్థకంగా అనాథల బతుకులు

**తెలంగాణ కోసం జీవితాన్ని అర్పించిన ఉద్యమకారుడు..**

**తెలంగాణ సమాజం ఆయన కోసం నిలబడాల్సిన సమయం**

> తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో కొందరు నాయకులు అధికార పదవులతో గుర్తింపు పొందితే, మరికొందరు తమ జీవితాన్నే ఉద్యమానికి అంకితం చేసి ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. అలాంటి అరుదైన ఉద్యమ కారుల్లో గాదె ఇన్నయ్య ఒకరు. తెలంగాణ కోసం కలం పట్టిన రచయిత, సిద్ధాంతాన్ని నిర్మించిన మేధావి, ఉద్యమాన్ని గ్రామాలకు చేర్చిన నిర్వాహకుడు, వందలాది అనాథలకు తండ్రిగా మారిన సామాజిక సేవకుడు నేడు జైల్లో ఉండడం తెలంగాణ సమాజంలో చర్చనీయాంశంగా మారింది.

**హైదరాబాద్/నినాదం ప్రత్యేక ప్రతినిధి:**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని దేశానికి వివరించడానికి తెలంగాణ స్టడీ ఫోరం ఏర్పాటు చేసి విద్యార్థులు, యువత, ఉద్యోగులు, మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన వారిలో గాదె ఇన్నయ్య ప్రముఖులు. ఆయన రచించిన "దగా పడ్డ తెలంగాణ" పుస్తకం ఉద్యమ కాలంలో ఒక సిద్ధాంత గ్రంథంలా మారింది. తెలంగాణకు జరిగిన అన్యాయాలను గణాంకాలు, ప్రభుత్వ నివేదికలు, చారిత్రక ఆధారాలతో వివరించి ఉద్యమానికి మేధో బలం చేకూర్చారు.

టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమయంలో కూడా గాదె ఇన్నయ్య కీలక బాధ్యతలు చేపట్టారు. ప్రారంభ దశలో ప్రధాన కార్యదర్శిగా ఉద్యమాన్ని గ్రామాల నుంచి ఢిల్లీ వరకు విస్తరించే క్రమంలో చురుకైన పాత్ర పోషించారు. ఉద్యమం పార్టీ కంటే గొప్పదని, తెలంగాణ ప్రజల ఆకాంక్షే అంతిమ లక్ష్యమని విశ్వసించిన నాయకుడిగా ఆయనను అనేక మంది ఉద్యమకారులు గుర్తు చేసుకుంటున్నారు.



**సామాజిక సేవలోనూ ఆయనది ప్రత్యేక మార్గం. జనగామ జిల్లా జాఫర్‌గఢ్‌లో స్థాపించిన "మా ఇల్లు ప్రజాధరణ ఆశ్రమం"లో వందలాది అనాథ, నిరుపేద బాలబాలికలకు ఆశ్రయం, ఆహారం, విద్య, ప్రేమను అందించారు. తన సొంత భూములను కూడా ఆశ్రమం పేరుమీద రాసిచ్చి, వ్యక్తిగత ఆస్తి కంటే సమాజమే గొప్పదని తన జీవితంతో నిరూపించారని ఆయనతో కలిసి పనిచేసిన వారు చెబుతున్నారు. ఆ పిల్లలకు ఆయన నిర్వాహకుడు కాదు... నిజమైన "నాన్న".**

**రాజీ పడని స్వరం**

**ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఎప్పుడూ రాజీ పడని స్వరంగా నిలిచారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ విధానాలను, ప్రజాస్వామ్య సంస్థలపై పెరుగుతున్న ఒత్తిడిని విమర్శిస్తూ దేశంలో పెరిగిపోతున్న పాసిజాన్ని ఎండగడుతూ "భారత్ బచావో" కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడటం అధికార వర్గాలకు అసౌకర్యంగా మారిందని కొందరు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఈ అభిప్రాయాలు ఆయా పరిశీలకులవే; దీనిపై ప్రభుత్వానికి భిన్నమైన వైఖరి ఉంది.**

ప్రస్తుతం గాదె ఇన్నయ్యపై నమోదైన కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారిస్తోంది. ఎన్ఐఏ చేసిన ఆరోపణలను ఆయన కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, మద్దతుదారులు ఖండిస్తూ న్యాయపోరాటం కొనసాగిస్తున్నారు. కేసు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున తుది నిర్ణయం కోర్టుదే. అయితే చట్టపరమైన ప్రక్రియతో పాటు మరో మానవీయ ప్రశ్న తెలంగాణ సమాజం ముందుంది. గత కొన్ని నెలలుగా ఇన్నయ్య జైలులో ఉండడంతో ఆయన ఆశ్రమంలోని పిల్లలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని అక్కడి నిర్వాహకులు చెబుతున్నారు. "నాన్న ఎప్పుడు వస్తారు?" అని ఎదురుచూస్తున్న ఆ చిన్నారుల ప్రశ్నకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడింది.

ఇప్పటికే పౌరహక్కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పలువురు మేధావులు, ప్రజాస్వామ్య వేదికలు ఇన్నయ్యను వెంటనే విడుదల చేయాలని లేదా కనీసం కేసు విచారణను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. న్యాయ ప్రక్రియ త్వరగా పూర్తై నిజానిజాలు వెలుగులోకి రావాలని వారు కోరుతున్నారు.

**ఒక ఉద్యమకారుడిపై కేసు ఉండొచ్చు... దానిపై న్యాయస్థానం నిర్ణయం తీసుకుంటుంది. కానీ ఆయన కోసం ఎదురు చూస్తున్న వందలాది అనాథ పిల్లల కన్నీళ్లకు, వారి భవిష్యత్తుకు సమాజం సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాత్రం తప్పదు. తెలంగాణ కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యక్తికి న్యాయం జరిగేలా చూడాలన్న స్వరం రోజురోజుకూ బలపడుతోంది.**

**తెలంగాణ సమాజం ముందు ప్రశ్నలు...**

తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ఉద్యమకారుల సేవలను మనం గుర్తు పెట్టుకుంటున్నామా?
అనాధలకు తండ్రిగా మారిన వ్యక్తి జైలులో ఉండగా ఆ పిల్లల భవిష్యత్తు బాధ్యత ఎవరిది?
న్యాయ ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా ప్రభుత్వం, న్యాయవ్యవస్థ చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా?
తెలంగాణ ఉద్యమ చరిత్రలో సేవలందించిన వ్యక్తుల విషయంలో సమాజం మానవీయ కోణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలా?




## సేకరణ కేంద్రాల్లో యాంత్రీకరణకు శ్రీకారం

- హమాలీల కొరతకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం
- సీఎంఆర్ నిల్వకు గోదాములు సిద్ధం చేయాలి
- సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర
- ఏఎంసీలకు ఆదేశాలు

**హైదరాబాద్, జూలై 29(నినాదం):**

రైతు సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఈ మేరకు సివిల్ సప్లైస్ భవన్‌లో బుధవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో కొనుగోలు కేంద్రాల (పీపీసీలు) ఆధునికీకరణ, యాంత్రీకరణపై విస్తృతంగా చర్చించారు. సివిల్ సప్లైస్ కమిషనర్, ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి ఎం. స్టీఫెన్ రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ ఉత్పత్తి శాఖ కమిషనర్, ప్రభుత్వ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, టీజీ మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ రాజ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

▸▸తరువాయి2లో..

## అత్యుత్తమ డిజిటల్ పౌరసేవల వేదికగా మీ సేవ

- డిజిటల్ సేవల విస్తృతి, ప్రమాణాలు పెంచాలి
- అధికారులతో ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు మీ సేవ వ్యవస్థను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ పౌర సేవల వేదికగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.

▸▸తరువాయి2లో..



పులుల సంరక్షణ

## మన బాధ్యత

- భూమ్మీద జీవించే హక్కు సమస్త జీవరాశులది
- అంతర్జాతీయ పులుల దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సురేఖ

పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.

▸▸ 12లో..

యాంటీ పేపర్ లీక్ బిల్లుకు

## లోక్‌సభ ఆమోదం

- వాడీవేడీ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం
- విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం
- పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదన్న జితేంద్ర సింగ్
- బిల్లు ఆమోదంతో లోక్‌సభ నేటికి వాయిదా




▸▸వివరాలు2లో..



రాహుల్ ఈడియట్ పదంపై

## గందరగోళం

- పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార పార్టీ ఎంపిలు
- ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదు... భావ వ్యక్తీకరణ
- పేపర్ లీక్‌పై బిజెపి ఎంపిల పిల్లలనే అడగండి చెబుతారు
- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలో రాహుల్ విమర్శలు

ట్రైనీ ఐపిఎస్ కృష్ణారెడ్డికి 14రోజుల

## రిమాండ్

- చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు
- మహిళా ట్రైనీ ఐపిఎస్‌ను ఘోరంగా వేధించినట్లు రుజువులు



▸▸వివరాలు2లో..



## విస్తారంగా వర్షాలు

- పలు జిల్లాల్లో జోరుగా వానలు
- ఉత్తర తెలంగాణలో పొంగుతున్న వాగులు

**హైదరాబాద్,జూలై29(నినాదం):**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, నదులు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి. పలు చోట్ల వరద ఉద్ధృతికి రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలాశయాలు నిండి పోయి జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి జిల్లా తడిసిముద్దవుతోంది.

▸▸తరువాయి2లో..

# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

**న్యూఢిల్లీ,జూలై29(నినాదం):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్డీఎసఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎసఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆరఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ`లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎసఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎసఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎసఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎసఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

# ట్రైనీ ఐపిఎస్ కృష్ణరెడ్డికి 14రోజుల రిమాండ్

**హైదరాబాద్,జూలై29(నినాదం):**

తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్‌కృష్ణారెడ్డిని పోలీసులు మిర్యాలగూడలో మంగళవారం అదుపులోకి తీసుకుని ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు అప్పగించారు. ఉదయ్ కృష్ణారెడ్డికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఉదయ్‌కృష్ణారెడ్డిని బుధవారం ఉప్పర్ పల్లి కోర్టులో హాజరపరుచగా.. న్యాయమూర్తి అతడికి ఆగస్టు 11 వరకు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు భారీ భద్రత మధ్య చంచల్ గూడ జైలుకు తరలించారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై ఉదయ్‌కృష్ణారెడ్డి దాడి చేసినట్టు వైద్యపరీక్షల్లో నిర్ధారణ అయినట్టు తెలిసింది. కేసు నమోదైన జూలై 18న బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఆమెపై భౌతికంగా దాడి జరిగినట్టు తేల్చారు. బాధితురాలి గొంతు నులిమినట్టు గాయాల ఆనవాళ్లు, చెంప భాగంలో కొట్టిన కమిలిన గాయా లు, ఎడమ కాలిపైనా గాయం ఉన్నట్టు సమాచారం. నేషనల్ పోలీస్ అకాడమీలో తోటి ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఇచ్చిన ఫిర్యాదుతో నమోదు అయిన ఎఫఐఆర్ లో దిగ్భ్రాంతికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. బాధితురాలు అందించిన వివరాల ప్రకారం నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డి ఆమెపై మానసికంగా, శారీరకంగా తీవ్ర స్థాయిలో వేధింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్న దాని ప్రకారం ఉదయ్ కృష్ణారెడ్డి ఆమెను వాట్సాప్ ద్వారా లైంగికంగా వేధించడమే కాకుండా, వారిద్దరి మధ్య రిలేషన్ షిప్ ఉందంటూ తోటి ట్రైనీనీ ఐపీఎస్ అధికారుల వద్ద అసత్య ప్రచారాలు చేశాడు. అంతటితో ఆగకుండా, మరో ట్రైనీనీ అధికారితో ఆమెకు అక్రమ సంబంధం ఉందంటూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ అవమానించాడు. బాధితురాలిని అత్యంత అసభ్యకరమైన పదాలతో దూషిస్తూ మానసిక క్షోభకు గురిచేసినట్లు సమాచారం. బాధితురాలికి తెలియకుండానే ఆమె వ్యక్తిగత వీడియోలను రికార్డు చేసిన ఉదయ్, వాటి ఆధారంగా ఆమెను బ్లాక్‌మెయిల్ చేయడానికి యత్నించాడని బాధితురాలు పేర్కొంది. ఆ వీడియోలను ఆమె భర్తకు పంపించి తీవ్ర మనోవేదన కలిగించాడు. అంతేకాకుండా ఆమె మొబైల్ ఫోన్‌ను బలవంతంగా తన గదికి తీసుకెళ్లి, పాస్‌వర్డ్ చెప్పాలంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితురాలు తెలిపింది. అదే సమయంలో ఆమెను అసభ్యకరం గా తాకుతూ, తీవ్రంగా వేధించినట్లు ఫిర్యాదులో నమోదైంది. ఈ నెల 9వ తేదీ రాత్రి బాధితురాలిని బలవంతంగా తన గదికి తీసుకెళ్లి బంధించిన ఉదయ్ కృష్ణారెడ్డి, ఆమె జుట్టు పట్టుకుని లాగి, గొంతు నులిమేందుకు ప్రయత్నించాడు. గది నుంచి బయటకు వెళ్లకుండా మెడపై కత్తి పెట్టి భయభ్రాంతులకు గురిచేశాడు. ఆమెను అవమానించే ఉద్దేశంతో 3కండోమ్ ప్యాకెట్లను ఆమెపైకి విసిరాడు. అనంతరం ఈ నెల 10వ తేదీ ఉదయం కూడా ఆమెపై తీవ్రంగా శారీరక దాడికి పాల్పడ్డాడు. అకాడవి లో ఇతరుల సమక్షంలోనూ అసభ్యకరంగా మాట్లాడి ఆమె పరువుకు భంగం కలిగించాడని బాధితురాలు తెలిపింది. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి నిందితుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## సేకరణ కేంద్రాల్లో యాంత్రీకరణకు శ్రీకారం

సేకరణ కేంద్రాల్లో తరచూ ఎదురవుతున్న హమాలీల కొరతకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అధిక కొనుగోళ్లు జరిగే కేంద్రాల్లో పూర్తిస్థాయి యాంత్రీకరణ చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆటోమేటెడ్ స్టాకర్లు, క్లీనర్–కమ్–బ్యాగింగ్ యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో మానవ శ్రమపై ఆధారపడటం తగ్గడంతో పాటు ధాన్యం లోడింగ్ ప్రక్రియ వేగవంతమై, రవాణా సమయం తగ్గి, కొనుగోలు ప్రక్రియ మరింత సమర్థవంతంగా సాగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) నిల్వ సామర్థ్యాన్ని పెంచే దిశగా వ్యవసాయ మార్కెట్ కమిటీల (ఏఎంసీలు) పరిధిలో తగిన గోదాము స్థలాలను గుర్తించి, వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రంలోని 11 ధరల పర్యవేక్షణ కేంద్రాల ద్వారా నిత్యావసర వస్తువుల ధరలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల విషయంలో ఆందోళన కలిగించే పరిస్థితులు లేవని సమీక్షలో వెల్లడించారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేందప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

## అత్యుత్తమ డిజిటల్ పౌరసేవల వేదికగా మీ సేవ

**హైదరాబాద్,జూలై29(నినాదం):**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం మీ సేవ విభాగం పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, ఈ`గవర్నెన్స్ ప్రాజెక్టులు, డిజిటల్ సేవల పురోగతిని సిఎస్ సమీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి మీ`సేవ ద్వారా అందించే సేవల పరిధిని మరింత విస్తరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 33 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అనేక సేవలు మీ`సేవ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను ఈ వేదికలో చేర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు డేటా ఆధారిత పరిష్కారాలను మీ`సేవ వ్యవస్థతో అనుసంధానించి, ఈ`గవర్నెన్స్ సేవలను ప్రజల ముంగిటకు మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనన్ని ఎక్కువ సేవలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, సమయానుకూలమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ప్రధాన కార్యదర్శి, మీ`సేవను దేశంలోనే ఆదర్శవంతమైన పౌర సేవల వేదికగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దూరిశెట్టి, మీ`సేవ డైరెక్టర్ రవికిరణ్‌తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## విస్తారంగా వర్షాలు

హైదారాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తర ఒడిశా, గంగానది పశ్చిమబెంగాల్ ప్రాంతాలపై కేంద్రీకృతమై పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో మడ్రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. అటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో మెదక్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు చెప్పారు. ములుగు జిల్లా ఏటూరునాగారంలో అత్యధికంగా 9.64 సెం.మీ మెదక్ జిల్లా చేగుంటలో 8.11 మెదక్‌లో 7.68 , శంకరంపేటలో 6.71 , జయశంకర్‌భూపాలపల్లి జిల్లా పాలెంలలో 6.90 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 6.14 చొప్పున వర్షపాతం నమోదైనట్టు వివరించారు. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, గురు, శుక్రవారాల్లోనూ బలమైన గాలుల కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎల్ నినో కారణంగా జూన్, జూలైలో `49 సెం.వి లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడించాయి. నిరుడు ఇదే సమయానికి 33.3 సెం.మీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.

## బిజెపి ప్రాపకం కోసం కెటిఆర్ పాట్లు

**ఢిల్లీ పర్యటన మతలబు ముమ్మాటికీ అదే**

**ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ఆరోపణ**

హైదరాబాద్ :కేంద్ర మంత్రులను కలుస్తున్నాననే పేరుతో బీజేపీతో కెటిఆర్ రాయబారం నడుపుతున్నట్లు కనిపిస్తోందని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ఆరోపించారు. కెటిఆర్ ఢిల్లీ పర్యటనపై వెంకట్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేటీఆర్‌కు ఢిల్లీలో అసలేం పనుందని ప్రశ్నించిన ఆయన.. బీజేపీ, బీఆరఎస్ పార్టీల మధ్య పొత్తు కోసమే ఢిల్లీలో చర్చలు జరుగుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్మెంట్ దొరక్కపోవడంతో తెలంగాణ అంశాల పేరుతో కేంద్ర మంత్రులను కలుస్తున్నట్లు కేటీఆర్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కెటీఆర్ పార్టీ మనుగడ కోసమే ఢిల్లీ వీధుల్లో తిరుగుతున్నారని వెంకట్ అన్నారు. కేసీఆర్ కోసం ఫామ్‌హౌస్‌లో డవి అసెంబ్లీ పెట్టే పరిస్థితి వస్తుందేమోనని ఎద్దేవా చేశారు. ఉదయం కేంద్ర మంత్రులను కలుస్తున్నానని చెప్పే కేటీఆర్.. రాత్రివేళ ఎవరిని కలుస్తున్నారో తమకు తెలుసని వ్యాఖ్యానించారు.

# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

**48 మంది ఉద్యోగులకు ఈవోలుగా పదోన్నతి**

**ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనం**

**ఉద్యోగుల హక్కులను కాపాడటంలో ముందుంటాం**

**దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే చర్య**

**ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు, రివార్డులు**

**దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్ : దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. ఈ రోజు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్(ఆడిటోరియం వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిలో 48 మంది ఉద్యోగులు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్ 2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్ 1 ఈవోలుగా మంత్రి సురేఖ గారి చేతులు వి దుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితో పాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15 మంది అర్చకులకు (వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్వర్వులను మంత్రి సురేఖ గారు అందించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్‌జెసి రామకృష్ణా రావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంప`లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్రభారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పుష్కరాలు అంటే తెలంగాణ అనే స్థాయిలో రానున్న పుష్కరాలు చేపడతామని మంత్రి సురేఖ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖలో సంస్కరణల యుగానికి శ్రీకారం చుట్టామని, నియామకాలు, పదోన్నతులు, ఉద్యోగుల సంక్షేమం, భక్తులకు మెరుగైన సేవలు, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయశాఖ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపచేస్తూ, దేవాదాయశాఖను మరో స్థాయిలో నిలబెట్టేలా కార్యక్రమాలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడంతో ఈవోలుగా పదోన్నతులు అందుకున్న ఉద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన గుర్తింపు లభించడంతో వారంతా మంత్రి కొండా సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంద్రకీలాద్రిపై ముగిసిన శాకంబరి ఉత్సవాలు

**సమర్పించిన కూరగాయలతో కదంబ ప్రసాద వితరణ**

విజయవాడ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న శాకంబరీ ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మడు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాల్లో దుర్గమ్మ తల్లి శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చివరి రోజున అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శాకంబరీ ఉత్సవాల సందర్భంగా మలవిరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణం మొత్తం వివిధ రకాల ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్‌తో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రకృతి సంపదను ప్రతిబింబించేలా చేసిన ఈ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఇంద్రకీలాద్రి మొత్తం 'జై దుర్గా.. జై జై దుర్గా' నామస్మరణతో మార్మోగింది. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో నిర్వహించే శాకంబరీ ఉత్సవాల వెనుక ప్రత్యేక ఆధ్యాత్మిక విశ్వాసం ఉందని భక్తులు చెబుతున్నారు. సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, దేశం సస్యశ్యామలంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రకృతి, వ్యవసాయం, ఆహార సంపదకు ప్రతీకగా శాకంబరీ దేవిని కొలుస్తారని చెప్పుకొచ్చారు. అమ్మవారికి అలంకరించిన కూరగాయలతో ప్రత్యేకంగా కదంబ ప్రసాదాన్ని తయారు చేశారు. ఈ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. కదంబ ప్రసాదాన్ని స్వీకరిస్తే అనారోగ్యాలు తొలగిపోయి ఆరోగ్యంగా ఉంటారని భక్తులు చెబుతున్నారు. మ రోజుల పాటు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలతో సాగిన శాకంబరీ ఉత్సవాలు పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి.

## విద్యారంగ సమస్యలపై సర్కార్ నిర్లక్ష్యం

**వచ్చే అసెంబ్లీలో వీటిని ప్రస్తావిస్తా: వేముల**

నిజామాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి , బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో మన ఊరు`మన బడి కింద చేపట్టిన పనుల పెండింగ్ బిల్లుల విషయాన్ని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతా అని వెల్లడించారు. ముచ్కూర్, భీంగల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం దాత దయానంద్ రెడ్డి అందించిన సుమారు 2 లక్షల విలువైన 50 డ్యూయల్ డెస్క్ బెంచీలను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యాభివృద్ధికి సంబంధించిన అంశాల్లో రాజకీయాలు చేయడం తగదని స్పష్టం చేశారు. గురువుల ఆశీస్సులతోనే జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముచ్కూర్‌లో కాంట్రాక్టర్లు సొంత నిధులతో శ్లాబ్ పనులు పూర్తి చేయగా వాటికి సంబంధించిన సుమారు రూ.30 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చే దాతలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సయ్య, మాజీ జడ్పీటీసీ రవి, మాజీ ఎంపీపీ మహేష్, కౌన్సిలర్లు నీలం రవి, భగత్, నర్సాయ్య, మల్లెల ప్రసాద్, ముచ్కూర్ గ్రామ సర్పంచ్, బీఆరఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## హైడ్రా ముసుగులో పేదల ఇళ్లు కూల్చివేత

**పెద్దలకు అండగా హైడ్రా పనితీరు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విమర్శలు**

హైదారాబాద్ : హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తీసివేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విమర్శించారు. హైడ్రాకు అందమైన భాష్యం చెప్పి తమ ఇష్టాలకు అనుగుణంగా వాడుకుంటూ పెద్దల భూములు రక్షించుకుంటూ.. పేదల ఇండ్లు కూలగొడుతూ ఎంతో మందిని రోడ్డున పడేశారని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన వి డియాకు ఈ విషయాలు వెల్లడించారు. ప్రజలను మభ్యపెట్టడం కోసమే లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కాపాడినట్లు రంగనాథ్ అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. దుర్గంచెరువు వద్ద ఉన్న నెక్టార్ ఫాతిమా కాలేజ్ లాంటి వాటి జోలికి హైడ్రా ఎందుకు వెళ్లడం లేదని మండిపడ్డారు. హిమాయత్ సాగర్, గండిపేట ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఇండ్ల వద్దకు హైడ్రా ఎందుకు వెళ్లడం లేదని, కోర్టును తప్పుదోవ పట్టించారని విమర్శించారు. రంగనాథ్ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద సుమోటోగా స్వీకరించాలని కోరారు.

## జెన్ జీ'లపై కంగనా రనౌత్ వ్యాఖ్యలు సరికాదు

**తప్పుపట్టిన నటుడు సోనూసూద్**

ముంబై : 'జెన్ జీ'లపై ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ చేసిన కామెంట్లపై నటుడు సోనూసూద్ స్పందించారు. 'జనరేషన్ గట్టర' అంటూ కంగనా చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. కంగనా వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయని, ఆమె అలా మాట్లాడి ఉండాల్సింది కాదని సోనూసూద్ అన్నారు. బుధవారం ఆయన వీడియాతో మాట్లాడుతూ.. ఆమె ఏం మాట్లాడిందో నేను వినలేదు. యువత వల్లే నటులకి గుర్తింపు వస్తుంది. వారే మనల్ని ఈ ఉన్నత స్థానానికి చేరుస్తారు. జనాలు మనకు మద్దతుగా నిలిచినంత కాలమే మనం ఇక్కడ రాణించగలం. వారు లేకపోతే మన మనుగడ కష్టం' అని అన్నారు.

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ,జూలై29(నినాదం):**

వాడీవేడీ చర్చలు..విమర్శలు ప్రతివిమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మ□జువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాల ను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3`5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5`10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఈ బిల్లుపై చర్చలో భాగంగా ఆయా పార్టీల సభ్యులు మాట్లాడిన అనంతరం.. చివరగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదని, ప్రభుత్వం ఎలా నడుస్తుందో ఆయనకు తెలియదని మండిపడ్డారు. 2024లో యాంటీ పేపర్ లీక్ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 52 ఎఫఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకైన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని, అనుభవాల నుంచి నేర్చుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనడానికి పేపర్ లీక్ నిరోధక సవరణ బిల్లు నిదర్శనమన్నారు. యాంటీ`పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. చర్చ మధ్యలో సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ.. అసలు విషయం నుంచి దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత కోసమే ఈ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. పరీక్షా విధానంపై ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు. సభలో మాట్లాడేటప్పుడు సభ్యతతో కూడిన భాషను ఉపయోగించాలని సూచించారు. రాహుల్, ప్రియాంక, అఖిలేశ్, గొగోయ్ తదితరులు బిల్లుపై మాట్లాడారు.




## రాహుల్ ఈడియట్ పదంపై గందరగోళం

లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. విద్యార్థుల ఆందోళనపై లోక్‌సభలో ప్రసంగించిన ఆయన.. ఆరఎసఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదంపై తీవ్ర దుమారం రేగింది. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్‌సభలో బుధవారం కూడా వాడీవేడి చర్చ కొనసాగించింది. ఈ చర్చలో భాగంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. విద్యార్థుల ఆందోళన విషయంలో కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు. వారి సెంటిమెంట్‌ను అన్ని పార్టీలు గౌరవించాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ వంటి ఘటనలతో ఆందోళనకు గురయ్యారు. తీవ్ర వేదన తర్వాతే ఢిల్లీ వేదికగా నిరసనలు చేపట్టారు. శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు. ఆందోళన చేసిన వారితో నేను మాట్లాడాను. వారు చెప్పిన మాటలు నన్ను కదిలించాయి. మ□ర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు నాతో చెప్పారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని బాధపడ్డారని రాహుల్ వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ ప్రసంగంపై భాజపా ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో అభ్యంతరకర మాటలు మాట్లాడుతున్నారని, విద్యార్థుల పేరు చెప్పి ఎంపీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో కేంద్రం, విపక్ష నేత మధ్య ఒకింత వాగ్వాదం నెలకొంది. దీంతో స్పీకర్ దాన్ని తొలగించారు. చదువు అనేది ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారింది. విద్యార్థుల కోసం నేడు తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెడుతు న్నారు. కానీ, విద్యావ్యవస్థ క్రూరంగా మారింది. □పైవేటీకరణ విచ్చలవిడిగా జరుగుతోంది. ఇక, ఈ వ్యవస్థ నడిపిస్తోంది ఆరఎసఎస్. ధర్మేంద్ర ప్రధాన్ కేవలం సింబల్ మాత్రమే. విద్యార్థులకు అసలైన శత్రువు ఈ సంస్థే. ఆరఎసఎస్ నుంచి వచ్చిన వాళ్లకే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటోంది. ఆఖరికీ వర్సిటీల్లోనూ ఆరఎసఎస్ నుంచి వచ్చిన వాళ్లనే వీసీలుగా నియమించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను కూడా అధికార సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. సభకు రావడానికి హోంమంత్రికి ధైర్యం లేదంటూ విమర్శించారు. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తున్నారు? అమిత్ షా పేరును ప్రస్తావించేందుకు ఆయన వద్ద ఏం ఆధారాలున్నాయి? రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఇ కపోతే పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. కేంద్రం మ ర్ధంగా వ్యవహరించిందన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారని మండిపడ్డారు. మ ర్ఖులు ఎవరి మాటలు వినరని.. ప్రభుత్వంలో ఉన్నవారు తమ ఆవేదనను పట్టించుకోరని విద్యార్థులు చెప్పారన్నారు. వారి ఆవేదనను పట్టించుకోలేదనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వివరించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, హింసించారని మండిపడ్డారు. పేపర్ లీక్ వార్తతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నందునే వారి పక్షాన మాట్లాడుతునట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగాన్ని బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారు. ఇడియట్స్ అనే పదాన్ని రాహుల్ వాడటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహించారు. రాహుల్ తన భాషను మార్చుకోవాలని కిరణ్ రిజిజు అన్నారు. విద్యార్థుల పేరుతో అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దీంతో ప్రతిపక్ష నేత వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు.బీజేపీ ఎంపీల వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. 'నేను ఎంపీలను విమర్శించలేదు. బీజేపీ ఎంపీలు కావాలనే నా ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారు. సభలో కేవలం బీజేపీ ఎంపీలే మాట్లాడాలనడం సరికాదు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాల మౌలికవసతుల కల్పనకు కృషి చేయాలి

• ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ జూలై 29 (నినాదం ):** ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామీకవెత్తలుతో పాటు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఎన్ఎస్పి క్యాంప్ నందు రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కస్తూరి ప్రభాకర్ తల్లి కస్తూరి రాములమ్మ స్మృత్యర్థం ఏర్పాటుచేసిన స్మృతి భోజనం కార్యక్రమాన్ని విద్యార్థులకు వడ్డించి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పాఠశాల టాయిలెట్స్ పెండింగ్లో ఉండగా తన దృష్టికి రాగా వెంటనే వాటిని పూర్తి చేయించడం జరిగిందని అదేవిధంగా రంగులు వేయించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మిర్యాలగూడ మునిసిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ మాట్లాడుతూ అన్నం తింటున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని అందరికీ ప్లేట్లు అందే విధంగా 150 ప్లేట్లను అందజేయనున్నట్లు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయుడైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తూనే తోడ్పాటు అందిస్తూనే మరో గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టి పుస్తక పఠనం చేయాలని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కస్తూరి ప్రభాకర్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, ప్రముఖ వైద్యులు జాడి రాజు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కందుకూరి సుదర్శన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాష్య, ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జానయ్య,ఇందిరా, వెంకటలక్ష్మి, పాఠశాల సిబ్బంది భూలక్ష్మి, బీబీ ఆయేషా వాసు,సమీమా ,మౌనిక,హారిక,వర్ష పాల్గొన్నారు.

స్వతంత్ర మైక్రో హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
SVATANTRA
Micro Housing Finance Corporation Ltd.
కార్యాలయ నెం. 5 & 6, 11వ అంతస్తు, ఇ వింగ్, టైమ్స్ స్క్వేర్, అంధేరి-కుర్లా రోడ్, మరోల్, అంధేరి (ఇ), ముంబయి-400059.
టెలీ-18001234427 / +91 22 69609000 / 100 , ఇమెయిల్: collections@mhfcindia.com

**అనుబంధము-4 (రూల్ 8(1) చూడుము)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13తో చదువబడుతూ క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ స్వతంత్ర మైక్రో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SMHFC) యొక్క అధీకృత అధికారి క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము క్రింద పట్టికలో పేర్కొన్న రుణగ్రహీతలకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది/నోటీసు నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతకు/హామీదారుకు/తనకాదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీత/హామీదారు/తనఖాదారును మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే స్వతంత్ర మైక్రో హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (SMHFC) వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ & వ్యయముల క్రింద వర్తించును.

| రుణగ్రహీత(లు) /హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది / స్వాధీనత తేది | రావలసిన బకాయి మొత్తం | ఆస్తి వివరణ |
|---|---|---|---|
| శ్రీ మునగాల అశోక్ శ్రీమతి మునగాల శివకుమారి | 14-05-2026 / 28-07-2026 | రూ. 14,86,174/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఎనభై ఆరు వేల నూట డెబ్బై నాలుగు మాత్రమే) | తెలంగాణ-508246, సూర్యాపేట, చింతలపాలెం మం॥, చింతలపాలెం గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, అసెస్‌మెంట్ నెం. 203, డి.నెం. 2-36. |

తేది: 30.07.2026
ప్రదేశం: తెలంగాణ
(షారిక్ సౌదాగర్)-అధీకృత అధికారి
స్వతంత్ర మైక్రో హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

ਪੰਜਾਬ ਨੈਸ਼ਨਲ ਬੈਂਕ ...भरोसे का प्रतीक !
పంజాబ్ నేషనల్ బ్యాంక్
...the name you can bank upon!

సర్కిల్ రికవరీ డిపార్ట్‌మెంట్ - హైదరాబాద్, రీజెన్సీ ప్లాజా, 1వ అంతస్తు, మైత్రీ విహార్ ఏరియా, ప్లాట్ నెం. 3, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500038, ఇ మెయిల్: cohydsamd@pnb.bank.in

అనుబంధనము-4 (రూల్ - 8(1))
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 22.04.2026**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **మెస్సర్స్ లోటస్ ఎంటర్‌ప్రైజెస్ యజమాని శ్రీ రాజేష్ బాబు (రుణగ్రహీత),** చిరునామా: 7-1-58, 4వ అంతస్తు, కాన్‌కోర్స్ బిల్డింగ్, అమీర్‌పేట్, హైదరాబాద్ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 21.04.2026** నాటికి **రూ. 23,98,212.21 (రూపాయలు ఇరవై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల పన్నెండు మరియు పైసలు ఇరవై ఒక్కటి మాత్రమే) + 01.04.2026** నుండి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు చార్జీలు, డిమాండ్ నోటీసు జారీ తరువాత ఏవైన చెల్లించినవి మినహాయించి, ఈ మొత్తాన్ని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని కోరియున్నారు.
సదరు రుణగ్రహీతలు/హామీదారుల/తనఖాదారులు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని **21.07.2026**న ఈ క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/తనఖాదారులను/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 23,98,212.21 (రూపాయలు ఇరవై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల పన్నెండు మరియు పైసలు ఇరవై ఒక్కటి మాత్రమే) + 01.04.2026 నుండి** వడ్డీ, చార్జీలు, డిమాండ్ నోటీసు జారీ తరువాత ఏవైనా చెల్లించినవి మినహాయించి వాటి క్రింద వర్తించునని తెలియజేయడమైనది.
(సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను/హామీదారులను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

మారేడ్‌పల్లి జాయింట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అమీర్‌పేట వద్ద మున్సిపల్ నెం. 7-1-58 ఆవరణములలో ఉన్న 30 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతోపాటు కామన్ ఏరియా కలుపుకొని 1100 చ॥అ॥ల బిల్టప్ ఏరియా మరియు సెల్లార్ ఏరియాలో 100 చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన ఒక కార్ పార్కింగ్ ఏరియా కలిగి "కన్‌కోర్స్"లోని నాల్గవ అంతస్తులో గల మున్సిపల్ నెం. 7-1-58/సిసి/404-ఎ గల కార్యాలయ నెం. 404 యావదాస్తి. **సరిహద్దులు: పిటిఐఎన్ నెం. 1100725784.** ఉత్తరం: కార్యాలయ నెం. 404 బి, నాల్గవ అంతస్తు, దక్షిణం: కార్యాలయ నెం. 401, నాల్గవ అంతస్తు, తూర్పు: ఇంటర్నల్ కారిడార్, పడమర: పొరుగువారి కాంప్లెక్స్.

తేది: 21.07.2026
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్

# హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం చెక్కును అందజేసిన సీపీ



**హన్మకొండ,జూలై29, (నినాదం):** దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తున్న పి. శ్రీనివాస్ రెడ్డి గత ఏడాది క్రితం అకాల మృతిచెందాడు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర పోలీస్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వరంగల్ సీపీ ఎన్. శ్వేతా ఐపీఎస్ బుధ వారం సీపీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి సతీమణికి రూ 5 లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు డీసీపీ శ్రీనివాస్, హోంగార్డ్స్ ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి జులై 29 (నినాదం) :** ఎల్ నినో దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ,అలాగే రైతులు ఆరు తడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్, చందంపేట ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా భూగర్భ జలాలు పెరిగే అవకాశం లేదని,ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు తాగునీటిని జాగ్రత్తగా పర్యవేక్షించాలని,సక్రమ నీటి సరఫరా తోపాటు, ప్రస్తుతం ఉన్న నీటిని పొదుపుగా వాడుకునేలా చూడాలని ఆదేశించారు. వి బి జి రామ్ జీ కింద గ్రామాల వారిగా అవసరమైన అన్ని పనులను చేపట్టాలని, జలసిరి కింద నీటి సంరక్షణ నిర్మాణాలు, కమ్యూనిటీ సోక్ పిట్స్ చేపట్టాలన్నారు. వి-బి జి రాం -జీ కింద అన్ని గ్రామపంచాయతీలలో పనులు ఉండేలా చూడాలని చెప్పారు. ఊట కుంటలు, చెరువులలో పూడికతీత, గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నిర్మాణం, అంగన్వాడీ నిర్మాణం, సోక్ పిట్లు, సోలార్ లైట్ల వంటి పనులకు అంచనాలు రూపొందించి మంజూరు ఇవ్వాలని ఆదేదించారు.ప్రతి గ్రామపంచాయతీలో అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో భాగంగా మండలంలో వివిధ గ్రామాలలో వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను పునరుద్ధరించాలని, అంగన్వాడీ పనులు, గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలను చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండలంలో రెండవ విడత మంజూరైన ఇళ్ల నిర్మాణానికి గుడిసెల పరిశీలన కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి విడతలో నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించి చెల్లింపులు ఆపవద్దని, అలాగే పెండింగ్లో ఉన్న పనులను కొనసాగించాలని అన్నారు. గువ్వలగుట్టలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుపై శ్రద్ధ తీసుకోవాలని ఆర్డిఓ పద్మ ప్రియను కలెక్టర్ ఆదేశించారు. దేవరకొండ ఆర్ డి ఓ బి పద్మప్రియ, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న పటాన్చెరులో బోనాల పండుగ

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు, జూలై 29 (నినాదం):** ఆషాడమాసంలో నిర్వహించే బోనాలను పటాన్చెరు పట్టణంలో ఆగస్టు 10వ తేదీ సోమవారం నిర్వహించేందుకు పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై బుధవారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని కోదండ సీతారామస్వామి దేవాలయంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణ పుర ప్రముఖుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీన నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా అన్ని దేవాలయాల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో.. ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పురోహితులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో.. అంతర్జాతీయ పులుల దినోత్సవ వేడుకలు




**హైదరాబాద్, జూలై 29 (నినాదం):** హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఐదు పులులను ఒక సంవత్సరం పాటు దత్తత తీసుకోవడం ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), హైదరాబాద్ సర్కిల్ అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని జరుపుకుంది. పర్యావరణ పరిరక్షణ మరియు వన్యప్రాణుల సంరక్షణ పట్ల తమకున్న కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్బీఐ తెలిపింది. ఈ సందర్భంగా ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ నీలేష్ ద్వివేది, పులుల దత్తత కార్యక్రమం కోసం రూ. 15,00,000/- (పదిహేను లక్షల రూపాయలు) చెక్కును నెహ్రూ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ ఐఎఫ్ఎస్ అధికారి జె. వసంతకు అందజేశారు. ఈ సందర్భంగా నీలేష్ ద్వివేది మాట్లాడుతూ, వన్యప్రాణుల సంరక్షణ అనేది అందరి ఉమ్మడి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యత మరియు సుస్థిర అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఎస్బీఐ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఐదు పులులను దత్తత తీసుకోవడం అనేది అంతరించిపోతున్న జంతు జాతుల సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు భారతదేశం యొక్క సంపన్న జీవవైవిధ్యాన్ని కాపాడటానికి బ్యాంక్ తీసుకున్న శ్రద్ధను తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించడానికి మరియు ప్రభావవంతమైన కార్యక్రమాల ద్వారా సమాజానికి అర్థవంతమైన సహకారాన్ని అందించడానికి ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్‌తో భాగస్వామ్యం కావడం ద్వారా అంతరించిపోతున్న వన్యప్రాణుల సంరక్షణ మరియు సంరక్షణకు మద్దతు ఇవ్వడం బ్యాంక్ ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా సుస్థిర మరియు సామాజిక బాధ్యతాయుతమైన కార్యక్రమాలను నడిపించడంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ ముందంజలో ఉందన్నారు. ప్రపంచ స్థాయి బ్యాంకింగ్ సేవలను అందించడంతో పాటు, హైదరాబాద్ ఉమ్మడిసర్కిల్ పర్యావరణ పరిరక్షణ, విద్య, వైద్యం, సమాజ అభివృద్ధి మరియు ఆర్థిక చేరిక వంటి రంగాలలో అనేక కార్యక్రమాలను చురుకుగా చేపడుతోందని తెలిపారు.

# తెల్లబెల్లం మాటున నల్లబెల్లం దందా..!

• మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు..?
• వ్యాపారికి అండగా పోలీస్‌స్టేషన్..?
సారా వ్యాపారులపై మాత్రమే కేసులా..?





**మోతె, జూలై 29 (నినాదం):** మండల కేంద్రంలో తెల్ల బెల్లం వ్యాపారం పేరిట నల్లబెల్లం అక్రమ రవాణా, విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే ఓ వ్యాపారి లారీల కొద్దీ నల్లబెల్లం దిగుమతి చేస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. పట్టపగలే లారీలతో బెల్లాన్ని వ్యాపారి ఇంటి వద్ద దించుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గతంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన నాటుసారా తయారీదారులకు నల్లబెల్లం తరలిస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్న ఘటనలో స్వాధీనం చేసుకున్న బెల్లం మాయమైందనే ఆరోపణలు అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఆ వ్యవహారంలో ఓ పత్రిక విలేఖరికి రూ. 30 వేల వరకు ముట్టజెప్పినట్లు ప్రచారం జరగగా, ఆ ఘటనతో ఓ పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగ జీవితమే దెబ్బతిన్నట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. మండలంలో సారా విక్రయదారులపై వరుస కేసులు నమోదు చేస్తున్న అధికారులు, సారా తయారీకి ప్రధాన ముడిసరుకైన నల్లబెల్లం విక్రయించే వ్యాపారులపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముందుగా నల్లబెల్లం వ్యాపారాన్ని అరికడితే గుడుంబా తయారీని గణనీయంగా తగ్గించవచ్చని అభిప్రాయపడుతున్నారు. గతంలో నల్లబెల్లం రవాణాపై పోలీసు, ఎక్సైజ్ శాఖలు నిఘా ఉంచేవని, ప్రస్తుతం తెల్ల బెల్లం వ్యాపార అనుమతులను అడ్డుగా పెట్టుకొని గుట్టుచప్పుడు కాకుండా నల్లబెల్లం విక్రయాలు సాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. తెల్లబెల్లం, చక్కెర సరఫరా అనుమతులను ఉపయోగించుకుని రాత్రి వేళల్లో వివిధ గ్రామాలకు నల్లబెల్లం చేరవేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో అటు సారా తయారీదారులు, ఇటు అక్రమ బెల్లం వ్యాపారులు నిర్భయంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ఎక్సైజ్ ఎస్సై వివరణ**

ఈ ఆరోపణలపై ఎక్సైజ్ ఎస్సై సురేందర్ స్పందిస్తూ, "నల్లబెల్లం అమ్మినా, కొనుగోలు చేసినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. నల్లబెల్లంతో సారా తయారు చేసి ఎవరైనా పట్టుబడితే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు. అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతోంది" అని తెలిపారు.

Union Bank of India
A Government of India Undertaking
కొత్తపేట బ్రాంచ్-(SOL ID: 03341)
మహబూబ్‌నగర్ రీజియన్, ఫోన్: 6200178744,
ఇ-మెయిల్ ఐడి: ubin0803341@unionbankofindia.Bank

Ref: 03341/SARFAESIA/POSSESSION NOTICE/35320687/2026-27 Date: 24.07.2026

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ -8(1))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టము నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (Sol Id: 03341)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 02.05.2026** ప్రకారము **రుణగ్రహీత/లు: రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీ ఈగపురి జనార్థన్ రెడ్డి, తండ్రి ఈగపురి బాల్ రెడ్డి,** చిరునామా: ఇంటి నెం. 22-48/1, దండుగడ్డ, వనపర్తి రోడ్డు, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 9490003516. **కో-ఆబ్లిగెంట్: శ్రీ ఈగపురి బాల్ రెడ్డి, తండ్రి ఈగపురి బుద్ధా రెడ్డి,** చిరునామా: ఇంటి నెం. 22-48/1, దండుగడ్డ, వనపర్తి రోడ్డు, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 9985562849. **హామీదారు: శ్రీ సూర నాగార్జున, తండ్రి సూర సత్యనారాయణ,** చిరునామా: ఇంటి నెం. 19-108, పెట్రోల్ పంప్ ఎదురుగా, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 11,76,704.04 (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల నాలుగు మరియు పైసలు నాలుగు మాత్రమే)** + ఈ తేదీ వరకు వడ్డీ + చార్జీలు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **24 జులై, 2026**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (Sol Id: 03341)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 11,76,704.04 (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల నాలుగు మరియు పైసలు నాలుగు మాత్రమే)** + ఈ తేదీ వరకు వడ్డీ + ఇతర చార్జీల క్రింద వర్తించును. రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీ ఈగపురి జనార్థన్ రెడ్డి** యజమానిగా ఉండి, తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, వనపర్తి రోడ్డు, దండుగడ్డ, ఇంటి నెం. 22-48/1 ఆవరణములో గల సర్వే నెం. 281లో 224 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన నివాస ప్లాటు మరియు నిర్మించడిన గృహము ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: ఇ ధర్మా రెడ్డి ఇల్లు, పడమర: డి అంజయ్య ప్రహరిగోడ, ఉత్తరం: సొంత స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 1.

తేది: 24.07.2026
ప్రదేశం: కొత్తకోట
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కొత్తకోట బ్రాంచ్ (Sol Id: 03341)

Union Bank of India
A Government of India Undertaking
కొత్తపేట బ్రాంచ్-(SOL ID: 03341)
మహబూబ్‌నగర్ రీజియన్, ఫోన్: 6200178744,
ఇ-మెయిల్ ఐడి: ubin0803341@unionbankofindia.Bank

Ref: 03341/SARFAESIA/POSSESSION NOTICE/57267132/2026-27 Date: 24.07.2026

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ -8(1))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టము నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (Sol Id: 03341)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 23.04.2026** ప్రకారము **రుణగ్రహీత/లు: రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీమతి జనంపల్లి అనిత, భర్త జనంపల్లి అశోక్,** చిరునామా: ఇంటి నెం. 18-130, అంబేద్కర్ కాలనీ, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 7702984831. **కో-ఆబ్లిగెంట్: శ్రీ జనంపల్లి అశోక్, తండ్రి జె కుర్మన్న,** చిరునామా: ఇంటి నెం. 18-130, అంబేద్కర్ కాలనీ, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 8125842794. **కో-ఆబ్లిగెంట్: శ్రీ ఎస్ పి జోసెఫ్, తండ్రి ఎస్ ఫిలిప్,** చిరునామా: ఇంటి నెం. 18-149/2, అంబేద్కర్ కాలనీ, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 9440338779. **రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీమతి జనంపల్లి అనిత, భర్త జనంపల్లి అశోక్,** ప్లాట్ నెం. 99 & 99 భాగము (ఇంటి నెం. 18-149/2), కొత్త అంబేద్కర్ కాలనీ, రామాంజనేయ ఇండస్ట్రీ దగ్గర, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 7702984831 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 7,03,395.31 (రూపాయలు ఏడు లక్షల మూడు వేల మూడు వందల తొంభై ఐదు మరియు పైసలు ముప్పై ఒక్కటి మాత్రమే)** + ఈ తేదీ వరకు వడ్డీ + చార్జీలు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **24 జులై, 2026**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (Sol Id: 03341)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 7,03,395.31 (రూపాయలు ఏడు లక్షల మూడు వేల మూడు వందల తొంభై ఐదు మరియు పైసలు ముప్పై ఒక్కటి మాత్రమే)** + ఈ తేదీ వరకు వడ్డీ + ఇతర చార్జీల క్రింద వర్తించును.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీ జనంపల్లి అశోక్** కు చెంది ఉండి, వనపర్తి, కొత్తకోట, రామాంజనేయ ఇండస్ట్రీ దగ్గర, న్యూ అంబేద్కర్ కాలనీ, సర్వే నెం. 342/ఎఎ, 342/ఎఎ2 లలోని ప్లాట్ నెం. 99 & 99 భాగము (ఇంటి నెం. 18-149/2) లలోని నివాస భూమి మరియు భవనము యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 91, ఉత్తరం: ప్లాట్ నెం. 99 భాగము, దక్షిణం: ఇతరుల ప్లాటు.

తేది: 24.07.2026
ప్రదేశం: కొత్తకోట
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (Sol Id: 03341)

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

• వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి ప్రతినిధి, జులై 29 (నినాదం):** నియోజకవర్గంలోని పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పక్కా ఇల్లు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి లు కోరారు. వనపర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిగా గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పక్కా ఇల్లు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై కూడా నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారులను వెంటనే గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అలాంటి వారి వివరాలను సేకరించి నిజంగా ఇల్లు అవసరమైన అర్హులైన పేదలకు ఆ ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇప్పటికే గుర్తించిన 287 గుడిసెలతో పాటు నియోజకవర్గంలోని అన్ని గుడిసెలను పూర్తి స్థాయిలో గుర్తించి జాబితాను సిద్ధం చేయాలని, ఈ ప్రక్రియతో పాటు పెండింగ్ అంశాలన్నింటినీ వారం రోజుల్లోపు పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు పరిమితులకు లోబడే ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ విటోబా, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

NCC BLUEWATER PRODUCTS LIMITED
(CIN: L05005TG1992PLC014678)
రిజిస్టర్డ్ ఆఫీస్: ఎన్‌సిసి హౌస్, మాధాపూర్, హైదరాబాద్-500081.
ఫోన్ నెం.: 040-2326 8868, ఇ-మెయిల్: investors@nccbpl.com/www.nccbpl.com

**ప్రకటన**
**భౌతిక సెక్యూరిటీల బదిలీ మరియు డీమెటీరియలైజేషన్ కోసం ప్రత్యేక విండో**

జనవరి 30, 2026 నాటి SEBI సర్క్యులర్ ప్రకారం, కంపెనీకి చెందిన భౌతిక షేర్ల బదిలీ మరియు డీమెటీరియలైజేషన్ కోసం ఒక ప్రత్యేక విండో **04 ఫిబ్రవరి 2027** వరకు అందుబాటులో ఉంటుందని దయచేసి గమనించగలరు. ఏప్రిల్ 01, 2019కి ముందు కంపెనీకి సంబంధించిన భౌతిక షేర్లను కొనుగోలు చేసిన మరియు (1) బదిలీ కోసం ఆ షేర్లను సమర్పించని వారికి, లేదా (2) బదిలీ కోసం సమర్పించినప్పటికీ పత్రాలలో లోపాల కారణంగా అవి తిరస్కరించబడిన, వెనక్కి పంపబడిన లేదా పరిష్కరించబడని పెట్టుబడిదారులకు ఈ సదుపాయం అందుబాటులో ఉంది.
ఏప్రిల్ 1, 2019కి ముందు కుదుర్చుకున్న బదిలీ పత్రాలకు సంబంధించి, ఈ ప్రత్యేక వెసులుబాటు వర్తింపుపై స్పష్టత కోసం పెట్టుబడిదారులు క్రింది పట్టికను చూడగలరు.

| బదిలీ పత్రం అమలు చేసినారు | ముందుగా దాఖలు చేసినారు | ఒరిజినల్ సర్టిఫికేట్ అందుబాటులో కలదు. | అర్హత |
|---|---|---|---|
| 01-ఏప్రిల్-2019 ముందు | లేదు | అవును | ✔ |
| 01-ఏప్రిల్-2019 ముందు | అవును (తిరస్కరించబడింది/తిరిగి పంపబడింది) | అవును | ✔ |
| 01-ఏప్రిల్-2019 ముందు | అవును | లేదు | ✘ |
| 01-ఏప్రిల్-2019 ముందు | లేదు | లేదు | ✘ |

దయచేసి గమనించండి, ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్(లు)లతో పాటు బదిలీ దస్తావేజు(లు) మరియు ఇతర సహాయక పత్రాలతో కూడిన అభ్యర్థన(లు) మాత్రమే ప్రత్యేక విండో కింద పరిగణించబడతాయి.
ఈ ప్రత్యేక సదుపాయాన్ని వినియోగించుకోవాలనుకునే పెట్టుబడిదారులు, కంపెనీ రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయిన కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (యూనిట్: ఎన్‌సిసి బ్లూవాటర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్), సెలీనియం టవర్-బి, ప్లాట్ నెం. 31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, ఇ-మెయిల్: einward.ris@kfintech.com, టోల్ ఫ్రీ: 1800 309 401 ను సంప్రదించవచ్చును.
మరిన్ని తదుపరి వివరముల కొరకు పెట్టుబడిదారులు సెబి వద్ద సెబి సర్క్యులర్‌ను రెఫర్ చేయండి | భౌతిక సెక్యూరిటీల డీమెటీరియలైజేషన్ మరియు బదిలీ చేయడంలో గల సౌలభ్యం కొరకు - ప్రత్యేక విండో తెరచినారు.

ఎన్‌సిసి బ్లూవాటర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ తరఫున
ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-07-2026
ఎం. వేణు గోపాల్
కంపెనీ సెక్రటరీ

# కాంగ్రెస్ ఓట్లను తొలగించేందుకు బిజెపి బీఆర్ఎస్ కుట్ర

• డీసీసీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి




**వనపర్తి ప్రతినిధి, జులై 29 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ ఓట్లను తొలగించేందుకు బీఆర్ఎస్, బిజెపి పార్టీలు కుట్ర చేస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనా రెడ్డి ఆరోపించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఎల్ఏ-2 లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివసేనా రెడ్డి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల సర్వే ప్రక్రియలో సమయం తక్కువగా ఉన్నందున ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను పూరించాలని బిఎల్ఏ-2 ప్రతినిధులకు సూచించారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న కుట్రలను తిప్పుకొట్టేందుకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న బిఎల్ఏ -2, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమీక్షిస్తూ ముందుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నికార్సైనా ఎస్సీ, ఎస్టీ, బిసి కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం ఐక్యతగా పనిచేసినప్పుడే పార్టీ గెలుపుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న బిఎల్ఏ -2లు, ఇంచార్జ్ లు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సమయం లేనందున పార్టీలో ఉన్న సీనియర్ నాయకులతో సమన్వయం చేసుకొని సర్ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్, శరవంద, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, వనపర్తి మండల అధ్యక్షుడు నక్క రవి కిరణ్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలి

**గేదెల పెంపకంతో పాటు పశుగ్రాస సాగుపై రైతులు దృష్టి సారించాలి**

**పాల ఉత్పత్తుల ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి**

**పాడి రైతులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**





**నాగర్ కర్నూల్ జులై 28 (నినాదం)**

రైతులు కేవలం పంటల సాగుపైనే ఆధారపడకుండా వ్యవసాయానికి అనుబంధ రంగమైన పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తెలకపల్లి రైతు వేదికలో నాగర్‌కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గాల పరిధిలోని వివిధ మండలాలకు చెందిన పాడి రైతులకు సీడ్ ఫామ్ వారి సౌజన్యంతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో పాడి పశువులకు పశుగ్రాస కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, తక్కువ నీటితో పెరిగే గడ్డి రకాలను సాగు చేయడం, పశుగ్రాస నిల్వ పద్ధతులు, పాడి పరిశ్రమలో శాస్త్రీయ యాజమాన్యంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పాటు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను కూడా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయానికి అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, పశుపోషణ, కోళ్ల పెంపకం వంటి రంగాలు రైతు కుటుంబాలకు అదనపు ఆదాయాన్ని అందించడంతో పాటు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పిస్తాయని, పంటల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు పాడి పరిశ్రమ రైతు కుటుంబాలకు నిత్య ఆదాయ వనరుగా నిలుస్తుందని, ముఖ్యంగా గేదెల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టి పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా అధిక లాభాలను ఆర్జించే అవకాశం ఉందని, పాడి పశువుల పెంపకంతో పాటు వాటికి అవసరమైన పచ్చిగడ్డి, పశుగ్రాసాన్ని రైతులు తమ సొంత వ్యవసాయ భూముల్లోనే సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాడి పరిశ్రమలో విజయం సాధించాలంటే గేదెలకు నాణ్యమైన ఆహారం, సమతుల్య పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, సకాలంలో వైద్య సేవలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పశుగ్రాస కొరత రాకుండా రైతులు తమ వ్యవసాయ పొలాల్లోనే నాణ్యమైన గడ్డి రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో కూడా తక్కువ నీటితో పెరిగే పశుగ్రాస పంటలను ఎంచుకొని సాగు చేస్తే పశువులకు సంవత్సరం పొడవునా పచ్చిమేత అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తుగా పశుగ్రాస నిల్వలను సిద్ధం చేసుకోవాలని, పచ్చిగడ్డిని సైలేజ్ రూపంలో భద్రపరచడం వంటి ఆధునిక పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. ఇలా చేయడం ద్వారా ఎండాకాలంలో కూడా పశువులకు మేత కొరత లేకుండా చూసుకోవచ్చని అన్నారు. రైతులు అధిక పాల దిగుబడినిచ్చే గేదెలను ఎంపిక చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో పెంపకం చేపట్టాలని, పశువులకు అవసరమైన టీకాలు, ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. పాల ఉత్పత్తుల నాణ్యత పెరిగితే మార్కెట్‌లో మంచి ధర లభించడంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేక సంక్షేమ, ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోందని, పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే సేవలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు గ్రామస్థాయిలో రైతులకు సాంకేతిక సలహాలు, శిక్షణ కార్యక్రమాలు, పశువైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అవగాహన ఏర్పాటు చేసిన సంస్థను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమానికి హాజరైన రైతులు పాడి పరిశ్రమను లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పశుగ్రాస నిర్వహణ పద్ధతులు తెలుసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ లచ్చిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ ఫామ్ నిపుణులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నుంచి వచ్చిన పాడి రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదు

**సూచనలు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి**

**కల్వకుర్తి జులై 29 (నినాదం)**

కల్వకుర్తి మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నీ సర్వ సభ్య సమావేశ మందిరంలో మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి సర్పంచ్ లకు సహకరించాలని లేని యెడల అధికారులపై వేటు వేయాలని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను ఎమ్మెల్యేకు కసిరెడ్డి కి వివరించడం జరిగింది. ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో, ఆర్ డి ఓ జనార్దన్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గీత, వ్యవసాయ శాఖ మండల అధికారి సురేష్, డి ఇ బస్వా లింగం, ఈ వో ఆర్ డి గాలి యాదయ్య, అన్ని గ్రామాల సర్పంచ్ లు మార్చాల కృష్ణారెడ్డి, కుర్మిద్ద సర్పంచ్ కృష్ణారెడ్డి,రాజు,ఆంజనేయులు,కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# విజయవంతమైన ఉచిత కంటి పరీక్ష శిబిరం

**ఉచిత కంటి శిబిరంలో 78 మందికి కంటి పరీక్షలు... 35 మందికి కంటి ఆపరేషన్లు**

**నాగర్ కర్నూల్ జులై 28 (నినాదం)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరంను ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్.భరత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 78 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 35మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. రోగులకు శిబిరం లో ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు,మందులు అందజేశారు.ప్రతి ఒక్కరు జీవితకాలము కంటిచూపును కలిగి ఉండుటకు ప్రతి రోజు నిత్య భోజనంలో విటమిన్-ఏ తో కూడిన ఆహార పదార్థాలు క్యారెట్,ఆకుకూరలు,చేపలు అధిక మొత్తంలో భుజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ ఓరుగంటి. శ్రీనివాస్ , మలిపెద్ది సురేష్,సాయి , రోగులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ విద్యార్థులకు ఆటల పోటీలు

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 29 (నినాదం):**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మానసిక, అంధ, దివ్యాంగ విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్, క్విజ్, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విజయానందరావు, దారం గంగాధర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రూపులుగా విభజించిన విద్యార్థిని విద్యార్థులకు సుమారు 48 నుండి 50 ప్రశ్నలను అడిగారు. అందుకుగాను విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. అనంతరం అంద విద్యార్థులకు ఉపన్యాసం, పాటల పోటీలను నిర్వహించారు.అలాగే మానసిక దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులు చిత్రీకరించిన చిత్రాలను, పాడుతున్న పాటలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో సకలాంగుల కన్నా దీటుగా ఎంతో మేధోసంపత్తి దాగుందని వారు చెప్పిన సమాధానాలకు, వారు చిత్రీకరించిన చిత్రాలను చూసి తెలుసుకోవడం జరిగిందన్నారు. నేటి ప్రస్తుత రోజుల్లో అన్ని రకాల ప్రోత్సాహకాలు తల్లిదండ్రులు వెంట ఉన్నప్పటికీ ఎన్నో రకాల సహాయ సహకారాలు అందించినప్పటికీ చాలా మంది చిన్నారులు యువత తమ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో కొద్దిమంది విఫలమవుతున్నారన్నారు.. ఇక్కడ విద్యార్థులు మానసిక దివ్యంగా విద్యార్థుల అయినప్పటికీ వారు స్వయంగా చదవలేనప్పటికీ కూడాను ఎంతో ఓపికగా ఉపాధ్యాయ సిబ్బంది చెప్పిన మాటలను పాఠాలను వింటూ నేర్చుకొని ఎలాంటి భయాందోళన లేకుండా ధైర్యంగా చెప్పడం స్నేహ సొసైటీ నిర్వాహకుల,ఉపాధ్యాయ సిబ్బంది పనితీరుకు నిదర్శనమన్నారు. మానసిక స్థితి బాగోలేని పిల్లలను నిర్లక్ష్యం వహించే తల్లిదండ్రులకు ఈ స్నేహ సొసైటీ నిర్వాహకులు ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది దిక్సూచిగా నిలుస్తున్నారని అభినందించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని గురువులైన దాసరి విజయనందరావు, దారం గంగాధర్ లను స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అందుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, దాతలు రామ్, సృజన్, రాధికలు పాల్గొన్నారు.





# శ్రీరామ పట్టాభిషేకానికి సీఎం సోదరునికి ఆహ్వానం

**కల్వకుర్తి జులై 29 (నినాదం)**

కల్వకుర్తి పట్టణంలో నిర్వహించనున్న శ్రీకృష్ణ 91వ విశ్వ శాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం లో పాల్గొని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డికి యాగ నిర్వాహకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా యాగం విశిష్టతను వివరించడం జరిగింది. కార్యక్రమానికి హాజరయ్యేందుకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యాగ కమిటీ సభ్యులు, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వాస శేఖర్, మాజీ ఎంపీటీసీ కల్మచర్ల గోపాల్, వాసవి క్లబ్ కార్యదర్శి గుగ్గిళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# పులుల పరిరక్షణతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యం

**పులుల పరిరక్షణతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యం: ఎఫ్ఆర్వో పర్వేజ్ అహ్మద్**

**గద్వాల బ్యూరో జూలై 29( నినాదం )**

ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక అభ్యాస పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి, పులుల సంరక్షణ,జీవవైవిధ్య పరిరక్షణ,అడవుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో పర్వేజ్ అహ్మద్ మాట్లాడుతూ,పులులు ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని,వాటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అడవులు,వన్య ప్రాణులను పరిరక్షించేందుకు చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం విద్యార్థులు పులుల సంరక్షణ, అడవుల పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. వ్యాస రచన,చిత్రలేఖన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పులుల పరిరక్షణపై తమ ఆలోచనలను వ్యాసాలు,చిత్రాల రూపంలో సృజనాత్మకంగా ఆవిష్కరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ సిబ్బంది,పాఠశాల సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా

**పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఖమ్మం, జూలై 29 (నినాదం):**

జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేశారు. జిల్లా పర్యటన సందర్భంగా ఎన్ఎస్పీ అతిథి గృహానికి చేరుకున్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఘనంగా స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన కలెక్టర్, అధికారుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్ఎస్పీ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో పాటు పలువురు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా వివరించారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, మౌళిక సదుపాయాల విస్తరణ, గ్రామీణ, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం తదితర అంశాలపై వివరించారు. అదేవిధంగా జిల్లా భౌగోళిక స్వరూపం, సహజ వనరులు, సాంస్కృతిక వారసత్వం, పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ వివరించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, జిల్లా ప్రజల ఆతిథ్యానికి అభినందనలు తెలియజేసిన అనంతరం తన తదుపరి పర్యటన కార్యక్రమాలకు హైదరాబాదు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

**కల్వకుర్తి జులై 29 (నినాదం)**



తలకొండ పల్లి మండలంలోని పడకల్ గ్రామ ప్రజలందరూ ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి సూచించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ,ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో సంబంధిత అధికారులను సంప్రదించి గడువు ముగిసేలోపు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. చివరి వరకు వేచి ఉండకుండా ముందుగానే ప్రక్రియ పూర్తి చేసుకోవడం వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గురువు స్థానం దైవంతో సమానం

**పాద పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ ప్రతినిధి,జులై 29 (నినాదం) :**



భారతీయ సాంప్రదాయంలో గురువు స్థానం దైవంతో సమానమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. గురు పూర్ణిమను పురస్కరించుకొని బుధవారం నగరంలోని బింగి కళ్యాణ మండపంలో గురువు కోన సముందర్ శ్రీనాథ్ శర్మ దంపతులకు కుటుంబసమేతంగా పాద పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువులు జీవితంలోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన వెలుగును ప్రసాదిస్తారని పేర్కొన్నారు. వేల సంవత్సరాలుగా భారతదేశంలో కొనసాగుతున్న గురు శిష్య సంప్రదాయానికి ఈరోజు ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. అనేక మంది సన్యాసులు, యోగులు ఈ రోజున కొత్త దీక్షలు, జపాలు, సాధనలు ప్రారంభిస్తారని తెలిపారు. గురువే బ్రహ్మ, గురువే విష్ణువు, గురువే మహేశ్వరుడు, గురువే పరబ్రహ్మ స్వరూపుడన్నారు. గురువులకు పాదపూజ చేయడం, తోచిన దక్షిణ, వస్త్రాలు, పండ్లు, పుస్తకాలు సమర్పించడం ఆనవాయితీ అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు జీవితానికి అర్థాన్ని నేర్పుతారని అన్నారు. జ్ఞానం, వినయం, సంస్కారం, ధర్మం విలువలను గుర్తు చేసే పవిత్ర పర్వదినం అని వివరించారు. అంతకుముందు మల్లారంలోని దత్త ఆశ్రమాన్ని దర్శించుకున్నారు.

# జాతీయ రహదారులపై ఆక్రమణలను వెంటనే తొలగించాలి

**పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి**

**జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశాలు**

**నాగర్ కర్నూల్ జులై 28 (నినాదం)**



జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గత సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ప్రతి అంశం పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో సూచించిన పనులు ఏ మేరకు పూర్తయ్యాయో వివరాలు తీసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా ఐ డి ఓ సి లోని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ రహదారులపై ఆక్రమణలు, అధిక వేగం, ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వంటి కారణాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొంటూ, వాటి నివారణకు దీర్ఘకాలిక కార్యాచరణతో పాటు తక్షణ చర్యలు కూడా చేపట్టాలని, జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కల్వకుర్తి ప్రాంతం గుండా రెండు జాతీయ రహదారులు వెళ్తున్నందున ఆ ప్రాంతంలో రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారుల వెంట అక్రమంగా నిర్మించిన దాబాలు, దుకాణాలు, ఇతర శాశ్వత, తాత్కాలిక నిర్మాణాలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. అలాంటి ఆక్రమణలపై ఎలాంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే తొలగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా దిశా నిర్దేశక బోర్డులు, హెచ్చరిక సూచికలు, ప్రతిబింబించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదకర జంక్షన్ల వద్ద బ్లింకర్ లైట్లు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేసే చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల అధికారులు గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు తాండ్ర గేట్, తిప్పారెడ్డిపల్లి గేట్, తాండ్ర–కొండారెడ్డిపల్లి మార్గాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, వేగ నియంత్రణ సూచికలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఇదే తరహా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి సమీప రహదారిపై ఉన్న ఆక్రమణలను విజయవంతంగా తొలగించినందుకు మున్సిపల్ కమిషనర్‌ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇదే విధంగా జిల్లా వ్యాప్తంగా రహదారులను ఆక్రమించిన అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు, వాహనదారులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలని సూచించారు. అచ్చంపేటలో ప్రతి శనివారం నిర్వహించే వారాంతపు సంత వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో, దీనికి శాశ్వత పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలపై కలెక్టర్ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ స్థలంలో నూతన మార్కెట్ ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని కమిషనర్ వివరించగా, దీనిపై అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కల్వకుర్తి జాతీయ రహదారి బైపాస్‌పై తగినంత వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాత్రివేళల్లో వెలుతురు లేక ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఈ పనులను ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అని ఆర్టీవోను ప్రశ్నించిన కలెక్టర్, అన్ని పాఠశాల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిరంతరం తనిఖీ చేయాలని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు. జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యం అందించేందుకు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి త్వరితగతిన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల్లో అవగాహన కీలకమని పేర్కొన్న కలెక్టర్, విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించాలని అన్నారు. ముఖ్యంగా 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, పోటీలు నిర్వహించాలని, విద్యార్థుల ద్వారా కుటుంబ సభ్యులకు కూడా రోడ్డు భద్రత సందేశం చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. జాతీయ రహదారులపై అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, వేగ నియంత్రణ చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల నుంచి నేరుగా జాతీయ రహదారులపైకి వచ్చే వాహనాలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయని, అందువల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రహదారి దాటే విధానం, ట్రాఫిక్ నియమాలు, రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో చర్చించిన ప్రతి అంశాన్ని సంబంధిత శాఖలు నిర్దిష్ట గడువులో అమలు చేయాలని, రోడ్డు భద్రతను జిల్లాలో అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో పని చేస్తేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంటూ, ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు శాఖ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వలిగొండ, జూలై 29 (నినాదం):** మండలంలోని వేములకొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిడిఎఫ్ నిధుల నుండి మంజూరైన 13లక్షల 50వేల రూపాయల వ్యయంతో ప్రహరి గోడ నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, విద్యార్థుల భవిష్యత్తుకు మరింత బలమైన పునాది వేస్తామని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య కేంద్రాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, మండల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అధికారులు, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్

# ప్రక్రియ 85 శాతం పూర్తి

త్వరలో వంద శాతం పూర్తి కానున్న
ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ: కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి




**వనపర్తి ప్రతినిధి, జులై 29 (నినాదం) :** వనపర్తి జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 84.12 శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. బుధవారం ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం ఓటర్లు 2,75,570 కి గాను వంద శాతం ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు అందజేసి ఇప్పటి వరకు 2,31,808 ఎన్యూమరేషన్ ఫారాలను 84.12 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు. రెండు మూడు రోజుల్లో వందశాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ సైతం చేపట్టడం జరుగుతుందన్నారు. ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో 1200 ఓట్ల కన్నా ఎక్కువ ఉన్న పోలింగ్ స్టేషన్లు, 2 కి.మీ.కంటే ఎక్కువ దూరం ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి రేషనలైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియకు గడువు 4,5 రోజులు మాత్రమే మిగిలి ఉందని, వేగవంతంగా పూర్తి చేయాలని అదే సమయంలో తప్పులు లేకుండా ఉండేందుకు ఈ.ఆర్.ఓ లు ర్యాండం గా తనిఖీలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆర్డీఓ టి.వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మారుతి సాగర్ జన్మదిన వేడుకలు

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు
నిరంతర పోరాట యోధుడు సాగర్
జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా



**జమ్మికుంట, జులై 29(నినాదం):** తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వం-కు జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం, అక్రిడిటేషన్ల మంజూరు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తెలంగాణ జర్నలిస్టు సమాజానికి అండగా నిలుస్తున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే హెచ్-143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలను బుధవారం వేములవాడ ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, ఆయన జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమ సమయంలో జర్నలిస్టుల గొంతుకగా నిలవడంతో పాటు, రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం కూడా మీడియా ప్రతినిధుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, వృత్తి గౌరవం పెంపు వంటి అంశాల్లో ఆయన పోషిస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, సంఘాన్ని బలోపేతం చేయడంలో, ప్రతి పాత్రికేయుడికి న్యాయం జరిగేలా నిరంతరం ఉద్యమాలు చేపట్టడంలో మారుతి సాగర్ ముందుండి నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. తెలంగాణ జర్నలిస్టు సమాజం కోసం ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పోరాటాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘం బలమని, ఆ ఐక్యతను కాపాడుతూ TUWJ H-143ను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడంలో మారుతి సాగర్ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పాత్రికేయుల హక్కుల కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా కమిటీ, వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు మారుతి సాగర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం జీవిస్తూ జర్నలిస్టు సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.

# మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల హెచ్చరిక..
కలెక్టర్ హరిత సూచన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 29 (నినాదం) :** జిల్లాలో రాబోయే మూడు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. అత్యవసర పరిస్థితి మినహా ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో సగటున 4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని, తిర్యాణి మండలంలో అత్యధికంగా 10 సెంటీమీటర్లు కురవగా, లింగాపూర్, కెరమెరి మండలాల్లోనూ భారీ వర్షాలు నమోదయ్యాయని తెలిపారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల ప్రభావంతో ప్రాణహిత నదిలో వరద ఉద్ధృతి పెరుగుతోందని పేర్కొన్నారు. మొవాడ్ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటితో వట్టివాగు ప్రాజెక్టులో ప్రస్తుతం 4 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోందని, నీటిమట్టం పెరగడంతో రెండు గేట్లు ఎత్తి 2 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరాన్ని బట్టి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోలను నియంత్రిస్తున్నామని చెప్పారు.

**సహాయక బృందాలు సిద్ధం**

ఏ అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు మంచిర్యాల నుంచి ప్రత్యేక పోలీసు బెటాలియన్, బోట్లు, లైఫ్ జాకెట్లతో కూడిన బృందాలు కాగజ్‌నగర్‌కు చేరుకున్నాయని తెలిపారు. ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణులను ముందస్తుగా ఆస్పత్రులకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

**వాగులు, జలపాతాల వద్ద నిషేధం**

లోలెవల్ వంతెనలు, పొంగిపొర్లుతున్న వాగుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేశామని తెలిపారు. జలపాతాలు, పర్యాటక ప్రాంతాల వద్ద రీల్స్, ఫొటోల కోసం వెళ్లొద్దని హెచ్చరించారు. వర్షాలు తగ్గిన తర్వాత కూడా ప్రత్యేక బృందాలతో పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు.

**లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

చిల్లపూర్, బాబాపూర్, గొడవెల్లి, గుండి గ్రామాలతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దని రైతులు, పశువుల కాపరులు, ద్విచక్ర వాహనదారులకు హెచ్చరించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయిస్తామని తెలిపారు.

**ప్రత్యేక కంట్రోల్ రూమ్..**

వర్షాలు, వరదల కారణంగా అత్యవసర పరిస్థితులు ఎదురైతే ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు కలెక్టరేట్‌లో 85008 44365 నంబర్‌తో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్నకు ఘన సన్మానం

ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహిస్తున్న వాకర్స్ అండ్ స్విమ్మర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం



**కరీంనగర్, జులై 29(నినాదం) :** జలవిహార్ వాకర్స్ అండ్ స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్నను బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల గౌతమ్‌నగర్‌లో అసోసియేషన్ నిర్వహించిన కట్టమైసమ్మ ప్రత్యేక పూజలు, వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించినందుకు ఆయనకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉప పోలీసు అధికారి ఎల్లయ్య గౌడ్, లేక్ పోలీసు స్టేషన్ ఉప పరిశీలకుడు రమేష్, కార్పొరేటర్ కొమురయ్య యాదవ్, పూరుమళ్ల శ్రీనివాస్‌లను కూడా సన్మానించారు. ఆకుల నరసన్న మాట్లాడుతూ, కట్టమైసమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వాకింగ్, ఈత వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహిస్తూ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు వాకర్స్ అండ్ స్విమ్మర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. తనపై చూపిన అభిమానానికి అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజలకు ఉపయోగపడే ప్రతి మంచి కార్యక్రమానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.

# వర్షం దెబ్బకు బొగ్గు ఉత్పత్తికి బ్రేక్



**మంచిర్యాల, జూలై 29: (నినాదం):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు శ్రీరాంపూర్ ఏరియా ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి గట్టి దెబ్బ కొట్టాయి. గనుల అడుగుభాగంలో భారీగా వర్షపు నీరు చేరడంతో బొగ్గు, మట్టి తవ్వకాల పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతింటుండగా, బొగ్గు సరఫ రాపై కూడా ప్రభావం పడే పరిస్థితి నెలకొంది. భారీ వర్షాలతో గనుల్లోని వర్కింగ్ ఫేస్‌లు నీటితో నిండిపోవడంతో ఎక్స్‌కవేటర్లు, డంపర్లు, డ్రిల్లింగ్ యంత్రాలు నిలిపివేయాల్సి వచ్చింది. బురదగా మారిన రహదారుల కారణంగా యంత్రాల రాకపోకలు కూడా కష్టసాధ్యంగా మారాయి. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రమాదకర ప్రాంతాల్లో పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. వర్షపు నీటిని బయటకు పంపేందుకు అధిక సామర్థ్యం గల పంపులను వినియోగిస్తూ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. వాతావరణం అనుకూలించిన వెంటనే ఉత్పత్తిని పునరుద్ధరించి, కోల్పోయిన ఉత్పత్తిని అదనపు షిఫ్టుల ద్వారా భర్తీ చేయాలని సింగరేణి యాజమాన్యం కార్యాచరణ సిద్ధం చేసింది.

**ఉత్పత్తి లక్ష్యాలకు పరీక్షా సమయం..**

వర్షాల కారణంగా ఒకవైపు తవ్వకాలు నిలిచిపోగా, మరోవైపు బొగ్గు రవాణాపైనా ప్రభావం పడుతోంది. గనుల నుంచి బొగ్గును నిల్వ కేంద్రాలకు తరలించడంలో జాప్యం ఏర్పడుతోంది. వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగితే నెలవారీ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సవాలుగా మారే అవకాశం ఉందని గని వర్గాలు భావిస్తున్నాయి.

**ముందు భద్రత.. తర్వాత ఉత్పత్తి...**

భారీ వర్షాల నేపథ్యంలో కార్మికుల భద్రతకు సింగరేణి యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తోంది. నీటితో నిండిన ప్రాంతాల్లో పనులను పూర్తిగా నిలిపివేసి, పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తోంది. గనుల్లోని నీటిని తొలగించిన తర్వాత మాత్రమే యంత్రాలను తిరిగి రంగంలోకి దించనున్నారు.

# ప్రతిక్షణం.. ప్రజాసేవలో ప్రశాంత్ కుమార్

వర్షాబావ పరిస్థితుల నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్
కౌన్సిలర్లతో కలిసి కల్వర్టుల, డ్రైనేజీల పరిశీలన
లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్




**జమ్మికుంట, జూలై 29 (నినాదం) :** ప్రతిక్షణం ప్రజాసేవలో జోరు వానను సైతం లెక్కచేయకుండా లోతట్టు ప్రాంతాలతో పాటు డ్రైనేజీలను పరిశీలిస్తూ మున్సిపల్ కౌన్సిలర్ల సమన్వయంతో ముందుకు వెళ్తున్నారు చైర్మన్ ప్రశాంత్ కుమార్.గత 24 గంటలుగా జమ్మికుంట పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డ్ కాలనీ అంబేద్కర్ కాలనీ కొత్తపల్లిలో కాలువలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రత్యేక పర్యవేక్షణలో జెసిబి సహాయంతో వాటిని తొలగించారు. 30 వార్డులలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎప్పటికప్పుడు అధికారులు స్థానిక కౌన్సిలర్లు అందుబాటులో ఉండాలని చైర్మన్ ప్రశాంత్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని




లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు సురక్షితమైన ప్రదేశాలకు తరలి వెళ్లాలని సూచించారు. స్థానికంగా ఉన్న కౌన్సిలర్లు ఎప్పటికప్పుడు ప్రజల వద్ద నుండి సమాచారాన్ని సేకరిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రత్యక్షంగా పరోక్షంగా తాను అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న నేరుగా తనకు ఫోన్ చేసి తెలియజేయాలని వెంటనే స్పందించి తక్షణ చర్యలు అందజేస్తానని తెలిపారు.

# కొండగట్టు అంజన్న మహిమ అపారం

మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్



**మల్యాల ,జులై 29( నినాదం):** కొండగట్టు ఆంజనేయ స్వామి మహిమ అపరమని ప్రతి సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షిణ పాల్గొంటారని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం గురు వ్యాసా పౌర్ణమి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు లో మంత్రులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్. గిరి ప్రదక్షిణల పాల్గొన్న అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని వారు కోరారు అంతేకాకుండా గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతి ఉందని రాబోయే రోజుల్లో గిరిప్రదక్షిణ కు తరలివచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని సందర్భంగా మంత్రులు తెలిపారు. పకృతి అనుకూలించి రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రతి ఇంట ఆనందం వెల్లి విరియలని స్వామి వారిని కోరారు.

# కీలక విషయాన్ని వెల్లడిస్తూ మురో బాంబ్ పేల్చిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి బ్యూరో, జూలై 29 (నినాదం ):** ఆనాడు రాహుల్ గాంధీకి మాట ఇచ్చాను కాబట్టే ఈ ముడు న్నరేళ్ళ మా పార్టీ ప్రభుత్వ, రాజకీయ వ్యవహారాల గురించి మాట్లాడలేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసి డెంట్ జగ్గారెడ్డి అన్నారు. నేనేదైనా మాట్లాడాలి అనుకుంటే ఢిల్లీ ట్రైన్ ఎక్కి రాహుల్ గాంధీతో మాట్లాడిన తర్వాతే బయటికి వచ్చి మాట్లాడుతా మనసులో ఒకటి పెట్టుకుని బయట మరొకటి మాట్లాడే వ్యక్తి జగ్గారెడ్డి కాదని, మూడున్నరేళ్ల క్రితం మా పార్టీలో లోపాలు ఉంటే బయట మాట్లాడానన్నారు. కార్యకర్తల వ్యవహారం, పార్టీ అంశాలపై అంతర్గతంగా, బహిరంగంగాను చర్చించానని, ఈ మధ్య పిఎసి మీటింగ్ లో అంతర్గతంగా మాట్లాడే విషయాలు కూడా బయటికి వస్తున్నాయని సమావేశానికి పోవడమే మానేశానన్నారు. మీటింగ్ కి వెళ్లి ఉంటే పార్టీలో జరుగుతున్న వ్యవహారాలును ఏఐసీసీ ఇంచార్జి, సీఎం దృష్టికి తీసుకెళ్లేవాన్ని అని మళ్ళీ నేను మాట్లాడిన అంశాలు బయటకి వచ్చేవి.. అందుకే పోలేదన్నారు. ఈ మూడున్నర ఏళ్లుగా ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ, ప్రభుత్వ వ్యవహారాలను ఎక్కడ బహిరంగంగా, అంతర్గతంగా చర్చించలేదని, ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ 40 మంది కాంగ్రెస్ నేతలను ఢిల్లీకి పిలిచారు.. అందులో నాకు ఆహ్వానం అందిందని, ఆ సమావేశంలో రాహుల్ గాంధీతో 15 నిమిషాలు మాట్లాడానన్నారు. నేను సంగారెడ్డి రాం నగర్ లోని రాం మందిర్ నుంచి విద్యార్థి నేతగా నా రాజకీయ ప్రయాణం మొదలయి...నేడు ఢిల్లీలో మీ నివాసానికి వచ్చి మీ ముందు కూర్చునే వరకు సాగిందని చెప్పుకొచ్చారు. మీ ముందు ఒక రోజు ఇలా కూర్చొని మాట్లాడాలని అనుకున్నా.. ఇప్పుడు మాట్లాడుతున్నా నేను అనుకున్నది సాధించాను అని చెప్పానన్నారు. ఏ పార్టీ నుంచి ప్రధాన మంత్రి ఉన్నా అధికారంలో ఉన్నన్ని రోజులే గుర్తుపెట్టుకుంటారని చెప్పా, పదవులతో పని లేకుండా గుర్తు పెట్టుకునే వారిలో మీ కుటుంబమే ఉంటుందని చెప్పానని, కానీ రాహుల్ గాంధీ కుటుంబాన్ని దేశ ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకుంటారని కూడా చెప్పానని, రాహుల్ గాంధీ నన్ను పక్కకి పిలిచి ఓ మాట చెబుతాను వింటావా అని అడిగారని ఆయన గుర్తు చేశారు.మీకు ఎవరిపై అయిన కోపం ఉంటే మీడియా ముందు మాట్లాడకండి...ఢిల్లీకి వచ్చి నాతో మాట్లాడండి అన్నారని తెలిపారు. ఆనాడు రాహుల్ గాంధీకి మాట ఇచ్చాను కాబట్టే ఈ ముడున్నరేళ్ళ మా పార్టీ ప్రభుత్వ, రాజకీయ వ్యవహారాల గురించి మాట్లాడలేదని, నేనేదైనా మాట్లాడాలి అనుకుంటే ఢిల్లీ ట్రైన్ ఎక్కి రాహుల్ గాంధీతో మాట్లాడిన తర్వాతే బయటికి వచ్చి మాట్లాడుతానన్నారు. రాజకీయంగా నాకు మనసులో ఓ కోరిక ఉంది, నాకు ఓ పొలిటికల్ డిజైన్ ఉంది...అది నవంబర్ లో చెబుతానని చెప్పుకొచ్చారు. ఈ మూడు నెలల కాలంలో రాజకీయంగా నాకు ఓ క్లారిటీ వస్తుందిని, నాకు ఫ్యామిలీ కంటే పబ్లిక్, పాలిటిక్సే ముఖ్యం, నేను 24 గంటలపాటు పబ్లిక్, పాలిటిక్స్ గురించే ఆలోచిస్తానానారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం కింద చేపట్టిన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం





**వనపర్తి ప్రతినిధి, జూలై 29 (నినాదం) :** విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పీఎం శ్రీ పథకం కింద చేపట్టిన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల, సైన్స్ ల్యాబ్ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ప్రతి దశలో నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తయ్యే వరకు ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ నాణ్యతతో కూడిన నిర్మాణాలను అందించాలని ఆదేశించారు.నిర్మాణాలకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేసి సైన్స్ ల్యాబ్, అదనపు తరగతి గదులను త్వరలోనే విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.జెడ్పి సీఈవో యాదయ్య, ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# గండిపేటలో తాగునీటి నాణ్యత పరిశీలన

సురక్షితంగా 0.2 పి పి ఎం నమోదు: క్లోరినేషన్‌పై అధికారుల సంతృప్తి



**రాజేంద్రనగర్, జులై 29 (నినాదం):** నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మేనేజర్ రామకృష్ణారెడ్డి, తమ సిబ్బందితో కలిసి బుధవారం ఉదయాన్నే పలు ప్రాంతాల్లో వర్షాపాతం ప్రభావంపై నిశిత తనిఖీలు చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా వర్షపు నీరు నిలిచిపోయిన ప్రాంతాలను పరిశీలించడంతో పాటు, ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను స్వయంగా పరీక్షించారు. గండిపేట పరిసర ప్రాంతాల్లోని పలు ఇళ్లను సందర్శించి అధికారులు స్వయంగా నీటి నమూనాలు సేకరించారు. ఈ పరీక్షల్లో నీటిలో ఉండాల్సిన 'రెసిడ్యువల్ క్లోరిన్' మోతాదు పూర్తి సురక్షితమైన 0.2 పి పి ఎంగా నమోదైనట్లు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా మేనేజర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... వర్షాకాలంలో కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా వాటర్ బోర్డు నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.

# దత్తాత్రేయ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

డీసీసీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జులై 29 (నినాదం) :** దత్తాత్రేయ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం గురు పూర్ణిమ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని శంకర్ గంజ్ ప్రాంతంలో కొలువుదీరిన దత్తాత్రేయ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగిస్తూ జీవితానికి సరైన దిశను చూపే గురువుల పాత్ర అమూల్యమైనదని అన్నారు. గురువులు అందించే జ్ఞానం, విలువలు, క్రమశిక్షణ, సేవాభావం వ్యక్తి వికాసానికే కాకుండా సమాజ నిర్మాణానికి, దేశ ప్రగతికి బలమైన పునాదులుగా ఉంటాయని గుర్తు చేశారు.మనకు మార్గదర్శనం చేసిన గురువులను స్మరించుకుంటూ వారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితం జ్ఞానం, మానవత్వం, సద్గుణాలతో వెలుగొందాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, కౌన్సిలర్ ధనలక్ష్మి, యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, పాండు, రమేష్, రాఘవేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల బిల్లుతో సమస్య సమిసిపోయేనా?

సంపాదకీయం

పిల్లికి చెలగాటం...ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుగా మన పరీక్షల విధానం మారింది. ఇటీవల నీట్ ప్రవేశ పరీక్షల లీక్‌తో మన పరీక్షల విధానం ఎంత డొల్లగా ఉందో తేలిపోయింది. డబ్బులకు కక్కుర్తి పడే లెక్చరర్లు ఉండడం దౌర్భాగ్యం. విద్యార్థులు ఏమైతేనేమీ మనకు కాసులు రాలుతున్నాయని పేపర్లను లీక్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలి నీట్ పేపర్ లీక్‌తో కాక్రోచ్ పార్టీ ఉద్యమించడం, అంతే స్పీడ్‌గా ఇప్పుడు పార్లమెంటులో పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చ సాగుతోంది. ఈ చర్చలో గమనించిన విషయమేమిటంటే విపక్షాలకు కూడా పకడ్బందీ విధానం ఎలా అమలు చేయాలన్న దానిపై అవగాహన లేదని తేలిపోయింది. చర్చలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, గగోయ్, అఖిలేశ్ యాదవ్‌లు విమర్శలు చేశారే తప్ప పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అసవరమైన సూచనలు చేయలేక పోయారు. కాక్రచ్ ఉద్యమాన్ని ముందుకేసుకుని ప్రభుత్వాన్ని తూర్పారాబట్టడం మాత్రమే చేస్తున్నారు. పరీక్షలను ఎలా పకడ్బందీగా ఎలా నిర్వహించాలో నిర్మాణాత్మక సూచనలు చేయలేదు. ప్రభుత్వం కూడా ఎంతసేపు శిక్షలపైనే దృష్టి పెట్టింది తప్ప, పరీక్షలను పక్కాగా నిర్వహించడం ఎలా అన్నదానిపై దృష్టి సారించడం లేదు. నిజంగానే ఆదరాబాదరాగా తెచ్చిన ఈ బిల్లులో కఠిన శిక్షలతో పాటు, పరీక్షలను సంస్కరించే విధంగా నిబంధనలు పొందుపర్చాలి. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే మంత్రి రాజీనామాతోనే భ్రష్టుపట్టిన మన దేశ విద్యా వ్యవస్థ మారిపోదు. పరీక్ష పేపర్ లీకేజీలు, అవకతవకలు, అవినీతి వంటి సమస్యలు తొలగిపోవాటంలే పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ఎందుకంటే పేపర్ లీకేజీలకు మంలం డబ్బుల మాయగా ఉంది. ఈజీగా డబ్బు సంపాదించే క్రమంలో ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు. మెడికల్ కాలేజీల ప్రవేశానికి లక్షల మంది రాసే పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చట్టబద్దతను సమీక్షించాలి. వాస్తవానికి ఎన్టీఏ అనేది ఒక అకడమిక్ బాడీ కూడా కాదని ఎంతమందికి తెలుసు. ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పాటైన సంస్థ అంతకన్నా కాదు. కేవలం కేంద్ర ప్రభుత్వ నియామక సంస్థ మాత్రమే అని ఇక్కడ గుర్తించాలి. దానికంటూ స్వతంత్రత, స్వయంప్రతిపత్తి ఏమీ లేవు. అలాంటి సంస్థకు దేశంలోని నీట్‌తో సహా అనేక ప్రవేశ పరీక్షలను, పోటీ పరీక్షలను నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ఈ కారణంగా దేశ విద్యారంగాన్నంతా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి తెచ్చుకునే అధికారాల కేంద్రీకరణ విధానం. అందువల్లనే పరీక్షలలో అక్రమాలు, అవకతవకలు, అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయి. నీట్ కోచింగ్ సెంటర్స్‌ను నిర్వహిస్తున్న వారే నీట్ పేపర్ సెట్టర్స్‌గా అవతారమెత్తారంటే ఎన్టీఏ కేంద్రంగా కోచింగ్ మాఫియా ఏ స్థాయిలో బలంగా వేళ్లూనుకుందో చెప్పవచ్చు. ఈ విధమైన వేల కోట్ల రూపాయల అవినీతి వ్యాపారం సాగుతుఓంది. అధికారుల అండదండలు లేకుండా ఇది జరు9గుతందని అనుకోవడానికి లేదు. అందువల్ల ఈ ఎన్‌టిఎ స్థానంలో ప్రస్తుతం బిల్లు ఏ ర కంగా ఉంటుందో తెలియదు. పార్లమెంటులో చర్చ సాగుతున్నా సీరియస్‌నెస్ కానరావడం లేదు. బిల్లులో కేంద్రాన్ని విమర్శించడం తప్ప నిర్మాణాత్మక సూచనలు చేయడంలో విపక్ష పార్టీలు విఫలం అయ్యాయి. కావున ఎన్టీఏ ఉనికిని, దాని చుట్టూ బలంగా అల్లుకొని ఉన్న అవినీతి చట్రాన్ని బ్రద్దలు కొట్టాలి. లేదంటే కంటితుడుపు చర్యగా పేపర్ లీకేజీలో దళారి పాత్ర పోషించిన కొద్దిమంది నేరస్తులను బలి ఇవ్వడం, ఎన్టీఏలోని కొద్దిమంది అధికారులను తొలగించడం వంటి కసరత్తుగా మిగిలి పోతుంది. ఇంత ఆగ్రహం, ఆందోళన చెలరేగిన నేపథ్యంలో అసమర్థ ఎన్టీఏను రద్దుచేసి, తిరిగి రాష్ట్రాల స్థాయిలోనే మెడికల్ అడ్మిషన్స్‌కు ప్రవేశ పరీక్ష నిర్వహించాలనే డిమాండ్ ను కూడా పునఃపరిశీలించడం అవసరం. ఉమ్మడి జాబితాలోని విద్యపై రాష్ట్రాల హక్కులను హరిస్తున్న, రాజ్యాంగ ఫెడరల్ సూత్రాలను కాలరాస్తున్న విద్యా కేంద్రీకరణ విధానానికి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. పేపర్ లీకేజి సమస్య అనేది నేడు కొత్తగా తలెత్తినది కాదు. గతంలో కూడా మెడికల్, ఇంజినీరింగ్, వంటి కోర్సులకు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలోనూ అక్రమాలు, అవకతవకలు, లీకేజీలు చోటుచేసుకున్నాయి. చదువులంటే మెడికల్, ఇంజినీరింగ్, కంప్యూటర్, బిజినెస్ మేనేజ్‌మెంట్, సరికొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ కోర్సులు అన్న భావన బలపడి పోయింది. జేఈఈ, నీట్ పరీక్షలలో మంచి ర్యాంకులు పొందడమే మహా యజ్ఞమైంది. మిగతావన్నీ కొరగానివిగా, అర్భకుల చదువులుగా భావించే అపోహ బలపడ్డాయి. ఇదే అదనుగా కోచింగ్ సెంటర్లు పుట్టుకు వచ్చాయి. కోటల్లో వ్యాపారాలు సాగుతున్నాయి. ప్రభుత్వాలు విద్యను ఒక వ్యాపార సరుకుగా మార్చేశాయి.

# ఉద్యమాన్ని అణచివేయడమా.. యువత భవిష్యత్తును కాపాడడమా?

## పేపర్ లీక్‌లపై ప్రశ్నించిన విద్యార్థులే లక్ష్యమా?

### కేసులు, దుష్ప్రచారం, వ్యక్తిత్వ హననం ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటికలే!



దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన ఘటనగా నిలిచింది. ఒక పరీక్షలో జరిగిన అవకతవక కేవలం పరీక్షా నిర్వహణలో వైఫల్యం మాత్రమే కాదు; అది యువతలో ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే పరిణామం కూడా. అందుకే విద్యార్థులు, యువజన సంఘాలు, పౌర సమాజ సంస్థలు దేశవ్యాప్తంగా ఆందోళనలకు దిగాయి. వారి ప్రధాన డిమాండ్ ఒక్కటే – పారదర్శక దర్యాప్తు జరగాలి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థను బలోపేతం చేయాలి.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదు. ప్రభుత్వాన్ని నిలదీయడం రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ ఆందోళనల అనంతరం నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉద్యమకారులపై పెద్ద ఎత్తున కేసులు నమోదు కావడం, వారిని దీర్ఘకాలిక న్యాయపరమైన చిక్కుల్లోకి నెట్టడం, భవిష్యత్తులో ఉద్యోగాలు, ఉన్నత విద్య, ప్రభుత్వ సేవల అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే పరిస్థితులు ఏర్పడితే అది తీవ్ర ఆందోళనకు గురిచేసే అంశమే. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం ఒక విషయం; కానీ శాంతియుతంగా నిరసన తెలిపిన ప్రతి ఒక్కరినీ అనుమానితులుగా లేదా నేరస్తులుగా చిత్రీకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.

ఇటీవలి కాలంలో మరో ప్రమాదకర ధోరణి వెలుగులోకి వచ్చింది. ఉద్యమాల్లో పాల్గొన్న యువతుల ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ వారి దుస్తులు, వ్యక్తిగత జీవితం, జీవనశైలి, ప్రవర్తనపై వ్యాఖ్యలు చేయడం, వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా ప్రచారం చేయడం జరుగుతోంది. ప్రజాస్వామ్యంలో అభిప్రాయాన్ని వ్యతిరేకించవచ్చు; కానీ వ్యక్తిత్వ హననం చేయడం, మహిళల గౌరవాన్ని దెబ్బతీయడం, వారి వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకోవడం ఏ నాగరిక సమాజమూ సమర్థించదు.

అంతేకాదు, "విదేశీ నిధులు వచ్చాయి", "దేశ వ్యతిరేక శక్తులు వెనుక ఉన్నాయి", "కుట్ర జరుగుతోంది" వంటి తీవ్రమైన ఆరోపణలు కూడా సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. ఇలాంటి ఆరోపణలకు సంబంధించి సంబంధిత దర్యాప్తు సంస్థలు లేదా న్యాయస్థానాల ద్వారా నిర్ధారిత ఆధారాలు లేకపోతే వాటిని వాస్తవాలుగా ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమే. అలాంటి ప్రచారం వల్ల వ్యక్తుల ప్రతిష్ఠ దెబ్బతినడమే కాకుండా, అసలు సమస్య అయిన పరీక్షా వ్యవస్థలోని లోపాలపై జరగాల్సిన చర్చ కూడా పక్కదారి పడే ప్రమాదం ఉంది.

ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో విద్యార్థులపై, ఉద్యమకారులపై దుష్ప్రచారం చేస్తున్న ఖాతాలు, సంస్థలు, సమూహాలపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్య వర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. నిరాధార ఆరోపణలు చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, ద్వేషపూరిత ప్రచారం నిర్వహించే వారిని గుర్తించి చట్టప్రకారం విచారణ జరిపించాలని, అవసరమైతే సంబంధిత చట్టాల ప్రకారం స్వయంగా (సుమోటోగా) కేసులు నమోదు చేయాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. సామాజిక మాధ్యమాలు స్వేచ్ఛాయుత వేదికలే అయినప్పటికీ, అవి అపవాదులు, బెదిరింపులు లేదా లక్ష్యంగా చేసుకున్న వేధింపులకు వేదికలు కావొద్దనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.

ఇదే సమయంలో, ఈ దుష్ప్రచారంలో అధికార పార్టీకి అనుబంధంగా భావించే కొందరు వ్యక్తులు లేదా వేదికలు పాల్గొంటున్నారనే ఆరోపణలు, విమర్శలు కూడా ప్రతిపక్షాలు మరియు వివిధ సామాజిక వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి. కొందరు ఈ ప్రచారానికి ప్రభుత్వ ప్రోత్సాహం లేదా పరోక్ష మద్దతు ఉందని కూడా ఆరోపిస్తున్నారు. అయితే ఇటువంటి ఆరోపణలు రాజకీయంగా తీవ్ర ప్రాధాన్యం కలిగినవి. అవి వాస్తవమా కాదా అన్నది సంబంధిత ఆధారాలు, స్వతంత్ర దర్యాప్తు మరియు చట్టబద్ధ ప్రక్రియల ద్వారానే నిర్ధారించాల్సిన విషయం. కాబట్టి ఇటువంటి ఆరోపణలపై కూడా పారదర్శకంగా స్పందించడం, అవసరమైతే స్వతంత్ర విచారణ జరపడం ద్వారా మాత్రమే ప్రజలలోని అనుమానాలను నివృత్తి చేయడం సాధ్యమవుతుంది.

ఈ వివాదంలో అసలు ప్రశ్న మాత్రం ఒక్కటే. ప్రభుత్వం దృష్టి ప్రశ్నాపత్రాలు ఎలా లీక్ అయ్యాయి? బాధ్యులు ఎవరు? భవిష్యత్తులో మళ్లీ జరగకుండా ఏ సంస్కరణలు తీసుకురావాలి? అనే అంశాలపైనా? లేక ఉద్యమంలో పాల్గొన్న వారినే ప్రధాన లక్ష్యంగా చేసుకోవడంపైనా? ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలన అంటే సమస్య మూలాలను పరిష్కరించడం. సమస్యను లేవనెత్తిన వారిని శత్రువులుగా చూడడం కాదు. యువత ఒక పరీక్ష కోసం సంవత్సరాల తరబడి శ్రమిస్తుంది. కుటుంబాలు తమ ఆర్థిక స్తోమతకు మించి ఖర్చు చేసి వారిని చదివిస్తాయి. అలాంటి సమయంలో పరీక్షల విశ్వసనీయత దెబ్బతింటే వారి ఆవేదన సహజం. ఆ ఆవేదనను వినడం, వారి నమ్మకాన్ని పునరుద్ధరించడం, పరీక్షా వ్యవస్థను పారదర్శకంగా మార్చడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత.

ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజం. కానీ విమర్శలకు బదులుగా కేసులు, ప్రశ్నలకు బదులుగా దుష్ప్రచారం, వాస్తవాలకు బదులుగా వ్యక్తిత్వ హననం జరిగితే అది సమాజానికే ప్రమాదకరం. ప్రభుత్వాలు మారవచ్చు, రాజకీయ పార్టీలు మారవచ్చు; కానీ విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంటుంది. అందుకే పరీక్షల విశ్వసనీయతను కాపాడడం, నిరసన తెలిపే రాజ్యాంగబద్ధ హక్కును గౌరవించడం, చట్టాన్ని నిష్పాక్షికంగా అమలు చేయడం, నిరాధార దుష్ప్రచారాన్ని అరికట్టడం – ఇవే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే మార్గాలు. ఉద్యమాలను అణచివేయడం కాదు, వాటికి కారణమైన సమస్యలను పరిష్కరించడమే ఏ ప్రభుత్వానికైనా నిజమైన పరీక్ష.

అంతర్మథనం

వార్త వెనుక వాస్తవం...

(కొనసాగింపు)



✍ బిజిగిరి శ్రీనివాస్
సంపాదకులు – నినాదం

## జీవ వైవిధ్యంలో పులుల పాత్ర కీలకం

### అంతర్జాతీయ పులుల దినోత్సవ శుభాకాంలు తెలిపిన పవన్

అమరావతి : జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవుల పరిరక్షణలో భాగస్వాములైన ప్రకృతి ప్రేమికులందరికీ అంతర్జాతీయ పులుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పులుల సంరక్షణలో దేశానికే ఆదర్శంగా ఏపీని నిలిపామని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. తూర్పు కనుమల్లో పులుల పునరుజ్జీవం వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. నల్లమలలో పులి గర్జన శాశ్వతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పులి కేవలం మన జాతీయ జంతువు మాత్రమే కాదని, మన దేశ అటవీ సంపదకు, జీవ వైవిధ్యానికి, పర్యావరణ సమతుల్యతకు ప్రతీక అని ఉద్ఘాటించారు. ప్రపంచ పులుల దినోత్సవం 2010లో పులుల సంరక్షణ కోసం అంతర్జాతీయ సమాజం తీసుకున్న సంకల్పాన్ని మనకు గుర్తు చేస్తుందని తెలిపారు. అదే సమయంలో పులుల పరిరక్షణలో మన దేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన తీరును గుర్తు చేస్తుందని అన్నారు. 'ప్రాజెక్ట్ టైగర' వంటి దూరదృష్టితో కూడిన కార్యక్రమాల ఫలితంగా నేడు ప్రపంచంలోని పులుల్లో దాదాపు 75 శాతం మన దేశంలో నివసిస్తున్నాయని చెప్పుకొచ్చారు.

# రిజర్వేషన్ హఠావో : ఒక ప్రతిఘాతుక రాజకీయ కుట్ర

**న్యాయమైన పోరాటాలు చరిత్రను ముందుకు నడిపిస్తే, ప్రతిఘాతుక ఆందోళనలు చరిత్రను వెనక్కి లాగేందుకు ప్రయత్నిస్తాయి. ఈ రెండు శక్తులూ ఒకదానికొకటి ఎదురెదురుగా నిలిచిన సందర్భాలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. ఆధిపత్యాన్ని ప్రశ్నించే ప్రతి ఉద్యమానికి ప్రతిగా, ప్రజల దృష్టిని మరల్చే మరో డిమాండ్ ముందుకు వస్తుంది. అధికారాన్ని కాపాడుకునేందుకు అణచివేత, అబద్ధాలు, దుష్ప్రచారం కలసి పన్నే రాజకీయ కుట్ర ఈ కౌంటర్ రెవెల్యూషన్.**




భారతదేశ చరిత్రలో ఇలాంటి ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో, దానికి వ్యతిరేకంగా "సమైక్య ఆంధ్రప్రదేశ్" అనే వాదనను ముందుకు తెచ్చారు. దశాబ్దాల న్యాయమైన పోరాటాన్ని అణచివేసేందుకు సమైక్యవాదాన్ని ఎక్కుపెట్టింది అధిపత్యవర్గాలే. ఆదివాసీలకు అండగా నిలిచిన మావోయిస్టు ఉద్యమాన్ని అణచివేసేందుకు, సాల్వాజుడుం పేరుతో ఆదివాసీలనే ఆదివాసీలకు ఎదురు నిలిపింది ప్రభుత్వం. మన వేలుతో మనకంటినే పొడిచే ఈ కుట్రకు బలైంది ఆదివాసీలే. ప్రజల మధ్య వైరుధ్యాలను పెంచేందుకు, పాలకపక్షం ఇలాంటి ప్రతిఘాతుక ఆందోళనలను అస్త్రంగా ప్రయోగిస్తుంది.

మండల్ కమిషన్ ఉద్యమం ఈ ప్రతిఘాతుక రాజకీయాలకు ఒకనొక చారిత్రక ఉదాహరణ. 1990లో వి.పి. సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తున్నట్లు ప్రకటించగానే దేశవ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. "ప్రతిభ ప్రమాదంలో పడింది", "రిజర్వేషన్లు దేశాన్ని నాశనం చేస్తాయి" అనే వాదనలు ముందుకు వచ్చాయి. కానీ మూడు దశాబ్దాల తర్వాత వెనక్కి తిరిగి చూస్తే, మండల్ కమిషన్ వేసిన ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. OBCలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడంతో పాటు, అధికార నిర్మాణాల్లోకి కొత్త శక్తులు ప్రవేశించాయి.

ఇప్పుడు మరోసారి రిజర్వేషన్ వ్యతిరేక వాదనను ముందుకు తెస్తున్నారు. సామాజిక న్యాయం, విద్యా సంస్కరణలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటాలు వెల్లువెత్తుతున్న ఈ కాలంలో, రిజర్వేషన్ వ్యతిరేక వాదన ముందుకురావడం యాదృచ్ఛికం కాదు. దీని వెనక కుట్రను అర్థం చేసుకోవాలి.

భారతదేశంలో వేల సంవత్సరాలుగా సంపద, విద్య, అధికారం, గౌరవం, భూమి వంటి సమస్త వనరులు ఆధిపత్యవర్గాల ఆధీనంలోనే ఉన్నాయి. ఒక వర్గం అక్షరాన్ని బంధించింది. మరో వర్గం భూమిని నియంత్రించింది. ఇంకొక వర్గం పాలనా వ్యవస్థను ఆక్రమించింది. మరోవైపు శ్రామిక కులాలకు విద్యను దూరంచేశారు. ఆలయాల్లోకి ప్రవేశాన్ని నిరాకరించారు. భూమిపై హక్కు లేకుండా చేశారు. తమ చెమట, నెత్తురుతో సమాజానికి రక్తమాంసాలద్దిన శ్రమజీవుల పట్ల అంటరానితనాన్ని అమలు చేశారు.

ఈ వాస్తవాన్ని గుర్తించ నిరాకరించేవారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి. వందల ఏళ్లుగా అనుభవిస్తున్న సంపద, భూమి, అధికారాన్ని సమాజంలోని అన్నివర్గాలు సమంగా పంచేందుకు సిద్ధంగా ఉన్నారా? మీరు మాట్లాడే సమానత్వం నేతిబీరలో నేతిలాంటిది కాకపోతే, ప్రభుత్వ ఉద్యోగాల దగ్గరే ఎందుకు ఆగిపోతున్నారు? సమానత్వం పేరుతో రిజర్వేషన్లను మాత్రమే ప్రశ్నించి, వందల ఏళ్లుగా అనుభవిస్తున్న సంపదను, అధికారాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు?

"ఇప్పుడు కులం ఎక్కడుంది?" అని అడిగేవారు, ఎందుకు ఇప్పటికీ అంటరానితనం కొనసాగుతోందో సమాధానం చెప్పాలి. కులాంతర వివాహాలు చేసుకుంటే పరువు హత్యలు, సామాజిక బహిష్కరణలు ఎందుకు జరుగుతున్నాయి? చేతులతో మలమూత్రాలను ఎత్తిపోసే అమానవీయ వృత్తుల్లో ఇప్పటికీ దళితులే ఎందుకు కనిపిస్తున్నారు? డ్రైనేజీల్లోకి దిగి ప్రాణాలు కోల్పోతున్న కార్మికుల్లో బ్రాహ్మణులు ఎందుకు కనిపించడం లేదు? భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించినా, ఆలయాల్లో ఇప్పటికీ పూజారులుగా బ్రాహ్మణులే ఎందుకు కనిపిస్తున్నారు? ఇంకా బ్రాహ్మణులకు మాత్రమే ఇళ్లు అద్దెకు ఇవ్వబడును అనే బోర్డులు ఎందుకు కనిపిస్తున్నాయి? వేల ఏళ్లుగా అమలవుతున్న ఈ వివక్షకు సమాధానం చెప్పకుండా "రిజర్వేషన్లు రద్దు చేయాలి" అనడం అర్ధరహితం.

సమాజ నిర్మాణంలో శ్రమజీవులదే కీలక పాత్ర. వ్యవసాయం నుంచి నిర్మాణ రంగం వరకు, పారిశుధ్యం నుంచి చేతివృత్తుల వరకు, ఉత్పత్తి నుంచి సేవల వరకు అన్నిటా అట్టడుగు కులాల శ్రమే కనిపిస్తుంది. కానీ ఆ శ్రమకు తగిన గౌరవం, ఆర్థిక భద్రత, సామాజిక గుర్తింపు వారికి దక్కనే లేదు. అధికారం, జ్ఞానం, ఆస్తిపై నియంత్రణ కలిగిన వర్గాలే నేటికీ సామాజికంగా ఉన్నత స్థానాలను అనుభవిస్తున్నాయి. ఈ చారిత్రక అసమానతలను రూపుమాపకుండా రిజర్వేషన్లను తొలగించాలనడం వెనక, ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న అట్టడుగు సమూహాలను మళ్లీ శతాబ్దాల వెనక్కి నెట్టే కుట్ర దాగిఉందని అర్థం చేసుకోవాలి.

రిజర్వేషన్ల వల్ల తమకు దక్కాల్సిన ఉద్యోగాలు కోల్పోతున్నామనేది అగ్రకులాల వాదన. కానీ ప్రభుత్వ కార్యాలయాలు, విశ్వవిద్యాలయాలు, న్యాయవ్యవస్థ, పరిపాలన సహా అన్ని రంగాల్లో అందరికీ ప్రాతినిధ్యం కల్పించడం కోసం రిజర్వేషన్లు ఏర్పడ్డాయి. రాజకీయ నిర్ణయాధికారంలో అన్ని వర్గాలకు అవకాశం దక్కాలనేదే రిజర్వేషన్ వెనుక ఉన్న అసలు ఉద్దేశం. రిజర్వేషన్లను వ్యతిరేకించడమంటే సామాజిక న్యాయ సూత్రాల ఆధారంగా రూపొందించిన రాజ్యాంగాన్ని బలహీనపరచడమే.

వాస్తవానికి, పాలకులు అమలు చేస్తున్న సామ్రాజ్యవాద అనుకూల నూతన ఆర్థిక విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగం పూర్తిగా ధ్వంసమవుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలను తగ్గించి, విద్య, పారిశ్రామిక రంగాలను ప్రైవేటీకరించి, కాంట్రాక్టు విధానాన్ని ప్రవేశపెట్టడంతో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ అవకాశాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. నిజానికి ఇది ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం పట్టుబట్టాల్సిన సందర్భం. కానీ ఉన్న రిజర్వేషన్లను రద్దు చేయాలనే వాదనను ముందుకు తేవడమంటే సమాజాన్ని మరింత వెనక్కిలాక్కెల్లడమే.

నిజానికి ఇలాంటి వాదనలు, ఆందోళనల వెనుక రాజకీయ కుట్ర ఉంటుంది. ప్రజల అసంతృప్తిని దారి మళ్లించడం, సామాజిక ఉద్యమాలను బలహీనపరచడం వాటి అసలు ఉద్దేశ్యం.

ఈ కుట్ర ఎప్పుడూ ఒకేలా కనిపించదు. కాలానుగుణంగా తన భాషను, తన మొహాన్ని మార్చుకుంటూ ఉంటుంది. తొంభైల నాటి మండల్ వ్యతిరేక ఆందోళనలు నేరుగా "రిజర్వేషన్లు దేశాన్ని నాశనం చేస్తాయి" అని అరిచాయి. కానీ ఇవాళ అదే భావజాలం "రిజర్వేషన్ హఠావో ఆందోళన్" పేరుతో నాజూకైన, "సభ్యతతో కూడిన" భాషలో ముందుకొస్తోంది. పైకి చూస్తే ఇది కేవలం ఒక "పౌర వేదిక" లాగా, ఏ పార్టీకి సంబంధం లేని ఒక "సంస్కరణవాద" ప్రయత్నంలా కనిపిస్తుంది. కానీ లోతుగా చూస్తే, దీని అంతస్సారం అదే పాత రిజర్వేషన్ వ్యతిరేక అజెండానే.

కాక్రోచ్ జనాతా పార్టీ అనుకరణగా మొదలైన ఈ ఆందోళన కూడా ఆన్‌లైన్‌నే వేదికగా మార్చుకోవడం గమనార్హం. రిజర్వేషన్ హఠావో మూవ్‌మెంట్ పేరుతో రూపొందించిన వెబ్‌సైట్‌లో "సమానత్వం – ప్రతిభ – న్యాయం" అనే నినాదాలు కనిపిస్తున్నాయి. రిజర్వేషన్ వ్యవస్థపై "నిజాయితీగల జాతీయ స్థాయి సమీక్ష" జరపాలనేది ఈ ఆందోళన ప్రధాన డిమాండ్‌గా చెప్పుకుంటున్నారు. తాము ఏ కులానికీ, సంఘానికీ వ్యతిరేకం కాదని, కేవలం విధానాల్లో మార్పు గురించే మాట్లాడుతన్నామంటున్నారు. నిమ్న కులాల పట్ల చారిత్రక వివక్ష కూడా నిజమేనని ఒప్పుకుంటున్నారు. ఇదే అసలు గమనించాల్సిన అంశం. వ్యతిరేకతను నేరుగా వ్యక్తం చేయకుండా, "సమీక్ష", "పారదర్శకత", "మెరిట్", "దశలవారీ సంస్కరణ" లాంటి పద ప్రయోగాలతో కుట్రకు తెరతీయడం ఇది.

ఈ వేదిక తనను తాను పరిచయం చేసుకున్న తీరులోనే దాని స్వభావం అర్థమవుతోంది. "సిటిజన్–లెడ్ మూవ్‌మెంట్ ఫర్ ఈక్వల్ అపార్చునిటీ" అనే పేరుతో, "వన్ నేషన్, వన్ ఫెయిర్ ఛాన్స్" అనే నినాదాన్ని ఎంచుకోవడం యాదృచ్ఛికం కాదు. కేంద్రంలో అధికార పార్టీ ఇప్పటికే "వన్ నేషన్ – వన్ ఎలక్షన్" అనే నినాదాన్ని ప్రచారం చేస్తోంది. భిన్నత్వాన్ని ధ్వంసం చేసి, సమాఖ్య స్ఫూర్తిని బలహీనపరచి, దేశాన్ని గుడ్డిగా ఏకోన్ముఖంగా నడిపించాలనే పెద్ద రాజకీయ కుట్రలో భాగమే ఈ ఒకే దేశం, ఒకే మతం, ఒకే ఎన్నికల నినాదాలు. రిజర్వేషన్ హఠావో మూవ్‌మెంట్ కూడా అదే భాషను అరువు తెచ్చుకుంది. చారిత్రక అసమానతలను గుర్తించకుండా "అందరికీ ఒకే అవకాశం" అంటున్నారంటే, ఇప్పటికే అధికారంలో, వనరుల్లో ముందున్నవారికే మరింత మేలు జరగాలని కోరుకుంటున్నారు.

రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న వాళ్లు ఇప్పుడు, నేషనల్ రివ్యూ కమిషన్, కమిషన్ గుర్తించిన గణాంకాల విడుదల, వాస్తవ అర్హులకు మద్దతు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పారదర్శకత, దశలవారీ రాజ్యాంగ సంస్కరణ గురించి మాట్లాడుతున్నారు. వీటిలో దేనినీ కొట్టిపడేయలేనంత అందంగా పదాలను కూర్చారు. కానీ వీటన్నిటి గమ్యస్థానం ఒక్కటే – ప్రస్తుత రిజర్వేషన్ వ్యవస్థను "సమీక్ష" పేరుతో బలహీనపరచడం, భవిష్యత్తులో దానికి కత్తెర వేయడానికి ఒక చట్టబద్ధమైన మార్గాన్ని సిద్ధం చేయడం. "దశలవారీగా" అంటూ దీర్ఘకాలిక వ్యూహాన్ని ఎత్తుకున్నట్టు కనిపిస్తోంది. ఇది ప్రతిఘాతుక రాజకీయాల పరిణతి చెందిన రూపమే తప్ప, దాని స్వభావం మారదు.

మా ఆందోళన "SC/ST/OBCలకు వ్యతిరేకం కాదు", "తక్షణం రద్దు చేయాలనడం లేదు" అని ప్రకటించుకోవడాన్ని కూడా పరిశీలించాలి. నిజానికివి అసలు ఉద్దేశ్యాన్ని దాచిపెట్టే ప్రయత్నానికి సంకేతం. "మేము ఎవరికీ వ్యతిరేకం కాదు" అని ముందే వివరణ ఇస్తున్నారంటే, అసలు ఉద్దేశాన్ని ప్రజలు గుర్తిస్తారనే క్లారిటీ కూడా వాళ్లకుంది. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటాన్ని ఎక్కుపెట్టిన కాక్రోచ్ జనతా పార్టీ వెనక రాజకీయ శక్తులున్నాయని ప్రచారం చేసిన వాళ్లే ఇప్పుడు రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనను సమర్థిస్తుండడం గమనార్హం. నిన్నటిదాకా దేశ యువత వెనక రాజకీయ ప్రేరేపిత శక్తులున్నాయన్న వాళ్లే... ఇప్పుడు రిజర్వేషన్ల రద్దు నినాదం రాజకీయమైంది కాదంటున్నారు. ఈ వాదన వెనక, బాధ్యత లేకుండా ఒక భావజాలాన్ని వ్యాప్తి చేయాలనే వ్యూహం కనిపిస్తోంది. ఈ సందర్భంలో సమైక్యాంధ్ర భావజాలాన్ని ప్రజల మెదళ్లలోకి చొప్పించే ప్రయత్నాలను గుర్తుచేసుకోవచ్చు.

తాము రాజ్యాంగానికి వ్యతిరేకం కాదని చెప్పుకోవడానికే రిజర్వేషన్ హఠావో మూవ్‌మెంట్ – ఇందిరా సాహ్నీ తీర్పులోని 50% పరిమితిని, 103వ రాజ్యాంగ సవరణను ప్రస్తావిస్తున్నాయని అర్థం చేసుకోవాలి. సున్నితమైన భాషను ప్రయోగించి, రాజ్యాంగ అధికరణలు ఉదహరించడం కూడా అగ్రకులాల అతి తెలివికి నిదర్శనమే. కానీ వీళ్ల మాటల్లో వందల ఏళ్లుగా అగ్రవర్ణాల చేతుల్లోనే ఉన్న సంపద, భూమి, అధికారాన్ని ప్రశ్నించే ఒక్క డిమాండ్ కూడా కనిపించదు. "మెరిట్" గురించి, "పారదర్శకత" గురించి మాట్లాడే ఈ వేదిక, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల గురించి గానీ, అగ్రవర్ణాల ప్రత్యేక హక్కుల గురించి గానీ ఒక్క మాట కూడా మాట్లాడదు. ఇదే దీని అసలు స్వభావాన్ని బయటపెడుతోంది. సమానత్వం పేరుతో మొదలై, రిజర్వేషన్ల దగ్గరే ఆగిపోయే అరిగిపోయిన వాదనే వీళ్లది.

భాష మారినా, స్వరం మృదువుగా ధ్వనించినా, "శాంతియుతం", "రాజ్యాంగబద్ధం" అనే పదాలు అల్లినా ఈ వేదిక కూడా అంతిమంగా అదే ప్రతిఘాతుక రాజకీయాల కొనసాగింపే. మండల్ వ్యతిరేక ఆందోళనలు వీధుల్లో అరిచాయి; ఇది వెబ్‌సైట్లు, సోషల్ మీడియా క్యాంపెయిన్‌ల ద్వారా అదే పనిని కొనసాగిస్తోంది.

కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలో ప్రధానంగా వినిపించిన జై భీమ్ నినాదం దేశంలో మత రాజకీయాలకు సవాలుగా మారింది. జై భీమ్" కేవలం నినాదం మాత్రమే కాదు. అది భారతదేశంలో సామాజిక విప్లవానికి, ఆత్మగౌరవానికి, హక్కుల పోరాటానికి సంకేతం. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు, ఆయన అందించిన చైతన్యానికి ప్రతీక. శతాబ్దాలుగా అణచివేతకు, అంటరానితనానికి గురైన వర్గాల ధిక్కార పతాక "జై భీమ్". తమను తక్కువ చేసి చూపే ఆధిపత్య శక్తుల ముందు, తాము తలవంచేది లేదని చాటిచెప్పే స్వాభిమాన ప్రకటన. ఈ స్వాభిమాన ప్రకటనను జీర్ణించుకోలేకపోతున్న ఆధిపత్య శక్తులు, రిజర్వేషన్లను రద్దు చేసి దేశంలో మెజార్టీ ప్రజానికాన్ని అణచిపెట్టాలని చూస్తున్నాయి. అందులో భాగమే రిజర్వేషన్ హఠావో నినాదం.

కాక్రోచ్ జనతా పార్టీ రోజుల వ్యవధిలోనే విస్తృత చర్చకు కేంద్ర బిందువైంది. విద్యా వ్యవస్థ ప్రక్షాళన కోసం ప్రారంభమైన ఈ ఉద్యమం, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాతో తొలి రాజకీయ విజయాన్ని నమోదు చేసింది. చాలాకాలంగా నిస్తేజంగా కనిపించిన సమాజంలో "మార్పు సాధ్యమే" అనే నమ్మకాన్ని మళ్లీ రగిలించింది. ఇదే ఈ ఉద్యమం సాధించిన అతిపెద్ద విజయం.

ఇలాంటి సమయంలో రిజర్వేషన్ వ్యతిరేక వాదన ముందుకు రావడం యాదృచ్ఛికం కాదు. రిజర్వేషన్ల రద్దు నినాదం వెనక, భాష ఎంత మృదువుగా ఉన్నా, అట్టడుగు వర్గాల రాజకీయ, సామాజిక పురోగతిని జీర్ణించుకోలేకపోతున్న కుల అహంకారం కనిపిస్తోంది. రిజర్వేషన్లను బలహీనపరిచే ఈ ప్రయత్నాలు, విస్తృత సామాజిక వర్గాల ఐక్యతకే దారితీస్తాయి. ఆ ఐక్యతే ఈ ప్రతిఘాతుక రాజకీయాలను పూడ్చిపెడుతుంది.

- క్రాంతి



# భూపాలపల్లి బీఆర్ఎస్‌లో ‘వర్గ’ వేడి!

## ఎవరికి వారే యమున తీరే!.. బహిరంగ విమర్శలు.. బయటపడుతున్న అంతర్గత విభేదాలు..

## గండ్ర వర్సెస్ మధుసూదనాచారి... ఎవరి వెంట కేడర్? ఎవరిది పైచేయి?

## అధిష్ఠానం ముందున్న అసలు సవాల్!.. రెండు వర్గాల ఢీ.. పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకం..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాజకీయాల్లో బీఆర్ఎస్ అంతరత రాజకీయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతోంది. భూపాలపల్లి నియోజకవర్గంలో మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వర్గాల మధ్య కొనసాగుతున్న రాజకీయ విభేదాలు క్రమంగా బహిరంగ పోరుగా మారుతున్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఒకే పార్టీలో ఉన్నా.. ఎవరి రాజకీయ బలం వారిదే అన్నట్లుగా ఇరువర్గాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

గతంలో పార్టీ అంతర్గత సమావేశాలు, నాయకుల మధ్య చర్చలకే పరిమితమైన విభేదాలు ఇప్పుడు బహిరంగ విమర్శల స్థాయికి చేరుకున్నాయని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. దీంతో భూపాలపల్లి బీఆర్ఎస్‌లో అసలు నాయకత్వం ఎవరిది? భవిష్యత్‌లో పార్టీని ఎవరు నడిపించబోతున్నారు? అనే ప్రశ్నలు కేడర్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

**వర్గాలుగా విడిపోతున్న కేడర్?**

మాజీ స్పీకర్ మధుసూదనాచారి సుదీర్ఘ రాజకీయ అనుభవంతో నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, అనుచరగణాన్ని కలిగి ఉన్నారని ఆయన వర్గీయులు భావిస్తున్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కూడా తన రాజకీయ బలాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నారని ఆయన వర్గం చెబుతోంది.ఈ





నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఎవరి ఆధిపత్యం కొనసాగాలి? పార్టీ కార్యక్రమాల్లో ఎవరి మాటకు ప్రాధాన్యం ఉండాలి? భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో ఎవరి పాత్ర కీలకం కావాలి? అనే అంశాలు అంతర్గతంగా చర్చకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇరువర్గాల అనుచరులు తమ తమ నాయకుల వెంట నిలుస్తుండటంతో.. పార్టీ కేడర్‌లో కూడా రాజకీయ విభజనకు దారితీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**బహిరంగ విమర్శలతో వేడెక్కిన రాజకీయం!**

ఇరువర్గాల మధ్య నెలకొన్న విభేదాలు ఇప్పుడు బహిరంగ విమర్శలకు దారితీయడం బీఆర్ఎస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. రాజకీయంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ద్వారా తమ ఆధిపత్యాన్ని చాటుకునే ప్రయత్నం జరుగుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో భూపాలపల్లి బీఆర్ఎస్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఎవరు ఎవరిని టార్గెట్ చేస్తున్నారు? ఎవరి వెనుక ఎంతమంది నాయకులు ఉన్నారు? బహిరంగ విమర్శల వెనుక అసలు రాజకీయ వ్యూహం ఏమిటి? అన్నదానిపై నియోజకవర్గంలో రాజకీయ చర్చ సాగుతోంది.

**అధిష్ఠానానికి ముందున్న ‘అగ్నిపరీక్ష’!**

పార్టీని తిరిగి బలోపేతం చేయాల్సిన సమయంలో నాయకుల మధ్య విభేదాలు బహిరంగం కావడం రాష్ట్ర నాయకత్వానికి సవాలుగా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఇరు వర్గాలను సమన్వయం చేసి.. పార్టీని ఒక్కతాటిపైకి తీసుకురావడం అధిష్ఠానానికి అంత సులభమైన పని కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒక వైపు నాయకుల మధ్య ఆధిపత్య పోరు.. మరోవైపు కేడర్‌లో అయోమయం.. ఇంకోవైపు ప్రత్యర్థి పార్టీల రాజకీయ ఒత్తిడి.. ఈ మూడు అంశాలు బీఆర్ఎస్ భవిష్యత్ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఎవరి బలం ఎంత?**

భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయించడంలో కేడర్ కీలక పాత్ర పోషించనుంది. మధుసూదనాచారి వర్గానికి ఉన్న బలం ఎంత? గండ్ర వెంకటరమణారెడ్డి వర్గం వెంట ఉన్న కేడర్ ఎంత? అనే లెక్కలు ఇప్పుడు ఇరువర్గాల్లోనూ రాజకీయ చర్చకు కారణమవుతున్నాయి. అయితే బహిరంగంగా కనిపిస్తున్న ఈ వర్గపోరు కేవలం వ్యక్తుల మధ్య పోటీనా? లేక భవిష్యత్ నాయకత్వంపై జరుగుతున్న పెద్ద రాజకీయ సమరమా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

**ప్రత్యర్థులకు ‘ప్లస్’ పాయింట్!**

ఒకే పార్టీలోని నాయకులు పరస్పరం విమర్శించుకోవడం ప్రత్యర్థి పార్టీలకు రాజకీయంగా అనుకూలించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ కేడర్ రెండు వర్గాలుగా విడిపోయే పరిస్థితి ఏర్పడితే.. దాని ప్రభావం ఎన్నికల సమయంలో స్పష్టంగా కనిపించే అవకాశం ఉందనిఅంటున్నారు. అందుకే పార్టీ అధిష్ఠానం ఈ పరిణామాలను ఎంత త్వరగా చక్కదిద్దుతుందన్నదే కీలకం. నాయకుల మధ్య సమన్వయం సాధించి.. కేడర్‌ను ఏకతాటిపైకి తీసుకురాగలిగితే పార్టీకి రాజకీయంగా ఊరట లభించవచ్చు. లేదంటే అంతర్గత విభేదాలు మరింత ముదిరి పార్టీకి నష్టం కలిగించే అవకాశాన్ని కొట్టిపారేయలేమన్నది రాజకీయ వర్గాల అభిప్రాయం.

**‘పోరు’ ఎటువైపు?**

భూపాలపల్లి బీఆర్ఎస్‌లో మధుసూదనాచారి, గండ్ర వెంకటరమణారెడ్డి వర్గాల మధ్య కొనసాగుతున్న రాజకీయ విభేదాలు రాబోయే రోజుల్లో ఏ మలుపు తిరుగుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇరువర్గాలు తమ రాజకీయ బలాన్ని చాటుకునే దిశగా ముందుకు సాగుతాయా? లేక పార్టీ ప్రయోజనాల కోసం రాజీ మార్గాన్ని ఎంచుకుంటాయా? అధిష్ఠానం జోక్యం చేసుకుని నాయకత్వ సమస్యకు పరిష్కారం చూపుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం కాలమే చెప్పాలి.

# పరుగు.. ఆరోగ్యానికి ఎంతో మేలు

**ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే రన్నింగ్.. కొత్తగా ప్రారంభించేవారు తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే.. పరుగెత్తడం శారీరక దృఢత్వాన్ని పెంచడంతోపాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచే అత్యంత సులభమైన వ్యాయామాల్లో ఒకటి. క్రమం తప్పకుండా పరుగెత్తడం వల్ల శరీర సహనశక్తి పెరగడమే కాకుండా, టైప్ 2 డయాబెటిస్, పక్షవాతం వంటి వ్యాధుల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది.**



పరుగెత్తడం శారీరక దృఢత్వాన్ని పెంచడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచే అత్యంత సులభమైన వ్యాయామాల్లో ఒకటి. క్రమం తప్పకుండా పరుగెత్తడం వల్ల శరీర సహనశక్తి పెరగడమే కాకుండా, టైప్ 2 డయాబెటిస్, పక్షవాతం వంటి వ్యాధుల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే మానసిక ఒత్తిడి తగ్గి రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు కూడా ఇది సహాయపడుతుంది. అయితే మొదటిసారి రన్నింగ్ ప్రారంభించే వారు కొన్ని ముఖ్యమైన విషయాలను తెలుసుకుని ముందుకు సాగితే గాయాల ప్రమాదం తగ్గి మంచి ఫలితాలు పొందవచ్చు.పరుగెత్తడం ప్రారంభించే ముందు సరైన రన్నింగ్ షూస్‌ను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరి పాదాల ఆకృతి, నడక తీరు భిన్నంగా ఉంటుంది. అందుకే రన్నింగ్‌కు అనువైన షూస్ ను నిపుణుల సలహాతో ఎంపిక చేసుకుంటే పాదాలు, చీలమండలు, మోకాళ్లపై అనవసర ఒత్తిడి పడకుండా ఉంటుంది.

**దుస్తులు, సమయం..**

రన్నింగ్ సమయంలో ధరించే దుస్తులు కూడా పనితీరుపై ప్రభావం చూపుతాయి. చెమటను త్వరగా బయటకు పంపే సింథటిక్ ఫ్యాబ్రిక్‌తో తయారైన దుస్తులు ఉపయోగించడం మంచిది. పూర్తిగా కాటన్‌తో తయారైన దుస్తులు చెమటను నిల్వ ఉంచి చర్మం చికాకు, వాపులు వంటి సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉంటుంది. ప్రారంభంలోనే ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించుకోవాలి. మొదట ఒక నిమిషం పరుగెత్తి, ఐదు నిమిషాలు నడిచే విధానంతో ప్రారంభించడం ఉత్తమం. క్రమంగా శరీరం అలవాటు పడిన తర్వాత పరుగెత్తే సమయాన్ని పెంచుకోవచ్చు. ముఖ్యంగా రూపొందించుకున్న ప్రణాళికను క్రమం తప్పకుండా పాటించడం విజయానికి కీలకం. మొదటి రోజే ఎక్కువ దూరం లేదా ఎక్కువ సమయం పరుగెత్తేందుకు ప్రయత్నించకూడదు. చిన్న చిన్న వ్యవధులతో ప్రారంభించి, తర్వాత క్రమంగా దూరాన్ని, వేగాన్ని పెంచుకోవాలి. చాలా వేగంగా ప్రారంభించడం వల్ల మోకాళ్లు, చీలమండలపై ఒత్తిడి పెరిగి గాయాలకు అయ్యే ప్రమాదం ఉంటుంది.

**తగినంత నీరు అవసరం..**

రన్నింగ్ చేసే ముందు శరీరంలో తగినంత నీరు ఉండేలా చూసుకోవాలి. పరుగెత్తడానికి రెండు గంటల ముందు కనీసం అర లీటర్ నీరు తాగడం మంచిది. ఎక్కువసేపు పరుగెత్తే సమయంలో కూడా అవసరాన్ని బట్టి నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. పరుగెత్తే ముందు వార్మప్ చేయడం తప్పనిసరి. ఐదు నిమిషాలు నడవడం లేదా తేలికపాటి స్ట్రెచింగ్, వార్మప్ వ్యాయామాలు చేయడం ద్వారా కండరాలు సడలిపోతాయి. దీంతో గాయాల ప్రమాదం తగ్గి శరీరం పరుగుకు సిద్ధమవుతుంది. రన్నింగ్‌తోపాటు విశ్రాంతి కూడా అంతే అవసరం. వ్యాయామం చేసిన తర్వాత కండరాలు కోలుకోవడానికి శరీరానికి సమయం ఇవ్వాలి. ప్రారంభ దశలో ఒక రోజు పరుగెత్తి, మరుసటి రోజు విశ్రాంతి తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# చైనా నుంచి ఏఐ పోటీ.. ‘కోస్పి’కి ఏకంగా 43 శాతం పతనం!

అటు చైనా నుంచి ఏఐ పోటీ.. ఇటు చిప్ కంపెనీల పతనంతో దక్షిణ కొరియా ప్రధాన స్టాక్ మార్కెట్ సూచీ ‘కోస్పి బెంబేలెత్తుతోంది. గత రెండు రోజులుగా ఈ సూచీ భారీగా కుదేలవుతోంది. ఫలితంగా కేవలం నెల రోజుల వ్యవధిలోనే రికార్డు గరిష్ఠాల నుంచి ఏకంగా 43 శాతానికి పైగా పతనమైంది. దీంతో మదుపర్ల సంపద దాదాపు సగం వరకు ఆవిరైంది.

మంగళవారం నాటి ట్రేడింగ్‌లో 11 శాతం దిగజారిన కోస్పి.. బుధవారం కూడా పతనమైంది. నేటి మార్కెట్ ఆరంభంలో ఒక దశలో దాదాపు 12 శాతం కుంగి 5,311.77 వద్దకు పడిపోయింది. షేర్ల విలువలు భారీగా పడిపోవడంతో.. ట్రేడింగ్ లావాదేవీలను 20 నిమిషాల పాటు నిలిపివేశారు. జూన్‌లో ఈ సూచీ రికార్డు స్థాయిలో 9,386 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. అక్కడి నుంచి పోలిస్తే.. ప్రస్తుతం దీని విలువ 43శాతానికి పైగా తగ్గడం గమనార్హం. ఉదయం 11.30 గంటల సమయానికి కాస్త కోలుకున్న సూచీ 8 శాతం నష్టంతో 5,497 వద్ద ట్రేడ్ అవుతోంది.




పతనానికి కారణాలివే..

చైనా నుంచి వస్తున్న చౌక కృత్రిమ మేధ (ఏఐ) మోడళ్లు అమెరికా స్టాక్ మార్కెట్లలోని భారీ పెట్టుబడులను దెబ్బతీసే అవకాశం ఉందని జెఫ్రీస్ గ్లోబల్ ఈక్విటీ స్ట్రాటజీ సంస్థ అంచనా వేసింది. ఏఐ రంగంలో నేరుగా మూలధనం వెచ్చిస్తున్న కంపెనీల్లో బదులు, వాటివల్ల పరోక్షంగా లాభపడే కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం మంచిదని సూచించింది. దీంతో ఆయా రంగాల షేర్లపై ప్రభావం పడింది.

దక్షిణ కొరియా చిప్ తయారీ సంస్థ ఎస్‌కే హైనిక్స్ రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సమీక్షించిన త్రైమాసికానికి గానూ కంపెనీ ఆదాయం ఆరు రెట్లు పెరిగినప్పటికీ.. ఏఐ బూమ్‌తో వచ్చిన మార్కెట్ అంచనాలను అందుకోవడంలో కంపెనీ విఫలమైంది. దీంతో మదుపర్లు నిరాశకు గురయ్యాయి. ఫలితంగా నేటి ట్రేడంగ్‌లో ఈ కంపెనీ షేర్లు 14 శాతానికి పైగా పతనమయ్యాయి. మంగళవారం కూడా ఈ సంస్థ షేర్లు భారీగానే తగ్గాయి.

ఏఐలో పెట్టుబడుల భయాలతో అటు మరో దిగ్గజ సంస్థ శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ షేర్లు కూడా వరుసగా రెండో రోజు కుదేలయ్యాయి. నిన్న 13.4శాతం తగ్గిన దీని షేరు ధర.. బుధవారం మరో 10శాతం మేర కుంగింది. దీంతో కోస్పి సూచీపై తీవ్ర ప్రభావం పడింది.

# లేఆఫ్‌ల బాటలో బీఎండబ్ల్యూ

## 8000 ఉద్యోగాల కోత!

**ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ కంపెనీ బీఎండబ్ల్యూ భారీగా లేఆఫ్‌లకు సిద్ధమవుతోంది. జర్మనీలోని తమ సంస్థలో దాదాపు 8 వేల ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. తొలగించిన వారికి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ప్యాకేజీ ఇవ్వనున్నారు.**

కంపెనీ కార్ల డిమాండ్ తగ్గడంతో వ్యయాల భారాన్ని తగ్గించుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు




పేర్కొన్నాయి.

జర్మనీలోని 8 వేల మందిని ఉద్యోగులను 2027 చివరినాటికి తొలగించే అవకాశం ఉంది. ఇది ఆ సంస్థ మొత్తం ఉద్యోగుల సంఖ్యలో సుమారు 5 శాతం. ఉద్యోగుల తొలగింపు ఈ ఏడాది అక్టోబరు నుంచి ప్రారంభం కానుంది. డెస్క్ ఆధారిత సిబ్బందికే ఇది వర్తించనుంది. ఈ అంశంపై ఇప్పటికే కంపెనీ బోర్డు, వర్క్ కౌన్సిల్ సభ్యుల మధ్య చర్చలు జరిగినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బీఎండబ్ల్యూ కంపెనీకి 150,000 మంది ఉద్యోగులు ఉన్నారు. ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల లాభాల మార్జిన్లు తగ్గడం, అమెరికా టారిఫ్‌లు, చైనా నుంచి ఎదురవుతున్న పోటీ కారణంగానే బీఎండబ్ల్యూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, వోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్ కంపెనీలు కూడా వ్యయాలు తగ్గించుకోవడానికి ఉద్యోగ కోతలను పరిశీలిస్తుండటం గమనార్హం.

# ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఆల్‌టైమ్ రికార్డు లాభం




ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్–జూన్) రూ. 1,075 కోట్ల ఆల్‌టైమ్ రికార్డు నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే క్యూ1లో నమోదైన రూ. 463 కోట్లతో పోలిస్తే ఇది ఏకంగా 132.4 శాతం వృద్ధి చెందడం విశేషం. బ్యాంక్ మొత్తం కస్టమర్ వ్యాపారం 18.6% వృద్ధితో రూ.5,10,031 కోట్ల నుంచి రూ.6,04,776 కోట్లకు చేరింది.

జారీ చేసిన రుణాలు, అడ్వాన్సులు 20.6 శాతం వృద్ధితో రూ. 3,05,370 కోట్లకు పెరిగాయి. ఆస్తుల నాణ్యత కూడా గణనీయంగా మెరుగైంది. స్థూల నిరర్థక ఆస్తులు 1.97 శాతం నుంచి 1.51 శాతానికి తగ్గింది. నికర ఎన్‌పీఏ 0.55 శాతం నుంచి 0.44 శాతానికి దిగొచ్చింది. నికర వడ్డీ మార్జిన్ గతేడాది ఉన్న 5.71 శాతం నుంచి 5.96 శాతానికి బలపడింది.

ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్–జూన్) అద్భుత ప్రదర్శన కనబరిచింది. బ్యాంక్ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 37 శాతం వద్ధితో రూ.796 కోట్లకు చేరింది. ప్రొవిజన్లు తగ్గడం, నికర వడ్డీ మార్జిన్లు 5.9%కి మెరుగుపడటంతో లాభాలు పెరిగాయి. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 32 శాతం పెరిగి రూ.2,695 కోట్లకు చేరింది. రుణాలు 23 శాతం వృద్ధి చెందాయి. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 2.10 శాతానికి తగ్గడం ద్వారా ఆస్తుల నాణ్యత మెరుగైంది.




# భారీ లాభాల్లో ముగిసిన సూచీలు

## ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల జోష్..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ.. ఐటీ, ఎఫ్ఎంసీజీ, మెటల్, బ్యాంకింగ్ స్టాక్స్ సూచీలకు దన్నుగా నిలిచాయి. విదేశీ మదుపర్ల పెట్టుబడులూ కలిసొచ్చాయి. దీంతో సెన్సెక్స్ 888 పాయింట్లు ఎగబాకగా.. నిఫ్టీ 24,250 మార్కును చేరింది. సెన్సెక్స్ 888.68 పాయింట్ల లాభపడి 77,654.60 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 264.85 పాయింట్లు ఎగబాకి 24,250.20 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.64 వద్ద ఉంది. సెన్సెక్స్ 30లో ఆదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్, బీఈఎల్, ఎన్‌టీపీసీ షేర్లు తప్ప మిగతా స్టాక్స్ లాభాలను ఆర్జించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 87.65 డాలర్ల వద్ద కొనసాగుతుండగా..బంగారం ఔన్స్ 4,031.84 డాలర్ల వద్ద కదలాడుతోంది.

**కారణాలు ఇవీ..**

ఏఐ రంగంలో ఇంతకాలం భారీగా పెట్టుబడులు పెట్టిన మదుపర్లు.. అక్కడ ఆశించిన స్థాయిలో ప్రతిఫలాలు రావేమోనని ఇప్పుడు ఐటీ స్టాక్స్‌వైపు మొగ్గుచూపుతున్నారు. నేటి ట్రేడింగ్‌లో మదుపర్లు ఐటీ, బ్యాంకింగ్ షేర్లను కొనుగోలు చేశారు. విదేశీ పెట్టుబడిదారులు భారత్ మార్కెట్ సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతారన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరచాయి

# ఏడాది తర్వాత ఎన్‌విడియాను అధిగమించి ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా యాపిల్

**ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా మళ్లీ యాపిల్ నిలిచింది. ఇతర బిగ్ టెక్ సంస్థలతో పోలిస్తే ఏఐ మౌలిక వసతులపై చాలా తక్కువ పెట్టుబడులు పెడుతున్నా, చిప్ తయారీ సంస్థ ఎన్‌విడియాను అధిగమించి మరీ అగ్రస్థానానికి చేరింది. కృత్రిమ మేధ(ఏఐ) బూమ్‌తో కొద్ది కాలంగా భారీగా పెరిగిన ఎన్‌విడియా షేర్లు సోమవారం 5% నష్టపోయాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 4.77 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ. 456 లక్షల కోట్లు)కు పరిమితమైంది. అదే సమయంలో యాపిల్ షేర్లు రాణించడంతో సంస్థ మార్కెట్ విలువ 4.95 లక్షల కోట్ల డాలర్ల(దాదాపు రూ. 475 లక్షల కోట్ల)కు చేరి, అగ్రస్థానానికి ఎదిగింది.**




ఈనెల 17న సైతం ఎన్‌విడియాను యాపిల్ కొద్దిసేపు అధిగమించినా, మళ్లీ వెనక్కివెళ్లింది. ఏడాది కాలంగా ఎన్‌విడియానే ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీగా కొనసాగుతూ వచ్చింది. ఏఐ నమూనాలకు అవసరమయ్యే గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ల (జీపీయూల)కు భారీగా గిరాకీ రావడం కంపెనీకి కలిసివచ్చింది. 2025 అక్టోబరులో, తొలి సారిగా 5 లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువను అధిగమించిన మొదటి కంపెనీగానూ ఎన్‌విడియా అవతరించింది.

ఇపుడేం జరుగుతోంది: ఏఐ మౌలిక ప్రాజెక్టుల వ్యయాలకు తగ్గ ప్రతిఫలంపై ఆందోళనలు పెరిగి, ఎన్‌విడియా షేర్లు ఒత్తిడిలోకి వెళ్లాయి. ఒహాయోలో ఓపెన్‌ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్టుకు 250 బిలియన్ డాలర్ల ఫైనాన్షియల్ గ్యారెంటీపై ఎన్‌విడియా చర్చిస్తోందని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఏఐ విస్తరణకు సంబంధించి ఆర్థిక భారం పెరుగుతోందని ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నట్లూ తెలిపింది.

యాపిల్ మాత్రం ఇతర బిగ్‌టెక్ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటాలతో పోలిస్తే డేటా సెంటర్లు, ఏఐ మౌలిక వసతులపై గత మూడు త్రైమాసికాలుగా మూలధన వ్యయాలు తగ్గించుకుంది. ఈ వ్యూహం తొలుత విమర్శలకు గురైనా, సంస్థ మార్కెట్ విలువ పెరగడం కలిసొచ్చింది.

# ఐటీఆర్ అలర్ట్: రూ.5000 పెనాల్టీ

ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలుకు గడువు ముగియడానికి ఇంక కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉంది. దీంతో పన్ను చెల్లింపుదారులు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌కమ్ ట్యాక్స్ నిపుణులు సూచిస్తున్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి (AY 2026–27) సంబంధించిన ఐటీ రిటర్న్‌లను ఆడిట్ అవసరం లేని వేతన ఉద్యోగులు, పెన్షనర్లు, సాధారణ వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు జూలై 31 లోపు తప్పనిసరిగా దాఖలు చేయాలి. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఈ గడువును పొడిగిస్తూ ఎలాంటి ప్రకటన చేయలేదు. గడువు దాటిన తర్వాత కూడా డిసెంబర్ 31 వరకు బిలేటెడ్ రిటర్న్ దాఖలు చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఇందుకు పలు ఆర్థిక, పన్ను సంబంధిత ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది.

రూ.5,000 వరకు లేట్ ఫీజు

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 234F ప్రకారం, మొత్తం ఆదాయం రూ.5 లక్షలకు మించి ఉంటే గరిష్ఠంగా రూ.5,000 వరకు ఆలస్య రుసుము చెల్లించాల్సి ఉంటుంది.




మొత్తం ఆదాయం రూ.5 లక్షలలోపు ఉంటే ఈ రుసుము రూ.1,000కే పరిమితం అవుతుంది.

**చెల్లించాల్సిన పన్నుపై వడ్డీ**

చెల్లించాల్సిన పన్ను బకాయి ఉంటే, సెక్షన్ 234A ప్రకారం నెలకు 1 శాతం చొప్పున వడ్డీ విధిస్తారు. ఈ వడ్డీ అసలు గడువు తేదీ నుంచి రిటర్న్ దాఖలు చేసే వరకు లెక్కిస్తారు. పాత పన్ను విధానాన్ని ఎంచుకునే అవకాశం కోల్పోవచ్చు

## ఘనంగా గురు పౌర్ణిమ వేడుకలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి దంపతులు



**రామచంద్రపురం, జూలై 29(నినాదం) :** గురు పౌర్ణిమ వేడుకలను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ గూడెం ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి దంపతులు రామచంద్రపురం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సాయి కాలనీలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో జరిగిన గురు పౌర్ణిమ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయిబాబా వారికి పాలాభిషేకం, పుష్పార్చన, హారతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సాయిబాబా ఆశీస్సులు తీసుకుని, భక్తులకు స్వయంగా ప్రసాద పంపిణీ చేశారు. అదేవిధంగా, భారతి నగర్ డివిజన్ పరిధిలోని మాక్ సొసైటీ మరియు ఓల్డ్ ఎంఐజి కాలనీలలో నిర్వహించిన గురు పౌర్ణిమ వేడుకలకు కూడా వారు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ.. గురువుల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు. గురువుల బోధనలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ బాల్‌రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, మాక్ సొసైటీ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, ఓల్డ్ ఎంఐజి కాలనీ కమిటీ సభ్యులు అనిత, ప్రసాద్, రాజు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నాగమణి, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, రాకేష్, మునీందర్, లక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

- సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రొడా మేస్త్రి నగర్ లో రూ. 31 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సుభాష్ చంద్రబోస్ నగర్-- "ఏ"లో సుమారు రూ. 62 లక్షల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ముఖ్యంగా వర్షాకాలంలో కాలనీల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, జాకీర్, బలరాం, స్థానిక కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మహిళా నాయకురాలు పద్మ, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, రషీద్ బేగ్, సలీం, దుర్గేష్, నరేందర్, నాగేందర్, నబి, కొండయ్య, ఆనంద్, రాజు, కిషన్, నీలి శ్రీను, ఆబేద్, ఉస్మాన్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదయ్యేలా చూడండి

### ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించండి

డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్





**జవహర్ నగర్, జూలై 29 (నినాదం):** జవహర్ నగర్‌లో అర్హులైన ప్రతి ఓటర్ పేరు ఓటర్ జాబితాలో నమోదయ్యేలా చూడాలని ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ పరిధిలోని చంద్రపురి కాలనీ డివిజన్లో కొనసాగుతున్న స్పెషల్ ఎంటెన్సీ రివిజన్ కార్యక్రమానికి బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల కాంతం తో కలిసి పరిశీలించారు. అనంతరం కాప్రా తాసిల్దార్ మతిన్ తదితర రెవెన్యూ బృందం తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని ఎవరి ఓటర్ పేరు అన్యాయంగా తొలగించబడకుండా ఇంటింటికి వెళ్లి పూర్తిస్థాయిలో పరిశీలన చేపట్టాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతంగా తెలంగాణలో నిర్వహిస్తున్నందుకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జవహర్ నగర్ లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం శరవేగంగా జరుగుతున్నందుకు పార్టీ శ్రేణులను అభినందించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బిఎల్వోలు, బిఎల్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంత దూరంలోనైనా పని చేయడానికి సిద్ధంగా ఉండాలి

### యువ ఉద్యోగులకు జగ్గారెడ్డి సూచన



**సంగారెడ్డి బ్యూరో, జూలై 29 (నినాదం):** తాను ఐదేళ్ల వయస్సు ఉన్నప్పుడు నర్స్ గా జిల్లా లోని మారుమూల ప్రాంతాల్లో ఎలా పనిచేసేదో.. రవాణా సౌకర్యాలు సరిగా లేని ఆరోజుల్లో ఎలా విధులకు హాజరయ్యేధో వివరించిన జగ్గారెడ్డి. ఈరోజుల్లో ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు మారుమూల ప్రాంతాల్లో పనిచేయడానికి ఇష్టపడటం లేదని, తమకు దగ్గరగా ఉన్న టౌన్ లోనో, ఊరిలోనో పోస్టింగ్ ల కోసం పైరవీలు చేస్తున్నారని అన్నారు. ఉద్యోగం ప్రారంభించిన తొలినాళ్ళ లో మారుమూల ప్రాంతాల్లో పని చేయాలని, తద్వారా కొత్త అనుభవాలు వస్తాయని, ఆ అనుభవాలు వారి ఉద్యోగ జీవితం లో ఉపయోగపడతాయని జగ్గారెడ్డి హితవు పలికారు. జగ్గారెడ్డి గారి అమ్మ జమాయమ్మ ఆరోజుల్లో ఎలా పని చేసేదో వివరించారు.

# రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం) :** సిఎంసి కొంపల్లి సర్కిల్ దూలపల్లి పారిశ్రామికవాడలో జీడిమెట్ల ఐలా వద్ద నుంచి దూలపల్లి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నూతనంగా చేపట్టనున్న రోడ్డు విస్తరణతో పాటు నూతన రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 2.20 కిలోమీటర్ల పొడవు, 50 ఫీట్ల వెడల్పుతో సుమారు 10.90 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఈ రోడ్డు విస్తరణతో 20 ఫీట్ల రోడ్డు 50 ఫీట్ల రోడ్డుగా విస్తరించడం ద్వారా భారీ వాహనాల ప్రయాణంతో పాటు దూలపల్లి, కొంపల్లి వంటి సమీప ప్రాంతాలవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పారిశ్రామికవాడలో రోడ్డు విస్తరణలో భాగంగా 153 విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులతో పాటు రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న 66 చెట్లను ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వేరే ప్రాంతానికి తరలించేందుకు చేపట్టవలసిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా నాలాలపై ఉండే కల్వర్ట్ లను వెంటనే పూర్తి చేయాలి. దూలపల్లి - జీడిమెట్ల పారిశ్రామిక వాడలను కలుపుతూ చేపట్టే ఈ రోడ్డు నిర్మాణ పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయపరచుకుంటూ నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులను చక చకా పూర్తి చేసేందుకు పారిశ్రామిక వాడనుండి వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దారి మళ్లింపు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఏఈఈ నరేష్, మాజీ ప్రజా ప్రతినిధులు చింతల దేవేందర్ యాదవ్, సురేష్ రెడ్డి, దప్పు కిరణ్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు వెంకటేష్, మహేష్, మధు, వారాల వినోద్, బర్మా రాజు, బర్మ ప్రవీణ్, బర్మా శ్రీకాంత్, మంత్రి రఘు, గుర్రాల గోపాల్, గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్, ఇస్మాయిల్, శేషా చారి, దూలపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రెసిడెంట్ సాంబశివరావు, జీడిమెట్ల ఐలా ప్రెసిడెంట్ సాయి కిషోర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు

ఎస్ఐఆర్‌లో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత

ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం స్థానికంగానే ఓటరు నమోదు చేయించుకోండి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి



**పటాన్చెరు, జూలై 29 (నినాదం):** మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఇతర రాష్ట్రాల ఓటర్లు స్థానికంగానే తమ ఓటు వివరాలను నమోదు చేసుకుని.. పటాన్చెరు నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో రాజస్థాన్, గుజరాత్, శ్రీకాకుళం, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రజలతోపాటు, వివిధ రంగాల వ్యాపారస్తులతో ఎస్ఐఆర్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై దిశ నిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం 25 సంవత్సరాల తర్వాత ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపడుతోందాన్ని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలు స్థానికంగా నివాసమే ఏర్పాటు చేసుకొని తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని.. వారందరూ విధిగా స్థానికంగానే ఓటరు వివరాలు నమోదు చేసుకోవాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రజలందరినీ సొంత బిడ్డల వలె చూసుకుంటున్నామని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రత్యేకంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియడానికి మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని.. వివరాలు నమోదు చేయించుకొని వారందరూ తప్పనిసరిగా వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, విజయ్ కుమార్, బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, దామోదర్ రెడ్డి, తేజ, రాజు, రామ్మోహన్, వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.





## ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయండి

పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, జూలై 29(నినాదం):** అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తమ వివరాలు నమోదు చేయించుకునేలా మరింత అవగాహన కల్పించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు సూచించారు. బుధవారం రామచంద్రపురం డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ భారతీ నగర్, రామచంద్రపురం డివిజన్ల బూత్ లెవెల్ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు అద్భుతంగా పనిచేస్తున్నప్పటికిని.. నమోదు శాతం ఆశించినంతగా లేదని తెలిపారు. ప్రక్రియ ముగియడానికి ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని.. ఎస్ఐఆర్ లో పాల్గొనని ఓటర్లను స్వయంగా కలుసుకొని.. వివరాలు అందించేలా అవగాహన కల్పించాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఓటు అత్యంత కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, పృథ్వీరాజ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట ఠాణాను సందర్శించిన ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, జూలై 29(నినాదం ):** వార్షిక తనిఖీలలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ బుధవారం జిల్లా పరిధిలోని మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ డివిజన్ డీఎస్పీ అంజయ్య బొకే అందజేసి జిల్లా ఎస్పీ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, విధి నిర్వహణలో వారి సన్నద్ధత, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, స్టేషన్ హౌస్ రికార్డులు, క్రైమ్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్లు, బైండోవర్ కేసులు, మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల దర్యాప్తు, పోక్సో కేసుల పురోగతి, ఎన్ డి పి ఎస్ కేసులు, ఆస్తుల నిర్వహణ, మాల్ఖానా, స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్స్ నమోదు, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ వ్యవస్థ, సీసీటీవీ కెమెరాల పనితీరు, వికారాబాద్ రక్షణ నేత్రం కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన కెమెరాల వినియోగం, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ప్రజలతో నిరంతరం సమన్వయం పెంపొందిస్తూ, వికారాబాద్ సురక్ష మిత్ర కార్యక్రమం లో భాగంగా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాలపై అవగాహన, మహిళలు మరియు చిన్నారుల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. వెంకట్, మోమిన్‌పేట ఎస్ఐ భారత్ భూషణ్, పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### తాడేపల్లిగూడెంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని కలిసి దిగిన అరుదైన ఫోటోతో రూపొందించిన ఫ్రేమ్‌ను ఆయనకు జ్ఞాపికగా బహుకరించారు. ఆ ఫోటోను ఆసక్తిగా పరిశీలించిన జగన్ మోహన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, జ్ఞాపికను అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తెలంగాణ సాయి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 29 (నినాదం):** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ శ్రీ సాయి గణపతి దేవాలయంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో గురువుకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. సమాజంలో అజ్ఞానమనే చీకట్లను తొలగించి, జ్ఞాన మార్గంలో నడిపించే గురువులకు కృతజ్ఞతలు తెలుపుకోవడానికి గురు పౌర్ణమి ఎంతో పవిత్రమైన రోజని పేర్కొన్నారు. మానసిక ప్రశాంతతకు, సన్మార్గంలో పయనించడానికి ఆధ్యాత్మికత ఎంతో దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పవిత్రమైన రోజున నియోజకవర్గ ప్రజలకు, భక్తులకు ఎమ్మెల్యే గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**అల్వాల్, జూలై 29 (నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కౌకూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అల్వాల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ, సీనియర్ నాయకుడు శ్రీ అల్లి శ్రీనివాస్ ముదిరాజ్ బుధవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేసే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను చూసి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు జరిగి పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో చేరిన శ్రీ అల్లి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సేవలకు ఆకర్షితుడై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సాయి, విష్ణు, మహేందర్, శ్రీనివాస్, కృష్ణా, రవీందర్, కవిత, శిల్పా, లావణ్య, విజయ, అనసూర్య, స్నేహితులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, రాజు యాదవ్, వెంకటేష్ యాదవ్, అరుణ్ రావు, సందీప్ రెడ్డి, నాందేవ్, సతీష్, హనుమాన్ చారి, మల్లేష్ యాదవ్, రాజేష్, నర్సింగ్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అల్వాల్, జూలై 29 (నినాదం):** గురు పౌర్ణమి సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్ లైయోలా కాలేజ్ రోడ్‌లోని శ్రీ దత్త సాయి బాబా దేవాలయంలో నిర్వహించిన 19వ గురుపౌర్ణమి మహోత్సవ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గురుపౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం కల్పించే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. గురువుల ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో జ్ఞానం, సద్బుద్ధి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆధ్యాత్మికత, సేవాభావం పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నర్సింగ్ యాదవ్, చంద్రకళ, మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, సురేందర్ రెడ్డి, శరణగిరి అరుణ్ రావు, యాదగిరి, సురేష్, వెంకటేష్, అరుణ్, భరత్, స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జోరు వానలో సైతం ఆగని గిరిప్రదక్షిణ..



కొండగట్టులో మంత్రుల ప్రత్యేక పూజలు
వర్షాలు సమృద్ధిగా కురవాలని అంజన్నకు పూజలు .
ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రణవ్

**జమ్మికుంట, జూలై 29 (నినాదం):** రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని,రైతులకు ఎల్ నీ నో నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, నియో జవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కొండగట్టు అంజన్నను వేడుకున్నారు. బుధవారం రోజున కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు, చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం ఆధ్వ ర్యంలో నిర్వహించిన కొండగట్టు గిరిప్రదక్షణలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, మున్నూరు కాపు కార్పొరేషన్ అధ్యక్షుడు బొమ్మ శ్రీరామ్ హాజరయ్యారు. వర్షం సైతం లెక్కచేయకుండా,గిరి ప్రదక్షణ రోజే భారీవర్షం పడడంతో భక్తులు, కార్యకర్తలు ఆంజనేయ స్వామి అనుగ్రహం కలిగిందని,ఆ స్వామి నామస్మరణతో ప్రదక్షణ పూర్తిచేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న అంజన్న అనుగ్రహం ప్రజలందరిపై,రైతులపై ఉండి,రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని,పాడి పంటలతో హుజూరాబాద్ నియోజకవర్గం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నీ నో పై వాతావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే కౌశిక్ రెడ్డి మాత్రం కరువు కాంగ్రెస్ తెచ్చిందని మాట్లాడడం కౌశిక్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని,తానే శాస్త్రవేత్తలాగా మాట్లాడడం సిగ్గు చేటని,ప్రజలను ఇబ్బంది పెట్టేపనుల్లో బిఆర్ఎస్ నాయకులు మొదట ఉంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన

**డ్రైనేజీ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల : మేయర్ కోలగాని శ్రీనివాస్**

**కరీంనగర్, జులై29(నినాదం):** నగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో టూ టౌన్ సమీపంలోని నాలా, మంచిర్యాల్ చౌరస్తా నాలా, వీ-పార్క్ సమీపంలోని నాలాతో పాటు పలు లోతట్టు ప్రాంతాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ పథకం కింద జరుగుతున్న డ్రైనేజీ, వరద నీటి పారుదల పనుల పురోగతిని సమీక్షించిన మేయర్, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని సూచించారు. నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అవసరమైతే అదనపు యంత్రాంగాన్ని వినియోగించాలని, మున్సిపల్ సిబ్బంది, విపత్తు స్పందన బృందాలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న పాత మట్టి ఇళ్లలో నివసించే వారు భద్రత కోసం వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. 43వ డివిజన్‌లో గోడ కూలి ఇంటిపై పడిన ఘటనలో జేసీబీ సాయంతో శిథిలాలను తొలగించి ప్రమాదాన్ని నివారించినట్లు తెలిపారు. నగరంలోని ఇతర ప్రమాదకర భవనాలు, గోడలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు మున్సిపల్ కాల్ సెంటర్ 98499 06694 లేదా తమ డివిజన్ కార్పొరేటర్‌ను సంప్రదించాలని, అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని మేయర్ తెలిపారు. ఈ పరిశీలనలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు పడాల శ్రీజ అజయ్, పొన్నం లక్ష్మీ మొండయ్య, నునావత్ భాస్కర్ నాయక్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన




**జమ్మికుంట, జూలై 29 (నినాదం):** ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు రోడ్డు బాధ్యత గురించి అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని పోలీస్ రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ ధనరాజ్ తెలిపారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుప్రీంకోర్టు వారిచే ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ధనరాజ్, ప్రసాద్ లో మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ఉపయోగించాలని సూచించారు. తాగి వాహనాలు నడపకూడదని రోడ్డుపై ప్రయా ణం చేసేటప్పుడు బాధ్యతాయుతంగా నడపడంతో పాటు ఎదుటి వారి నుండి కూడా ఎలాంటి అపాయం కలగకుండా సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచిం చారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులు పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాధికారి రాములు, సర్పంచ్ దార సురేష్, ప్రధానోపాధ్యాయులు తస్మైన్ నస్మిన్, ఉపాధ్యాయులు జయ ప్రకాష్, వేణు, శంకర్ సమ్మిరెడ్డి, సత్యనారాయణ, అన్నపూర్ణ , రాధికా రాణి, సురేష్ ,ఉమాదేవి, ఐలయ్య రామకృష్ణ, పరమేష్, వనిత దేవేందర్ ,స్రవంతి ,విశ్వతేజ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలకు జీజీహెచ్‌ను ఆదర్శ ఆస్పత్రిగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, జూలై 29(నినాదం):** ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా ప్రధాన ఆస్పత్రి (జీజీహెచ్)ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె, వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీసిన కలెక్టర్, వేచిచూసే ప్రాంతాల్లో తగిన కూర్చొనే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆస్పత్రిలో లీకేజీలు, మరమ్మత్తులు, దెబ్బతిన్న నేలలు, గోడలు, తాగునీటి సదుపాయం, నీటి నిల్వ వ్యవస్థ, విద్యుత్ పనులు, అంతర్గత రహదారులు, వైద్యుల గదుల సౌకర్యాలు, అదనపు పడకల ఏర్పాటు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడంతో పాటు రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా సేవలందించాలని వైద్య సిబ్బందికి స్పష్టం చేశారు. తనిఖీ అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీనా, ఇతర అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆస్పత్రి నిర్వహణ, ఆదాయం-వ్యయాలు, నిధుల వినియోగం, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి నెల, త్రైమాసికం, అర్ధవార్షికం, వార్షిక ప్రాతిపదికన ఆదాయం-వ్యయాల బడ్జెట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. భవనాల అద్దెలు, అంబులెన్సులు, జనరేటర్లు, వైద్య పరికరాలు, శీతలీకరణ యంత్రాలు, సీసీ కెమెరాలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సమీక్షించి, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రి నిర్వహణలో సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీనా, వైద్యాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వరద నీటి కాలువను పరిశీలించిన డిప్యూటీ మేయర్

**కొత్త కాలువ నిర్మాణానికి కృషి చేస్తామని వెల్లడి**
**నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, జులై29(నినాదం):** నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కాశ్మీర్ గడ్డ, ముకరంపుర, భగత్‌నగర్ ప్రాంతాల గుండా వెళ్లే ప్రధాన వరద నీటి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ నగరంలోని దాదాపు 70 శాతం మురుగు, వరద నీరు ఈ ప్రధాన కాలువ ద్వారానే ప్రవహిస్తుందని తెలిపారు. సుమారు 20 నుంచి 25 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కాలువ ప్రస్తుతం ఎక్కడైనా దెబ్బతిన్నదా, నీటి ప్రవాహానికి ఆటంకాలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించినట్లు చెప్పారు. భారీ వర్షాల సమయంలో వరద నీరు కాలువను దాటి నివాస ప్రాంతాల్లోకి చేరకుండా, నిరాటంకంగా ప్రవహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని లోపాలను సరిదిద్ది, రానున్న 20--25 సంవత్సరాలకు అనుగుణంగా కొత్త వరద నీటి కాలువను నిర్మించి, దానిపై స్లాబులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు యాదగిరి సునీల్ రావు వెల్లడించారు.

# కొండగట్టు గిరి ప్రదక్షణలో పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, జూలై 29 (నినాదం) :** రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కొండగట్టులో రాష్ట్ర మంత్రులు ఏర్పాటు చేసిన గిరి ప్రదక్షణలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుతో కలిసి పాల్గొన్న నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు. రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పంటలు బాగా పండాలని త్రాగునీటి సాగునీటి సమస్య లేకుండా ప్రజలు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని సంకల్పంతో మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కొండగట్టు లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో జోరు వానలో సైతం గిరి ప్రదక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ బాబుతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌నగర్ దోపిడీ కేసు

# ఛేదించిన పోలీసులు

**బాధితుడి అల్లుడు, మనుమడే కుట్ర సూత్రధారులు, మీరట్‌కు చెందిన ముగ్గురు అరెస్ట్, నగదు, బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం**



**కరీంనగర్, జులై 29(నినాదం):** నగరంలోని భగత్‌నగర్‌లో ఇటీవల జరిగిన సంచలన ఇంటి దోపిడీ (డెకాయిటీ) కేసును కరీంనగర్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని మీర ట్‌కు చెందిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 2.09 లక్షల నగదు, 43.67 గ్రా ముల బంగారు ఆభరణాలు, 64.98 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. భగత్‌నగర్‌కు చెందిన ఎం.డి. అజ్మత్ అలీ నివాసంలో అర్ధరాత్రి సమయంలో దుండగులు నకిలీ తుపాకులు, కత్తులతో చొరబడి కుటుంబ సభ్యులను బెదిరించి, వారి చేతులు, కాళ్లు కట్టేసి నగదు, బంగారం, వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు ఘటనాస్థలం పరిసరాలతో పాటు నిందితులు ప్రయాణించిన మార్గాల్లోని సీసీటీవీ దృశ్యాలను, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితులు మీరట్‌కు చెందిన వారిగా గుర్తించారు. ప్రత్యేక బృందాలు మీరట్‌కు వెళ్లి స్థానిక పోలీసుల సహకారంతో గాలింపు చేపట్టి, రైల్వే స్టేషన్‌కు పారిపోతున్న ముగ్గురు నిందితులను జూలై 29న అదుపులోకి తీసుకున్నాయి. అరెస్టయిన నిందితులు సల్మాన్ అలియాస్ భూరే అలియాస్ యాదవ్ (22), సల్మాన్ అలియాస్ విమాన్ (22), మొహమ్మద్ హసీన్ (19). వీరి వద్ద నుంచి మొత్తం రూ. 2,09,000 నగదు, 43.67 గ్రాముల బంగారు ఆభరణాలు, 64.98 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకు న్నారు. దర్యాప్తులో బాధితుడి అల్లుడు రజావుద్దీన్ (ఏ-1), మనుమడు అజీమ్ రజా (ఏ-2) ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారులుగా పోలీసులు గుర్తించారు. కుటుంబ విభేదాలు, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో బాధితుడి ఇంట్లో ఉన్న నగదు, ఆభరణాలపై అవగాహన పెంచుకున్న రజావుద్దీన్ తన కుమారుడు అజీమ్ రజా, మీరట్‌కు చెందిన మరో ముగ్గురితో కలిసి పథకం రచించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నెల 20న మీరట్ నుంచి రామగుండానికి చేరుకుని, 21వ తేదీ అర్ధరాత్రి దోపిడీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. అరెస్టయిన ముగ్గురు నిందితులను ట్రాన్సిట్ వారెంట్‌పై కరీంనగర్‌కు తరలిస్తున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితులు రజావుద్దీన్, అజీమ్ రజాతో పాటు ఇతర నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయి.

# ట్రాక్టర్ బోల్తా.. రైతు మృతి



**జమ్మికుంట, జూలై 29 (నినాదం):** వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న తరుణంలో ఓ రైతు ట్రాక్టర్ బోల్తాపడడంతో దాని కింద పడి మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లాలో చోటుచేసుకుంది.

జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీలో నివాసం ఉంటున్న అరకాల కుమారస్వామి(50) అనే రైతు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడ టంతో మృతి చెందాడు. కమలాపూర్ మండలంలోని బీం పల్లి గ్రామానికి చెందిన అరకాల వీర కుమారస్వామి గత కొద్ది సంవత్సరాలుగా జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీలో సొంత నివాసం కట్టుకొని జీవిస్తున్నాడు. బుధవారం భీంపల్లి లో తన పొలం పనులు చూసుకొని ఇంటికి తిరిగి వస్తుండగా అంకుసా పూర్ కన్నూర్ రోడ్డు మధ్య ఉన్న కెనాల్ వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు భార్య ఉన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా జగదీశ్వర శర్మ కు ఘన సన్మానం

**గురువుల రుణం తీర్చుకోలేనిది ..: బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**జమ్మికుంట, జూలై 29 (నినాదం):** గురుపౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని వీణవంక బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఇట్టి వేడు కలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ప్రముఖ వేద పండితులు, ఆధ్యాత్మిక గురువు బ్రహ్మర్షి గుడా జధీశ్వర శర్మ ను ఘనంగా సన్మానించి, పాద ప్రణామం చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గురువుల గొప్పతనాన్ని, సమాజంలో వారి ప్రాముఖ్యతను ఆయన కొనియాడారు. భారతీయ సనాతన సంప్రదాయంలో తల్లి దండ్రుల తర్వాత అంతటి స్థానం గురువులదేనని, వారు సమాజానికి దిశానిర్దేశం చేస్తారని గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. "గురువుల ద్వారా మనం పొందే విజ్ఞానం, సంస్కారం అమూల్యమైనవని ,గురువులు మన జీవితానికి అందించే మార్గదర్శ కత్వం మరువలేనిది. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిద న్నారు. సనాతన ధర్మాన్ని, వేద విద్యలను భావితరాలకు అందిస్తూ సమాజంలో నైతిక విలువలను పెంపొందించడంలో వేద పండితుల పాత్ర ఎనలేనిదని ప్రశంసిం చారు. బ్రహ్మర్షి గుడా జధీశ్వర శర్మ వంటి మహనీయుల ఆశీస్సులు సమాజానికి శ్రీరామరక్ష అని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో వీణవంక బిజెపి నేతలు సిహెచ్ నరసింహ రాజు, పెద్ది మల్ల రెడ్డి ,ముత్యాల రవీందర్ కొమ్మటి శ్రీనివాస్ రెడ్డి ,తాళ్లపల్లి నాగరాజు, ఉడుత కుమార్, అప్పని కొమురయ్య, పుప్పాల రఘు, చర్ల రాజు,దాసరి భాస్కర్, అశోక్ ,సంతోష్ ,బాపన , దాట్ల వీరస్వామి అడిచర్ల రాజు, హరికృష్ణ లతోపాటు ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బుద్ధ మహేందర్ గుప్త, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, జిల్లా ధార్మిక సెల్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుడి ఇంట్లో రూ.26 లక్షల చోరీ....

**ఒక నిందితుడి అరెస్ట్, రూ.17.60 లక్షల నగదు, కారు, మొబైల్ ఫోన్ స్వాధీనం: పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**కరీంనగర్, జూలై 29(నినాదం):** కరీంనగర్ రూరల్ పోలీసులు భారీ ఇంటి చోరీ కేసును విజయవంతంగా ఛేదించి ప్రధాన నిందితుడిని అరెస్టు చేశారు. కేసు వివరాలను బుధవారం రోజున రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్ననాటి స్నేహితుడి ఇంట్లో దాచిన రూ. 26 లక్షల నగదుపై ముందస్తు సమాచారంతో పథకం రచించి దొంగతనానికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పోలీసుల వివరాల ప్రకారం, పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఏక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన తగరం శంకర్ లాల్ (49) ఫిర్యాదుదారుడు, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి గుడిమల్ల శ్రీనివాస్‌కు చిన్ననాటి స్నేహితుడు. ఫిర్యాదుదారుడు కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి మాణిక్యేశ్వరి నగర్‌లో అద్దె ఇంటిలో నివసిస్తున్న విషయం, ఇటీవల వ్యవసాయ భూమి విక్రయించి నగదు ఇంట్లో ఉంచిన విషయం నిందితుడికి తెలుసు.

ఆర్థిక ఇబ్బందులతో ఉన్న శంకర్ లాల్, ప్రస్తుతం పరారీలో ఉన్న అడెపు రేష్మతో కలిసి ఫిర్యాదుదారుడి ఇంటికి వెళ్లాడు. ప్రధాన ద్వారం, బాత్‌రూమ్ తాళాలు పగులగొట్టి ఇంట్లో వెతకగా, ప్లాస్టిక్ డ్రమ్‌లో దాచిన పెట్టెలో ఉన్న రూ. 26 లక్షల నగదును అపహరించారు. ఈ ఘటనలో రేష్మ కూడా సహకరించినట్లు దర్యాప్తులో తేలింది. దొంగిలించిన నగదులో కొంత మొత్తాన్ని నిందితుడు వ్యక్తిగత అవసరాలకు వినియోగించగా, మరికొంత ఇతరులకు ఇచ్చినట్లు విచారణలో తెలిపాడు. మిగిలిన మొత్తాన్ని తన వద్దే ఉంచుకున్నట్లు అంగీకరించాడు. జూలై 29న బొమ్మకల్ బస్‌స్టాప్ సమీపంలో వాహనాల తనిఖీల సందర్భంగా కరీంనగర్ రూరల్ పోలీసులు శంకర్ లాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు నేరాన్ని ఒప్పుకున్నాడు. మరో నిందితురాలు అడెపు రేష్మ పరారీలో ఉండగా, ఆమె కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. స్వాధీనం చేసుకున్న ఆస్తి... రూ. 17,60,000 నగదు, నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ కారు, ఒక శాంసంగ్ మొబైల్ ఫోన్ నిందితుడిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసు బృందానికి కమిషనర్ అభినందనలు,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ పర్యవేక్షణలో కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి, ఉప నిరీక్షకుడు ఎ. లక్ష్మారెడ్డి మరియు వారి బృందం ఈ కేసును ఛేదించింది. పోలీసు బృందాన్ని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.



# జోరువానలో సైతం ఆగని నిత్య అన్నదానం

**అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు అభినందనీయం**



**జమ్మికుంట, జూలై 29 (నినా దం):** జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో నిర్విరామంగా గత 4 సంవత్సరాల నుండి అన్న పూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ప్రతిరోజు ఉదయం 11 గంటలకు సుమారు 200 మందికి ప్రతిరోజు అన్నదానం చేస్తూ ఎంతో మంది పేదల కడుపు నింపుతున్న అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు. దాతల సహకారంతో నిర్విరామంగా నాలుగు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవా రం ఎడతెరపి లేకుండా కురుస్తున్న జోరు వానలో సైతం పేదలకు కడుపు నింపాలని సంకల్పంతో వర్షం పడుతున్నప్పటికీ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు సుమారు 15 మంది పేదలకు భోజనాలు అందించారు. జోరు వానలో సైతం అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు చేసిన సేవకు పట్టణ ప్రజల నుండి ప్రశంసలు లభిస్తున్నాయి.

# రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని ఎత్తిపోస్తోంది

**నంది-మేడారం, గాయత్రి పంప్‌హౌస్‌ల ప్రారంభానికి తమకే ఘనత అని చెప్పుకోవడం బీఆర్ఎస్ సిగ్గు చేటు**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు**



**కరీంనగర్, జూలై 29(నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన నంది-మేడారం, గాయత్రి పంప్‌హౌస్‌ల నుంచి సాగునీటిని విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు సంక్షేమానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. ఈ చర్యకు తమ పోరాటమే కారణమని బీఆర్ఎస్ నేతలు చెప్పుకోవడం దౌర్భాగ్యమని విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అందులో భాగంగానే నంది-మేడారం, గాయత్రి పంప్‌హౌస్‌లలోని బాహుబలి మోటార్లను ప్రారంభించి 6,300 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు. రైతుల పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం బాధ్యతాయుతంగా చర్యలు చేపడుతుంటే, దానికి బీఆర్ఎస్ ఘనత తీసుకోవాలని ప్రయత్నించడం రాజకీయ అవకాశవాదమని అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రచారానికే పరిమితమైందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికీ తమకే కీర్తి దక్కాలని అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం చేసినా ప్రజలు వాస్తవాలను గుర్తించే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తోందన్నారు. రైతు సంక్షేమం, సాగునీటి నిర్వహణ, వ్యవసాయా భివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని, ప్రజలు బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని నమ్మే పరిస్థితి లేదని వెలిచాల రాజేందర్‌రావు స్పష్టం చేశారు.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**
**అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా కాకతీయ జూ పార్కులో అవగాహన**



**హనుమకొండ, జూలై 29(నినాదం):** పర్యావరణ సమతుల్యత, జీవ వైవిధ్య పరిరక్షణ కోసం వన్యప్రాణులను కాపాడుకోవడం అత్యంత అవసరమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని కాకతీయ జూ పార్కులో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ పులుల దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి ముకుంద రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పులి వన్యప్రాణుల్లో అత్యంత కీలకమైన జాతి అని, అడవుల పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో పులుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఒకప్పుడు పులుల వేట విస్తృతంగా జరిగేదని, అటవీశాఖ చేపట్టిన కఠిన చర్యలతో అక్రమ వేట గణనీయంగా తగ్గి, దేశంలో పులుల సంఖ్య క్రమంగా క్రమంగా పెరిగిపోతుందని కలెక్టర్ పేర్కొన్నారు. దేశంలో చిరుతల సంఖ్య తగ్గిపోవడంతో వాటిని ఇతర ఖండాల నుంచి తీసుకొస్తున్నారని తెలిపారు. తెలంగాణలోని కవ్వాల్ పులులఅభయారణ్యంలో ప్రస్తుతం ఒక్క పులి కూడా లేకపోవడం ఆందోళనకరమని, అదే సమయంలో సమీపంలోని మహారాష్ట్ర తడోబాఅభయారణ్యంలో పులుల సంఖ్య గణనీయంగా ఉందని ఆమె వివరించారు. అడవులు, వన్యప్రాణులు అంతరించిపోకుండా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన పెంపొందించుకొని, వాటి పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీశాఖ అధికారి ముకుంద రెడ్డి మాట్లాడుతూ, అంతరించిపోతున్న పులులతో పాటు ఇతర వన్యప్రాణులను సంరక్షించడం సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు. వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయని, వాటి నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం అవసరమని తెలిపారు. భావితరాలకు ప్రకృతి సంపదను అందించాలంటే విద్యార్థులు వన్యప్రాణుల సంరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణపై రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్నిపురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వోలు మయూరి, శిరీష, శ్రీనివాస్, ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ ప్రతినిధి శ్యామ్ సుందర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రతినిధి, జూలై 29 (నినాదం):** వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రానున్న రెండు రోజులు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇంటి నుండి బయటకు రావొద్దని, అత్యవసర అవసరాల కోసం వస్తే తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, ఉధృతంగా ప్రవహించే వాగులు, వంకలు, చెరువులు, కల్వర్టుల వద్దకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కలెక్టరేట్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్ప్‌లైన్ నెంబర్ 9030632608 అందుబాటులో ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఈ నెంబర్ సంప్రదించి ప్రభుత్వ సహాయాన్ని పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. వర్షాలకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అత్యవసర సేవలకు అవసరమైన సహాయం అందించాలని ఆయన సూచించారు. ప్రజల భద్రత ముఖ్యమని, అందరూ జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ సూచించారు.

## బూరుగడ్డ జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు**



**హుజుర్నగర్ (మట్టపల్లి) జూలై 29(నినాదం):** హుజుర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ దేశ్ముఖ్ మాట్లాడుతూ, పాఠశాల భవనం నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులను వేగవంతం చేసి, భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర టీపీజీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కోఆపరేటివ్ చైర్మన్ ఈడుపుగంటి సుబ్బారావు, రాష్ట్ర పెరిక సంఘం చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, కోఆపరేటివ్ చైర్మన్ మేకపోతు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# ప్రతి పౌరుడికి స్నేహపూర్వక వాతావరణం కల్పించాలి

- ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్





**మహాదేవపూర్, జులై 29, (నినాదం):** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరునికి స్నేహపూరిత వాతావరణం కల్పించి ఫిర్యాదు దారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించి తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో పోలీసు వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, కేసుల దర్యాప్తు పురోగతి రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించి ఆన్లైన్ నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల పురోగతిని సమీక్షించి దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తూ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వాహన, కేసు రికార్డుల నవీకరణ విధానాన్ని పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ నిర్వహించాలని ఆదేశించారు. రౌడీ షీటర్ల పై తీసుకుంటున్న చర్యలను సమీక్షించి వారిపై నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు. రిసెప్షన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్లైన్లో నమోదు చేసి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాద కేసులకు సంబంధించిన వాహనాల స్థితిగతులు వాటి పరిష్కార పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిష్పాక్షికంగా సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పౌరుడికి స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ వారి సమస్యలను వేగవంతంగా పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని అధికారులు సిబ్బంది ప్రజల్లో పోలీస్ శాఖ పై విశ్వాసం మరింత పెంపొందించడమే తమ ధ్యేయంగా పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీలలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు సాంబమూర్తి, రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- తక్కువ నీటితో ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల సాగుకు సూచనలు



**ఆలేరు, జూలై 29(నినాదం):** ఎల్‌నినో ప్రభావంతో మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలను ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎల్‌నినో వాతావరణ ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాల నేపథ్యంలో రైతులు సంప్రదాయ వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా జొన్న, పెసర, మినుము, ఉలవలు, బొబ్బర్లు, కంది, పొద్దుతిరుగుడు, ఆముదం, కుసుమ వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలు, ఇతర వాణిజ్య పంటలను సాగు చేయాలని సూచించారు. పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు రైతులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని వివరించారు. రాబోయే కాలంలో వరికి ప్రత్యామ్నాయంగా సముదాయాల వారీగా వాణిజ్య పంటలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ సర్పంచ్ జనగాం సుధారెడ్డి, ఉపసర్పంచ్ గాజుల దశరథ్, ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ కమలాకర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శివకుమార్, భార్గవి, ఎస్పీఎం మాజీ ఆదర్శ రైతు కొంతం సిద్ధార్థ్, కొల్లూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు యాదవ్, వార్డు సభ్యుడు దార సురేష్, బీఎల్‌వో మిట్టపల్లి పావని, రైతులు కోటగిరి బాలయ్య, కట్కూరి రవి, దాడిగే బాలరాజు, కట్కూరి ఉప్పలయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

**78 రోజుల్లో రూ.13.17 లక్షల ఆదాయం**



**హుజుర్నగర్, (మట్టంపల్లి,) జూలై 29 (నినాదం ):** సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయకుమార్, కార్యనిర్వహణాధికారి (ఈవో) డి. వెంకటచలపతి, కే. భాస్కర్, సహాయ కమిషనర్, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. 2026 మే 11 నుంచి జూలై 29 వరకు (78 రోజులు) భక్తులు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించగా, నగదు రూపంలో రూ. 12,40,040, అన్నప్రసాదం ద్వారా రూ. 77,920, మొత్తం రూ. 13,17,920 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. హుండీ లెక్కింపులో శ్రీ సాయి సేవా సంఘానికి చెందిన సుమారు 60 మంది స్వచ్ఛంద సేవకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులందరికీ ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు రాలేదు..

- వర్షాలు పడట్లేదని సాగు చేయొద్దని రైతులను కాంగ్రెస్ భయపెట్టింది
- వర్షం పడకపోయినా జూరాలకు రోజు 5000 క్యూసెక్కుల నీళ్లు వస్తాయి
- నీళ్ల కోసం ఎందాకైనా వెళ్తాం రైతులకు బాసటగా నిలబడతాం
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**అమరచింత, జూలై 29 (నినాదం):** సాగునీటి పై కాంగ్రెస్ మంత్రులకు కనీస అవగాహన లేదని మంత్రులు తలో మాట మాట్లాడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ నివాసంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిట్టెం రామ్మోహన్ రెడ్డిల తో స్థానిక మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాళేశ్వరం నుండి నీళ్లు ఇవ్వొద్దని కాంగ్రెస్ కుట్ల పని ఉందని కాళేశ్వరం నుండి నీలి ఇస్తే కెసిఆర్ కు పేరు వస్తుందని ఉద్దేశంతో నీళ్లు ఇవ్వలేదని ఆరోపించారు. వర్షాలు రావట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వరి సాగు చేయొద్దని ఆరుతడి పంటలు వేసుకోవాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. నీళ్ల వాడకం పై మంత్రులకు స్పష్టత లేదన్నారు. వర్షాలు పడకపోయినా ఆల్మట్టి నారాయణపూర్ యెట్లా నిండాయో చూడాలన్నారు. వర్షాలు లేకున్నా ఎగువ నుండి జూరాలకు రోజు ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు వస్తాయని అన్నారు. తుంగభద్ర కు 20 రోజులుగా వరద ఆలస్యంగా వస్తుంది ఇది 100 రికార్డు చూస్తే తెలుస్తుంది అన్నారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే 70 టీఎంసీల నీళ్లు నిలువ చేసుకునే వాళ్ళమని అన్నారు పాలమూరు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వరగబెట్టింది ఏంటని ప్రశ్నించారు. నింపుకోవాలి కదా ఆ సోయి ఈ కాంగ్రెస్ నాయకులఎబ లేదని మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మేము ఆందోళన చేస్తాం అనగానే కాంగ్రెస్ మంత్రులు నాయకులు నీళ్లు విడుదల చేశారని ఆరోపించారు. అధికారులకు నిన్న ఉదయం ఒక సమాచారం రాత్రికి ఇంకో సమాచారం ఇచ్చారని ఆరోపించారు మూడు రోజుల నుండి వరద వస్తే ఏం చేశారని ప్రశ్నించారు. అన్ని ఎత్తిపోతల పథకాల ఆపకుండా రిజర్వాయర్లు నింపాలని డిమాండ్ చేశారు. సాగునీటి సరఫరా లో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ధర్నా ధర్నా చేస్తా అంటే అధికారులు ప్రజాప్రతితులు కనీసం టెంకాయ కొట్టకుండా లష్కర్లతో ఎడమ కాలువ గేట్లు తెరిచారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నీళ్లకు రైతుల ఎదురుచూపు చూడాల్సి వస్తుందని ఆరోపించారు. వర్షాలు వచ్చినా గత ఏడాదిలో కాపు హాలిడే ప్రకటించారని ఇది కాంగ్రెస్ పరిపాలన అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీళ్ల కోసం కొట్లాడవలసి వస్తుందన్నారు. అన్ని ఎత్తిపోతల పథకాలు ఆపకుండా రిజర్వాయర్లు నింపాలని మూడు రోజుల నుండి వరద వస్తే ఏం చేశారని ప్రశ్నించారు. రాజకీయాలు బంద్ చేసి పాలమూరు రైతాంగం బాగు కోసం పనిచేయాలని హితవు పలికారు. గత ఏడాది 65 టీఎంసీల నీళ్ల తక్కువగా వాడుకున్నామని అన్నారు. గత సంవత్సరం 42 రోజుల తర్వాత పంపులు ఆన్ చేశారని ప్రస్తుతం కోయిల్ సాగర్ నిప్పు లిఫ్టు పంపు ఒకటి ఆన్ చేశారని ఇది సరైన పద్ధతి కాదని జూరాల కింద ఉన్న అన్ని రిజర్వాయర్లు పంపవు లిఫ్టుకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు ప్రజలకు నీళ్లతో తప్ప మరేమీ పనిలేదని అన్ని ఎత్తిపోతల పథకాలు ఆపకుండగా రిజర్వాయర్లు నింపాలని డిమాండ్ చేశారు. సీజన్ ప్రారంభమైన రైతులకు సాగునీటికి కటకట తప్పలేదని నీటి విడుదలపై స్పష్టత లేకపోవడం సిగ్గుచేటన్నారు. సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ మోహన్ గౌడ్ పలుస రమేష్ గౌడ్ మాజీ జడ్పిటిసి విశ్వేశ్వర్, ప్రశాంత్, వీరేశలింగం, లక్ష్మీకాంత్ రెడ్డి, మంద రామకృష్ణ, జానకి రాములు, రియాజ్, వేణు గోపాల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురువు సేవకు దక్కిన గౌరవం

- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా దుస్స సుధాకర్
- వ్యాస పౌర్ణిమ వేడుకల్లో ఘన సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంకితభావంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం దక్కింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి ఘోరీ మండలం చెంచుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుస్స సుధాకర్ 2026 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. గురు పౌర్ణిమ, వ్యాస పౌర్ణిమ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ సీతారామచంద్ర దేవాలయంలో ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వ్యాస పౌర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో దుస్స సుధాకర్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ధార్మిక సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు కర్ర జైపాల్ రెడ్డి, కో-కన్వీనర్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పాటు విద్యాబోధనలో అంకితభావం, వృత్తి నిబద్ధతతో దుస్స సుధాకర్ సేవలందిస్తున్నారని ధార్మిక సేవా సంస్థ ప్రతినిధులు కొనియాడారు. దుస్స సుధాకర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల ఎంఈఓ ఎస్. రాజు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్, జిల్లా రాష్ట్ర బాధ్యులు కామిడి సతీష్ రెడ్డి, సూదం సాంబమూర్తి, కుసుమ వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలిపారు.

## నల్లబండగూడెం సాయిమందిరంలో గురుపౌర్ణమి వైభవం



**కోదాడ, జూలై 29(నినాదం):** కోదాడ మండలంలోని నల్లబండగూడెం రామాపురం క్రాస్‌రోడ్డులోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో ఆలయం ఉండటంతో రెండు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్‌పర్సన్ మల్లేశ్వరి, సామినేని ప్రమీల, మండల పార్టీ అధ్యక్షుడు శరభేశ్వరరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్త గురవయ్య, అర్చకుడు సాయిశర్మ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతితో గౌరవం.. బాధ్యత పెరుగుతుంది

- జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూలై 29(నినాదం):** పదోన్నతితో గౌరవం, ప్రజాసేవలో మరింత బాధ్యత పెరుగుతుందని జిల్లా ఎస్పీ డి. సునీతా రెడ్డి అన్నారు. జిల్లా పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన వనపర్తి పట్టణ పోలీస్టేషన్ కు చెందిన కానిస్టేబుళ్లు రాజ గౌడ్, నాగేశ్వరరావు, పానుగల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన లక్ష్మీ నర్సమ్మ, రాంగోపాల్ వర్మ, పెబ్బేరు పోలీస్ స్టేషన్‌కు చెందిన నాగరాజు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సునీతా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి హెడ్ కానిస్టేబుల్ హోదా చిహ్నమైన బ్యాడ్జీలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుందని, ప్రజలకు క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో సేవలందించాలని సూచించారు. పోలీసు శాఖలో పదోన్నతి అనేది కేవలం హోదా, మార్పు మాత్రమే కాదని, సమాజం, శాఖ, ప్రజలు మనపై ఉంచిన విశ్వాసానికి లభించిన గౌరవప్రదమైన గుర్తింపు అని పేర్కొన్నారు. ప్రతి పదోన్నతి కొత్త బాధ్యతలను, మరింత జవాబుదారీ తనాన్ని, ఉన్నతమైన సేవా ప్రమాణాలను గుర్తు చేస్తుందని, హోదా పెరిగిన కొద్దీ ప్రజల పట్ల మన బాధ్యత, విధి పట్ల నిబద్ధత, చట్ట పరిరక్షణలో మన పాత్ర కూడా మరింత విస్తృతమవుతుందని చెప్పారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, హక్కులను పరిరక్షించడం పోలీసు శాఖ యొక్క అత్యున్నత కర్తవ్యమని, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేస్తూ ప్రజలతో మర్యాదగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజల విశ్వాసం, వారి ఆశీర్వాదం, వారు ఇచ్చే గౌరవమే పోలీసు ఉద్యోగానికి నిజమైన పురస్కారమని ఆమె వివరించారు. పదోన్నతి పొందిన సిబ్బంది శాఖ ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన, సేవా తత్వం, నైతిక విలువలను తమ విధి నిర్వహణలో ప్రతిబింబిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించాలని ఎస్పీ సునీతా రెడ్డి కోరారు.

## దేశానికి ప్రత్యామ్నాయ రాజకీయ వేదికే 'జనతా వికాస్ పార్టీ'

**ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య వైద్యం అందించడమే లక్ష్యం**

**జనతా వికాస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్యాల మురళీధర్ గుప్తా**




**వనపర్తి ప్రతినిధి, జులై 29 (నినాదం) :** దేశానికి ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను అందించాలన్న లక్ష్యంతోనే 'జనతా వికాస్ పార్టీని' ఏర్పాటు చేశామని జనత వికాస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్యాల మురళీధర్ గుప్తా చెప్పారు. బుధవారం ఆయన హైదరాబాదులో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 20న హైదరాబాదులోని హయత్ నగర్ 14 వ వార్డులో జనతా వికాస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక సభ్యుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జనతా వికాస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మల్యాల మురళీధర్ గుప్తా ను, పొలుమూరి హర్షవర్ధన్ ను నేషనల్ జనరల్ సెక్రెటరీగా, ఎం. అభినయ్ ను నేషనల్ ట్రెజరర్ గా ఎన్నుకున్నట్లు చెప్పారు. దేశానికి ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను అందించాలన్న లక్ష్యంతో మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు, రైతులు, సామాజిక కార్యకర్తలు ఏకగ్రీవంగా జనతా వికాస్ పార్టీ అనే జాతీయ రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు చెప్పారు. ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని, వ్యవసాయానికి పెద్దపీట వేయాలని, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడం, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడం, దేశ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయడం పార్టీ ప్రధాన లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. పార్టీ జాతీయ, రాష్ట్ర, ఇతర సంస్థ గత కమిటీలను జాతీయ అధ్యక్షుడి నాయకత్వంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు ఆసిరెడ్డి, ఇస్రంపల్లి సుదర్శన్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన విద్యా కుసుమం...

**ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని చికిత్స పొందుతూ మృతి**
**నీట్ పరీక్షలో తక్కువ మార్కులు రావడంతో మనస్తాపానికి గురైన కృష్ణవేణి**



**భూపాలపల్లి ప్రతినిధి, జూలై 29(నినాదం):** భవిష్యత్తుపై ఎన్నో కలలతో ఉన్నత విద్యను చదవాలని కొండంత ఆశతో విద్యారంగంలో రాణిస్తున్న ఓ విద్యా కుసుమం నేలకొరిగింది. డాక్టర్ కావాలనే లక్ష్యంతో ఎంతో శ్రమనోడ్చి ప్రిపేర్ అయిన విద్యార్థిని ఆశించిన స్థాయిలో మార్కులు సాధించకపోవడంతో బలన్మరనానికి పాల్పడింది. నీట్ పరీక్షలో వచ్చిన మార్కులతో వైద్య కళాశాలలో సీటు వస్తుందో లేదో అని తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఓ విద్యార్థిని చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందిన సంఘటన పలిమెల మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలివెల మండలం పంకెన గ్రామానికి చెందిన పాగే రాజయ్య, చంద్రక్క దంపతుల రెండో కుమార్తె కృష్ణవేణి(19) చిన్ననాటి నుండి విద్యాభ్యాసంలో మెరుగ్గా ఉండేది. డాక్టర్ కావాలనే లక్ష్యంతో కష్టపడి చదివి టెన్త్, ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించింది. ఇదే క్రమంలో వైద్యరంగంలో ప్రవేశం కోసం నిర్వహించే నీట్ పరీక్ష రాసింది. ఇటీవల వెలువడిన పరీక్ష ఫలితాల్లో ఆశించిన స్థాయిలో మార్కులు రాకపోవడంతో సీటు వస్తుందో లేదో అని కృష్ణవేణి తీవ్ర మనస్థాపానికి గురైంది. ఈనెల 27న కృష్ణవేణి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు భూపాలపల్లి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కృష్ణవేణిని హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ కృష్ణవేణి మంగళవారం సాయంత్రం మృతి చెందింది. ఎంతో భవిష్యత్తు కలిగిన కృష్ణవేణి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం పట్ల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# సుల్తానాబాద్ చిల్డ్రన్ హోమ్‌లో సంచలనం

**ప్రహరీ దూకి ఇద్దరు బాలికల అదృశ్యం**

**మూడు ప్రత్యేక బృందాల తో జిల్లా వ్యాప్తంగా ఎస్సైల వేట**





**సుల్తానాబాద్, జూలై 29 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఉన్న చిల్డ్రన్ హోమ్ నుంచి ఇద్దరు బా లికలు అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై చిల్డ్రన్ హోమ్ సూపరింటెం డెంట్ వనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తానా బాద్ పోలీసులు కేసు న మోదు చేసి దర్యాప్తు ప్రా రంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. మిరియాల ఉమామ హేశ్వరి (16), సుశీల ఆకృతి (8) అనే ఇద్దరు బాలికలు మంగళవారం అర్ధరాత్రి సమయంలో చిల్డ్రన్ హోమ్ ప్రహరీ గో డ దూకి వెళ్లిపోయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఉదయం బాలికలు కనిపించకపోవడం తో నిర్వాహకులు వెతికినా ఆచూకీ లభించకపో వడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న డీ సీపీ రామ్‌రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ, సీ ఐ రంజిత్‌రావు, ఎస్సై చంద్ర కుమార్ లు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థి తిని పరిశీలించారు. చిల్డ్రన్ హోమ్‌లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలించడంతో పాటు వివిధ కో ణాల్లో విచారణ చేపట్టారు. బాలికల ఆచూకీ కోసం మూడు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్య లు ముమ్మరం చేశారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పరిసర ప్రాంతాల్లోనూ పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. అదృశ్యమైన ఇద్దరు బాలికల గురించి ఎ వరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే సు ల్తానాబాద్ పోలీసులను సంప్రదించాలని అధికా రులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: ఎస్ఐ, సుల్తానాబాద్: 8712656511 సీఐ, సుల్తానాబాద్: 8712656510 బాలికల ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీసు స్టేషన్‌కు లేదా పై ఫోన్ నంబర్లకు వెంటనే సమా చారం అందించి పోలీసుల దర్యాప్తుకు సహకరిం చాలని అధికారులు కోరారు.

# వర్షపాతం వివరాలు ఖచ్చితత్వంతో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

**కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నూతన కలెక్టర్ క్యాంపు కార్యాలయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**





**నిర్మల్ ప్రతినిధి, జూలై 29 ( నినాదం ):** జిల్లా వ్యాప్తంగా నమోదయ్యే వర్షపాతం వివరాలను ఖచ్చితత్వంతో ఎప్పటికప్పుడు నమోదు చేసి సంబంధిత శాఖలకు సకాలంలో సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికా రులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూగర్భ జలాల కొలతల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షపాతం, భూగర్భ జలాల వివరాల నమోదు విధానాన్ని పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా వివరాలను నమోదు చేయాలని సూచించారు. అనంతరం నిర్మల్ గ్రామీణ మండలం అక్కాపూర్ గ్రామంలోని విద్యుత్ ఉపకేంద్రం ప్రాంగణంలో ఉన్న వర్షపాత మాపక కేంద్రంను తనిఖీ చేశారు. వర్షపాతం కొలత, నమోదుకు అనుసరిస్తున్న విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వం-ర్షపాతం వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం తో పాటు సంబంధిత శాఖలకు వేగంగా చేరవే యాలని ఆదేశించారు. ప్రతి నమోదు శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికా రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించా రు. అనంతరం ఎల్లపల్లి సమీపంలోని నిర్మాణం లో ఉన్న నూతన కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన పనుల వివరాలను తెలుసుకుని, మిగిలిన పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో సీపీవో గంగారెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్, ఆర్ అండ్ బి ఈఈ సుభాష్, హైడ్రో జియాలజిస్ట్ వంశీకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాలలో 'శుభం రెడ్డీస్ కిచెన్ అండ్ క్యాంటీన్' ప్రారంభం



**మంచిర్యాల, జూలై 29 (నినాదం):** ప్రజలకు ఇంటి భోజనాన్ని తలపించే రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని సరసమైన ధరల్లో అందించాలనే లక్ష్యంతో మంచిర్యాల పట్టణంలో శుభం రెడ్డీస్ కిచెన్ అండ్ క్యాంటీన్ ప్రారంభమైంది. ఈ హోటల్‌ను మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, 14వ డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్, ప్రముఖ గుండె వైద్యుడు డాక్టర్ వికాస్, కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ ఇన్‌చార్జ్ కొల్లూరి సుధీర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తూముల నరేష్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. డాక్టర్ వికాస్ మాట్లాడుతూ రుచితో పాటు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో హోటల్ యాజమాన్యం, స్థానిక ప్రముఖులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వరుణుడి వరంతో ఖరీఫ్‌కు కొత్త జోష్

**రైతన్న ముఖాల్లో మళ్లీ చిరునవ్వులు**







**సుల్తానాబాద్, జూలై 29 (నినాదం):** సుల్తానాబాద్ మండలంలో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురు స్తున్న వర్షాలు రై తుల్లో కొత్త ఆశలు నింపాయి. గత కొద్ది రోజులుగా వర్షాల కోసం ఎదురుచూ స్తున్న అన్నదాతలకు ఈ వర్షాలు వరంగా మారాయి. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి తదితర పంటలకు ఈ వర్షాలు జీవం పోశాయని రైతులు ఆ నందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నాట్లు వేసిన పొ లాల్లో సమృద్ధిగా నీరు చేర డంతో పంటలు ఆరోగ్యంగా ఎదిగే పరిస్థితు లు ఏర్పడ్డాయని రైతులు చెబుతున్నారు. సాగునీ టి కొరతపై ఉ న్న ఆందోళన తొలగిపోయిందని, నే లలో తగినంత తేమ నిల్వ ఉండటంతో పంటల పెరుగుదల మరింత మెరుగుపడుతుందని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలు వ్యవసా యానికి ప్రాణాధా రంగా మారడం తో రైతన్న ము ఖాల్లో మళ్లీ చిరునవ్వులు కనిపిస్తు న్నాయి. అంతే కాకుండా వర్షపు నీటితో చెరువులు, కుంటలు, వా గులు క్రమంగా నిండుతుండగా, భూగర్భజలమ ట్టం కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు పేర్కొంటున్నారు. దీంతో రాబోయే రోజుల్లో సాగు నీటి సమస్య తగ్గి, వ్యవసాయ కార్యకలాపాలు మరింత వేగంపుంజుకుంటా యని వారు ఆశిస్తు న్నారు. ఇదే తరహాలో మరికొన్ని రోజులు వర్షాలు కొనసాగితే ఖరీఫ్ పంటల దిగుబ డులు ఆశాజన కంగా ఉండటంతో పాటు రైతులకు ఆర్థికంగా కూ డా మంచి లాభాలు చేకూరే అవకాశాలు ఉ న్నాయని వ్యవసాయ వర్గాలుఅభిప్రాయ పడు తు న్నాయి. వరుణుడి కరుణతో ఈ ఏడా ది ఖరీఫ్ సీ జన్ రైతులకు మంచి ఫలితాలు అం దించాలని అన్నదా తలు ఆకాంక్షిస్తున్నారు.

# సాయినాథుని చెంత మేయర్



**మంచిర్యాల, జులై 29 (నినాదం):** గురువు అనుగ్ర హం... సేవా భావం... మానవత్వం కలిసిన పవిత్రమైన రోజు గురు పౌర్ణమి వేడుకలను బుధవారం జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీరాంపూర్‌లోని సాయిబాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల ఆధ్యాత్మిక భావాలను గౌరవిస్తూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు నూకల రమేష్‌తో కలిసి ఆలయానికి చేరుకున్న మేయర్‌కు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. సాయిబాబా పాదాల చెంత పూజలు నిర్వ హించారు. ప్రజలందరూ ఆయురా రోగ్యా లతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గురుపౌర్ణిమ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం సేవా స్ఫూర్తికి అద్దం పట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ పాల్గొని స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ప్రజాప్రతి నిధిగా బాధ్యతలు నిర్వహించడమే కాకుండా, సేవా కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటూ మానవత్వానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ కార్యక్రమం ద్వారా చాటారు. భక్తులకు అన్నం వడ్డిస్తూ వారి క్షేమాన్ని అడిగి తెలుసుకున్న మేయర్.. సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, ఆప్యాయతలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప సేవ అని, గురుపౌర్ణిమ వంటి పవిత్ర రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు.

**గురుపౌర్ణిమ సందేశం.. సేవే నిజమైన భక్తి**

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గురుపౌ ర్ణిమ కేవలం ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాదని, గురువుల పట్ల గౌరవం, పెద్దల పట్ల భక్తి, సమాజం పట్ల బాధ్యతను గుర్తుచేసే పవిత్రమైన రోజని అన్నారు. సాయిబాబా బోధించిన ప్రేమ, దయ, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరిం చాలని సూచించారు. "మానవ సేవే మాధవ సేవ" అనే సాయిబాబా సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, పరస్పర సహకా రం, సోదరభా వంతో ముందుకు సాగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతలమానేపల్లిలో 3 రోజుల ఉపాధ్యాయుల ఇన్-సర్వీస్ శిక్షణ ప్రారంభం

**చింతలమానేపల్లి, జూలై 29 (నినాదం ):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ ఉపా ధ్యాయుల శిక్షణ తరగతులను మండల విద్యాధికారి శ్రీ పి. జయరాజు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, SCERT Telangana ఆధ్వర్యంలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల పెంపునకు వినియోగిం చాలని అన్నారు. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరాసి కార్యక్రమం ద్వారా రాష్ట్రం జాతీయ స్థాయిలో 36వ స్థానం నుంచి 26వ స్థానానికి చేరుకోవడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యాస లోపాలను గుర్తించి వాటిని అధిగమించేందుకు 'రెమిడియేషన్' కార్యక్రమాన్ని పాఠశాలల్లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అట్లాగే పాఠశాల విద్యార్థుల హాజరు శాతం కూడా తగ్గకుండా చూసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి. పెద్దులు, మండల రిసోర్స్ పర్సన్లు బి.



మహేందర్ గౌడ్, బి. సచిన్, ఈ. సాయి, ఎస్. కిరణ్ కుమార్‌తో పాటు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ నితికా పంత్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 29 (నినాదం) :** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తు న్న భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ సూచించారు. ఆసిఫాబాద్ సమీపంలోని తుంపెల్లి వాగు, గుండి వాగులను బుధవారం పరిశీలించిన ఆమె, వరద ఉధృతి తగ్గే వరకు ప్రజలను వాగులు, లో-లెవల్ వంతెనలు దాటనివ్వొద్దని పోలీసు, రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. వరద ప్రభా విత ప్రాంతాల్లో అవసరమైన భద్రతా సామగ్రిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు రోజుల పాటు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వాగులు, వంకలు, చెరువులు, నదులు, కల్వర్టులు, లో-లెవల్ బ్రిడ్జిల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకో వాలని సూచిం చారు. వరద నీరు ఉధృతం గా ప్రవ హిస్తున్న ప్రాంతాల్లో ప్రయాణాలు చేయవ ద్దని, ప్రజల భద్రత కోసం వరద ప్రభావిత ప్రాం తాలు, లో-లెవల్ బ్రిడ్జిల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించా లని ఎస్పీ కోరారు.

**ప్రజలకు పలు సూచనలు చేశారు.**

ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిలోకి దిగవద్దు..
చేపల వేట కోసం వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లవద్దు..
నీటిలో మునిగిన కల్వర్టులు, వంతెనలు దాటేం దుకు ప్రయత్నించవద్దు..
పశువులను మేతకు తీసుకెళ్లే సమయంలో అప్ర మత్తంగా ఉండాలి.
తెగిపోయిన విద్యుత్ తీగలు, స్తంభాలకు దూరంగా ఉండాలి.
వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు నీటి ప్రవాహాలు, విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్త వహించాలి.
శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దు.
అత్యవసరం కాని దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలి.
వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు.
వరద ప్రాంతాల్లో సెల్ఫీలు, రీల్స్ కోసం వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని ఎస్పీ హెచ్చరించారు.

# రోడ్లు జలమయం.. జనజీవనం అస్తవ్యస్తం





**మంచిర్యాల, జులై 29 (నినాదం):** ఒక్కరాత్రి కురిసిన భారీ వర్షం మంచిర్యాల జిల్లా ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోయాయి. ప్రధాన రహదారులు చిన్నచిన్న చెరువులను తలపించగా, లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఎక్కడ చూసినా నిల్వ నీరే కనిపించడంతో ప్రజలు అడుగు బయట పెట్టాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో అనేక కుటుంబాలు రాత్రంతా నిద్రలేక గడిపాయి. ఇంటి సామగ్రిని కాపాడుకోవడానికి మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీటిలోనే గృహోపకరణాలను ఎత్తైన ప్రదేశాలకు తరలిస్తూ ఆందోళనకు గురయ్యారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లలేకపోగా, ఉద్యోగులు కార్యాలయాలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు గ్రామాలకు వెళ్లే రహదారులు వరద నీటితో మునిగిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామాలు తాత్కాలికంగా బయటి ప్రపంచంతో సంబంధా లు కోల్పోయాయి. అత్యవసర పనుల కోసం వెళ్లాల్సిన వారు కూడా గంటల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. భారీ గాలులతో పాటు కురిసిన వర్షానికి పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలపై చెట్లు పడటంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చీకటిలో ప్రజలు ఇబ్బందులు పడగా, విద్యుత్ శాఖ సిబ్బంది వర్షాన్ని లెక్కచేయకుండా మరమ్మతు పనులు చేపట్టారు. రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు నీటిలోనే నిలిచిపోవడం, కొన్ని కార్లు మధ్యలో ఆగిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నా యి. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగు నీరు రోడ్లపైకి రావడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. జిల్లా యంత్రాంగం అప్రమత్తమై పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చింది. ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, వరద ప్రవాహం ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లొద్దని ప్రజలకు సూచించింది. అవసరమైతే సహాయక బృందాలను సిద్ధంగా ఉంచి, ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొ నేలా చర్యలు చేపట్టింది.



**అప్రమత్తతే రక్షణ..**

**వర్షాల వేళ జాగ్రత్తలు తప్పనిసరి..**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా , మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధుకర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని రాళ్లవాగు ను పరిశీలించారు. మేయర్ మధుకర్ పలు డివిజన్లో పర్యటించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అవసరం లేకుంటే బయటకు వెళ్లకుండా ఉండాలని, లోతట్టు ప్రాం తాలు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయ వద్దని హెచ్చరించారు. విద్యుత్ తీగలు తెగిపడి కనిపిస్తే వాటికి దూరంగా ఉండి వెంటనే సంబం ధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. పిల్లలను నీటితో నిండిన ప్రాంతాలకు వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులు జాగ్ర త్తలు తీసుకో వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా యంత్రాంగం, పోలీసు, అగ్నిమాపక శాఖల సహాయాన్ని వెంటనే ఆశ్ర యించాలని అధికారులు తెలిపారు. ప్రజల అప్ర మత్తతే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించగలదని పేర్కొన్నారు.

## విద్యుత్‌తో అప్రమత్తమే ప్రాణరక్షణ : ఎస్ ఈ రాజన్న



**మంచిర్యాల, జూలై 29 (నినాదం):** వర్షాకా లంలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు, భారీ వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాల ముప్పు అధికంగా ఉంటుందని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజన్న హెచ్చరించారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపోయిన తీగలు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. రైతులు, గృహ వినియోగ దారులు, పశువుల కాపరులు, విద్యార్థులు ప్రత్యేక జాగ్రత్తలు పాటిం చాలని కోరారు. నాణ్యమైన వైరింగ్, సరైన ఎర్తింగ్, అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్‌తోనే మరమ్మతులు చేయించుకోవాలని తెలిపారు. విద్యుత్ లైన్లలో లోపాలు లేదా తెగిన తీగలు కనిపిస్తే వాటికి దగ్గరగా వెళ్లకుండా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. "విద్యుత్తుతో అప్రమత్తంగా ఉండండి... సురక్షితంగా జీవించండి" అని ఆయన పిలుపునిచ్చారు.

## బాసర అమ్మవారి క్షేత్రంలో వైభవంగా వ్యాస పూర్ణిమ వేడుకలు



**నిర్మల్ ప్రతినిధి, జులై 29 (నినాదం):** వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహిం చిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో వ్యాస పూర్ణిమ వేడుకలు వైభవ పేతంగా జరిగాయి. బుధవారం వ్యాస పూర్ణిమను పురస్కరించుకొని ఎమ్మెల్యే పవా ర్ రామరావు పటేల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బాల ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, వ్యాసలయంలో పూజలు చేసి, వేద పండితులు చేపట్టిన యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే తో పెద్ద మొత్తంలో సర్పంచులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టంలో ముందుండే కౌన్సిలర్

**గోడలు కూలిన బాధిత కుటుంబాలకు అండగా**

**9వ వార్డు కౌన్సిలర్ తొర్రికోండ ప్రభాకర్**





**సుల్తానాబాద్, జూలై 29 (నినాదం):** గత రెండు రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో సుల్తానాబాద్ మున్సిపల్ కేం ద్రంలోని 9వ వార్డు గాంధీనగర్‌లో రెండు ఇళ్ల ప్ర హరీ గోడలు కూలిపోయాయి. ఈ ఘటనపై సమా చారం అందు కున్న వెంటనే 9వ వార్డు కౌన్సిలర్ తొర్రికోండ ప్రభాకర్ స్పందించి, సుల్తానాబాద్ ము న్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కలిసి సంఘ టన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గాంధీనగర్‌కు చెందిన చల్లూరి బ్రహ్మచారి, పోగుల రమేష్ నివాసాల ప్రహరీ గోడలు భారీ వర్షాలకు కూలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందో ళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. బాధిత కుటుంబ సభ్యుల తో మాట్లాడిన కౌన్సిలర్ తొర్రికోండ ప్రభాకర్ వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన స హాయ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారు లకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమా దాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషన ర్‌కు విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా బ లహీన మైన గోడలు, శిథిలావస్థలో ఉన్న నిర్మాణా ల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారు లు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే స్పందించి అండగా నిలుస్తామ ని కౌన్సిలర్ తొర్రికోండ ప్రభాకర్ హామీ ఇచ్చారు. స్థానికులు కూడా కౌన్సిలర్ వెంటనే స్పందించి సం ఘటన స్థలానికి చేరుకుని బాధితులకు ధైర్యం చె ప్పడాన్ని అభినందించారు.

# అజ్ఞాన అంధకారం తొలగించి...
# జ్ఞానాన్ని ప్రసాదించే వారే గురువులు

**ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు.. ముఖ్య అతిథిగా సినీ దర్శకుడు అదిరే అభి హాజరు**

**అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే వారే నిజమైన గురువులని సినీ దర్శకుడు అదిరే అభి పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, దమ్మాయిగూడ పీఎస్‌రావు నగర్ అయ్యప్ప కాలనీలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం గురుపౌర్ణమి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.**

**- దమ్మాయిగూడ, జూలై 29 (నినాదం)**




ఈ కార్యక్రమానికి సినీ దర్శకుడు అదిరే అభి ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుపౌర్ణమిని వ్యాస పౌర్ణమిగా కూడా పిలుస్తారని, మహాభారతంతో పాటు పద్దెనిమిది పురాణాలు, ఉపపురాణాలను లోకానికి అందించిన వ్యాసమహర్షి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పర్వదినాన్ని నిర్వహిస్తారని తెలిపారు. వ్యాసమహర్షిని మానవాళి ఆది గురువుగా భావిస్తారని, ఆయనతోనే గురుపరంపర ప్రారంభమైందన్నారు. గురువులను స్మరించుకునే, వారి పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేసే విశిష్టమైన సందర్భంగా గురుపౌర్ణమికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. అనంతరం స్వామివారికి 75 కలశాలతో పంచామృతాభిషేకం, సహస్ర పుష్పార్చన నిర్వహించారు. అపై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు, సినీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**దశలవారీగా ప్రతీ కుటుంబానికి మంజూరు : మంత్రి పొంగులేటి**

**రూ.21వేల కోట్లతో రైతన్నపై రుణభారం తగ్గించాం... కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం**

**ఖమ్మం రూరల్ మండలంలో రూ.7.21 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన**

**ఖమ్మం ప్రతినిధి, జూలై 29 (నినాదం )**

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటనూ తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతోందన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండల పరిధిలో రూ.7.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. డాక్యా తండాలో రూ.1.41 కోట్లతో మంగళగూడెం–డాక్యా తండా రోడ్డు, పల్లెగూడెంలో రూ.5.80 కోట్లతో గొల్లగూడెం నుంచి ఎన్.ఎస్.పీ. మీదుగా పల్లెగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున కేవలం 9 రోజుల్లోనే రూ.9,200 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రూ.2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ ద్వారా 25 లక్షల మంది రైతులకు రూ.21,000 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గించామని వివరించారు. సన్న వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.

**నాలుగు విడతల్లో :** నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలతో కలిపి ఇప్పటివరకు మొత్తం 7 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెండో విడతలో మిగిలిన గ్రామాలకు త్వరలోనే ఇళ్లు మంజూరు చేస్తామని, రాబోయే మూడో, నాలుగో విడతల్లో అర్హులైన ప్రతీ కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

**మహిళా సాధికారతే ధ్యేయం :** రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామీణ రహదారులు, విద్యాసంస్థలు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి ఆగిపోకుండా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఈఈ మహేష్‌బాబు, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పులుల పట్ల ప్రజలు అన్ని వర్గాలు...
# బాధ్యతాయుతంగా వ్యవహరించండి



**భూమి సమస్త జీవరాసులకు ఉమ్మడి నివాసం**

**ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయండి**

**తెలంగాణ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**మేడ్చల్ కలెక్టరేట్ జూలై 29 (నినాదం):**

పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి కేవలం మనుషుల ఆవాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం అని గుర్తించి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ రోజు అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా దూలపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారు. పులుల సంరక్షణకు సంబంధించిన లఘు చిత్రాన్ని మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినయ్ కుమార్, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ దండా రాజిరెడ్డి, పిసిసిఎఫ్ (డెవలప్ మెంట్) రత్నాకర్ జౌహరి, సీసిఎఫ్ టిజిఎస్ఎఫ్ఎ డైరక్టర్ ప్రియాంక వర్గీస్, సిసిఎఫ్ ఎన్ క్షితిజ, టైగర్ సెల్ రీసర్చ్ సైంటిస్ట్ అయాన్ సాధు, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రసాద్, కవాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం పలువురు అటవీ శాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండా సురేఖ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్నిజరుపుకుంటున్నామని తెలిపారు. పులుల సంరక్షణ ప్రాధాన్యతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు ప్రకృతి పరిరక్షణకు ఒక గొప్ప వేదికగా నిలిచిందన్నారు. పులి అటవీ సంపదకు ప్రతీక అని, పులిని పరిరక్షించడమంటే అడవిని, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని, భావితరాల భవిష్యత్తును పరిరక్షించడమేనని అన్నారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా వంటి కారణాలతో వాటి సంఖ్య తీవ్రంగా తగ్గిపోయిందని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నాటి ప్రధాని ఇందిరా గాంధి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని, 1973లో "ప్రాజెక్ట్ టైగర్" ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు బలమైన చర్యలు చేపట్టిందని వివరించారు.ఈ చర్యల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ పులుల సంరక్షణలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం పులులు భారతదేశంలోనే ఉన్నాయని, దేశంలో ప్రస్తుతం 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా ఈ విషయంలో విశిష్టమైన స్థానం ఉందని మంత్రి అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన పులుల అభయారణ్యాలుగా గుర్తింపు పొందాయని మంత్రి తెలిపారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వులో నీటి వనరుల అభివృద్ధి, వాటి ఆవాసాల మెరుగుదల, ఆధునిక రక్షణ చర్యల వల్ల పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. కవ్వాల్ టైగర్ రిజర్వు లో పులుల సంఖ్యను వృద్ధి చేసేందుకు టైగర్ రీఇంట్రడక్షన్ ను చేపట్టినట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వుతో అనుసంధానించి పులుల సహజ సంచారానికి అనుకూల పరిస్థితులు కల్పించినట్లు వివరించారు. దీంతోపాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాలను అటవీ శాఖ అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు.అడవులను కాపాడుకుందామని, వన్యప్రాణులను సంరక్షిద్దామని, భావితరాలకు పచ్చని తెలంగాణను అందిద్దామని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా పులుల సంరక్షణకు అటవీ శాఖతో పాటు, ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను ఉద్దేశించి "అటవీ సంపదను పరిరక్షించడంలో నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో పనిచేసి భావి తరాలకు పచ్చని తెలంగాణను అందించాలి" అని మంత్రి దిశా నిర్దేశం చేశారు. అటవీ సంపద, వన్య ప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన పలువురు అటవీ శాఖ ఉద్యోగులకు ప్రశాంస పత్రం తో పాటు, నగదు బహుమతిని మంత్రి సురేఖ అందించారు. అదే విధంగా అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రాలేఖన పోటీలో గెలిచిన విద్యార్థులకు మంత్రి సురేఖ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు.



# కాళేశ్వరంపై మాట్లాడే అర్హత
# కేటీఆర్‌కు లేదు: మంత్రి ఉత్తమ్

**కోదాడ,జూలై 29(నినాదం):**



కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఈనెల 31న ఎన్డీఎస్ఏ సమావేశం నిర్వహించి తదుపరి చర్యలు నిర్ణయిస్తామని తెలిపారు. బీఆర్ ఎస్ హయాంలోనే నాణ్యత లోపాలతో కూలిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్, ఆ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..బీఆర్ఎస్ పాలకులు నాసిరకం డిజైన్, నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని.. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2 లేదా 3 టీఎంసీలు నిల్వ చేయమంటున్న బీఆర్ఎస్ నాయకులు గతంలో 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. తమకు కాళేశ్వరం సహా రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని ఉత్తమ్ స్పష్టం చేశారు.

**ఈనెల 31న ఎన్డీఎస్ఏ సమావేశం..**

కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు, నీటి నిల్వ, పంపింగ్ అంశాలపై ఎన్డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఫ్లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాఫర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహాబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు.

**హైడ్రాకు నాకు సంబంధం లేదు..**

హైడ్రాకు నాకు ఎలాంటి సంబంధం లేదు అని..దానికి సంబంధించిన ప్రశ్నలను నన్ను అడగవద్దని, అది సీఎం రేవంత్ రెడ్డి శాఖ పరిధిలోకి వస్తుందని..దానిపై ఏదైనా ఆయననే అడగాలని మీడియాకు ఉత్తమ్ స్పష్టం చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని ఉత్తమ్ స్పష్టం చేశారు.

## ఆదర్శకుటుంబం నుంచి
# సంపూర్ణ పాత్ర పరిచయం

**విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' నుంచి చిత్రబృందం మరో ఆసక్తికర గ్లింప్స్‌ను విడుదల చేసింది. రోజుకో కొత్త వీడియోతో సినిమా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న మేకర్స్, తాజాగా ఈ చిత్రంలో వెంకటేష్ కూతురిగా, చిట్టిబాబు గారాలపట్టిగా నటిస్తున్న సంపూర్ణ (యువినా పార్థవి) పాత్రను పరిచయం చేశారు. పరిచయమైన ప్రతి ఒక్కరితో ప్రేమలో పడే జెన్‌జీ కూతురి పాత్రలో సంపూర్ణ కనిపించబోతుంది. ఇక త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వినోదాత్మక ఘట్టాలతో నిండిన ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో నారా రోహిత్, నివేతా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లు పోషిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.**



NINADAM CINEMA

## రెండు భాగాలుగా
# అల్లు, అట్లీల రాకా

**వేయికోట్ల బడ్జెట్‌తో ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం**



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాకడ్రోప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.

# పెళ్లిచూపులు మూవీకి పదేళ్లు



తెలుగు సినీ పరిశ్రమలో చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయాన్ని అందుకున్న 'పెళ్లిచూపులు' విడుదలై జులై 29 పదేళ్లు పూర్తి చేసుకుంది. విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా నటించిన ఈ రొమాంటిక కామెడీ ఎంటర్‌టైనర్ 2016లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా, తెలుగు సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. దర్శకుడిగా తరుణ్ భాస్కర్ పరిచయమైన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత డి. సురేశ్ బాబు సమర్పణలో రాజ్ కందుకూరి, యష్ రంగినేని సంయుక్తంగా నిర్మించారు.



## 8న గ్రాండ్‌గా టాక్సిక్
# ట్రైలర్ లాంచ్ ప్లాన్

యశ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్'. ఈ సినిమా నుంచి భారీ అప్‌డేట్ సిద్ధమైంది. 'టాక్సిక్' చిత్రబృందం ఆగస్టు 8న బెంగళూరులో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్‌ను ప్లాన్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్‌కి ముందు ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకోనున్నారు. యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను నిర్వహించాలని నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. భారీ స్థాయిలో రానున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఒకేసారి చిత్రీకరించారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఆగస్టు 26న 'టాక్సిక్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పాటలు నెట్టింట వైరల్ కాగా.. ట్రైలర్‌తో సినిమా అంచనాలు రెట్టింపు చేయాలని టీమ్ భావిస్తోంది. ఈ సినిమాలో బలమైన ఎమోషన్స్ ఉన్నాయని యశ్ అన్నారు. థియేటర్‌లో అందరూ ఆశ్చర్యపోతారన్నారు. యాక్షన్ సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమని.. 'టాక్సిక్'లో హాలీవుడ్ స్టంట్ కోఆర్డినేటర్ జేజే పెర్రీ రూపొందించిన యాక్షన్ సీక్వెన్సులు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. ఇందులో ఈ రాకింగ్ స్టార్‌కు జోడీగా తారా సుతారియా, నయనతార, రుక్మిణి వసంత్, కియారా అడ్వాణీ, హ్యూమా ఖురేషీ మెరవనున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028
Published at 6-3-439, Kisannagar, Karimnagar-505001(TS) Editor: B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787